



అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రి
జూన్ '84
4 రూ/
జ్యోతి



దాహం తీర్చే తీరైన ఆతిథ్యం
దాహం వేస్తే నేను కోరేది లిమ్కా
మనసైన నిమ్మలోని ఆ సువాసన
లిమ్కాలోని ఐసోటానిక్ లవణాలు దాహం తీరుస్తా
లిమ్కా పానం బలే మజా
కారణాలెన్నో
ఉన్నాయి తెలుసా
దాహంతో యిక-సంతోష
లిమ్కా, సూక్ష్మక్రిములేమీ లేని పానీయం. ఎంతో భద్రం
దాహంతో యిక-ఆరోగ్యం
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం
లిమ్కాలో వుంది విటమిన్ సి
RADEUS/PE/L/4-84

క్రొత్త

పాలతో కూడిన
ఫారెక్స్
ఘన ఆహారం



Murali Krishna News Agency
Prop: D. Murali Krishna,
PENUGONDA VARI STREET,
CHIRALA - 523 155

అధిక రుచికరం
అధిక సంపూర్ణం

ప్రేమతో మీరు పెట్టే ప్రతి చెంచాడు పాపాయి పెరుగుదలకు మంచిది.



పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.. కలపడం సులభం. పాపాయికి తినిపించడం సులభం.

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.

పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ప్రోటీన్‌తో సమృద్ధం. ఆరోగ్యవంతమైన రక్తంకోసం అదనంగా ఐరన్ కలిగినది. గట్టి పళ్ళు, ఎముకలకోసం సరియైన నిష్పత్తిలో కాల్షియం మరియు ఫాస్ఫరస్ కలిగినది. పాపాయి సున్నిత జీర్ణశక్తికి అనువుగా ముందుగానే పచనం చేయబడినది.

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం.

ప్రతి చెంచాలో అధిక సంపూర్ణ ఘన ఆహారం.

CLARION/B/GX/3/183 TEL

స్థాపకుడు
వి. వి. రాఘవయ్య,

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 జూన్ 84 సంచిక-5

అయ్యో! ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

కొత్తరాగం ఆలపించండి

మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్.

జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-20. ఫోన్. 61180

మీ పిల్లలకు విజ్ఞానం కలగాలంటే - చదివించండి...
చిల్డ్రన్స్ నాలెడ్జ్ బ్యాంక్ Vol. I, & II

బాలలు ఆలోచించనారంభించినప్పుడే వారిలో కుతూహలం పెరిగి తమ చుట్టూ ఉన్న సుందర ప్రపంచం గురించి "ఎందుకు ? ఏమిటి ? ఎలా ?" అన్న ప్రశ్నలు వారి మెదడును దొలిచివేస్తాయి. ఆ సమయంలో వారికి సమాధానం లభిస్తే వారికి ఉత్తేజం కలుగుతుంది. వారి మెదడు మరింత చురుకవుతుంది. దాంతో పిల్లలకు మానసికవికాసం కలుగుతుంది. ఆ మనోవికాసాన్ని కలిగించేదే—


చిల్డ్రన్స్ నాలెడ్జ్ బ్యాంక్ Vol. I & II

ఒక్కొక్క భాగంలో సుమారు 200 ప్రశ్నలు ఉన్నాయి.


ఈ క్రింది భాషలలో కూడా లభ్యము—

ఇంగ్లీషు, హిందీ లలో Vol. I, II, III. IV

Price same



Big size
232 pages each
Price Rs. 20/- each
Postage
4/-



ఉదాహరణకు కొన్ని ప్రశ్నలు–

• దెయ్యాలు నిజంగా ఉన్నాయా? • స్త్రీలకు గడ్డం ఎందుకు ఉండదు? • కుక్కలకు పిచ్చి ఎందుకు పడుతుంది? • అమెరికాకు ఆ పేరు ఎలా వచ్చింది? ఊబి అంటే ఏమిటి? • హీలియం గ్యాస్ ఏమిటి? వైరస్ అంటే ఏమిటి? • యురేనియం ఏమిటి? మనకు జ్వరం ఎందుకు వస్తుంది? • భూమి వయసు ఎంత? • గాలికి బరువు ఉందా? • భూకంపనకు కారణమేమిటి? • మృతసాగరం అంటే ఏమిటి? • విశ్వము ఎలా ఆవిర్భవించింది? • సూర్యునిలో మచ్చలు ఏమిటి? • సూర్యునికి అంతం ఉందా? • ఇతర గ్రహాలమీద జీవరాశులు ఉన్నాయా? • విద్యుచ్ఛక్తిని ఎలా కనుగొన్నారు? • రాకెట్‌ను ఎలా కని పెట్టారు? • టెలివిజన్ ఎలా పనిచేస్తుంది?

• అగ్ని అంటే ఏమిటి? • రేడియంను ఎలా కని పెట్టారు? • చేపలు నీటిలో ఎలా శ్వాస పీలుస్తాయి? • సముద్రపు లోతును కొలవటం ఎలా? • పగటివేళ నక్షత్రాలు ఎందుకు కనపడవు? • నల్లపిల్లి అపశకునమా? • వజ్రం అంటే ఏమిటి? • మనకు ఆకలి ఎందుకు కలుగుతుంది? • కవలలు ఎలా పుడతారు? • గ్రహాలన్నిటికీ ఉపగ్రహాలున్నాయా? • చదరంగం ఆట భారతదేశంలోనే మొదలయిందా?

• **గ్లేసియర్స్ అంటే ఏమిటి? • అగ్ని పర్వతాలు ఎలా ఏర్పడుతాయి ?**

From the makers of Rapidex English Speaking Course

భారతదేశంలోని పెద్ద బుక్ స్టాల్స్‌లోను, ఎ.హెచ్. వీలర్స్, హిగిన్‌బాదమ్స్, రైల్వే బుక్‌స్టాల్స్‌లోను దొరుకుతుంది. లేక వి.పి.పి. కొరకు వ్రాయండి–

PUSTAK MAHAL
Khari Baoli, Delhi-110006
• 10-B, Netaji Subhash Marg, New Delhi-110002

Postage FREE on any 2 Books

Vandana/PM/Tel-7

ఉత్తరాలు......

జ్యోతి క్రితం సంచికలో యండమూరి రచనలో తప్పు తెలుసుకోండని రాశారు. అది చాలా తప్పు. ఆయన రచనని అందులోనూ మొదటి భాగాన్ని ఎంత తరచి చదివినా తప్పేం దొరకలేదు. పసిబిడ్డ పై నుంచీ క్రింద పడడం వంటి చిన్న చిన్నవి తప్పులు కాదు-యాదృచ్ఛికాలు-అటువంటివి సంఘటనలు మాత్రమే. అందుచేత అవీ తప్పులు కావు. మరి మీ ఉద్దేశం-ఏమిటోగానీ, ఆయన రచనలో తప్పు వెదకమన్నారు- శ్రీ వీరేన్ రచనలో తప్పులుండవు-ఆయన ఎంతో పరిశోధన చేసి రాసే నవలలో లేని తప్పు వెదకడం హాస్యాస్పదం రచయితకి మా జోహార్లు చెప్పండి.

సౌజన్య, పి. విశాఖ-2.

ఎడిటర్ జీ,

దయచేసి ఈ ఉత్తరాన్ని మా అభిమాన రచయిత శ్రీ యండమూరికి అందచేయగలరు. ఇన్నాళ్ళూ మేం ఎన్నో నవలలు చదివాము. కథలు, కల్పనలు దాటిపోయి పచ్చి నిజాలని చూపించే నవలలు శ్రీ యండమూరి ద్వారా చదవగలుగుతున్నాము. సైన్సునీ, అర్థ శాస్త్రాన్నీ, అతీంద్రియ శక్తులనీ ఆయనద్వారా మేం తెలుసుకున్నాము. ఇప్పుడిక సాంఘిక జీవిత సత్యాలని "రాక్షసుడి" ద్వారా తెలుసుకోబోతున్నందుకు చాలా ఆనందంగా వుంది. మొదటి భాగంలో నన్నెంతో కదిలించి వేసిన గొప్ప రచన అది. తెలుగు పాఠకులు ప్రతిఒక్కరూ చదివితీరగలరని నా ఆకాంక్ష.

సి. మనోన్మణి, బొంబాయి-3.

ఎడిటర్ గారికి

జ్యోతిలో ప్రచురించిన "గురుదక్షిణ" కథ మా తాతగారైన చింతా దీక్షితులుగారు వ్రాసినది-తెలిసి చాలా ఆనందించాను-చిన్న పిల్లల సాహిత్యం వ్రాస్తూ కథలు కూడా వ్రాసేవారని మా నాన్నగారు చెప్పేవారు. లక్క పిడతలు, శంపాలత ఇంకా చిన్న పుస్తకాలు అవి చదివాను. కాని కథలు ఆనాటి రచనలు ఈనాటి ప్రేమ సాహిత్యానికి చాలా వ్యత్యాసం-ప్రతిపదంలో కనిపించుతున్నది. ఈ కథ ప్రచురించినందుకు మీకు నా ధన్యవాదములు.

చావలి భవాని.

సంపాదకులకి,

మే సంచికలో ప్రచురించిన శ్రీ ఆరుద్ర గళ్ళ నుడికట్టు అతి సులువుగా వుంది. కొంత కఠినంగా ఉంటేగదా మజా! వారికి నివేదించండి నా మనవి. శ్రీ భమిడిపాటి కథ పాత కథే అయినా శైలి గొప్పగా వుంది. శిల్పం తెలిసినవారు! మళ్ళీ చింతా దీక్షితులవారిని గుర్తు చేసినందుకు ధన్యవాదాలు...మాలతీ చందూర్‌గారు సత్సంప్రదాయాన్ని నిలుపుతున్నట్టే....ఉత్తరాళ్లు, అద్దె యిల్లు బానే వున్నాయి. అయితే ముఖ్యంగా హారు నవల మా గుండెల్లో ఆనందపు హోరెత్తించింది. పోతే-శ్యామలారాణిగారి దీపశిఖ ఉన్నతంగా ఉంది....శైలి శిల్పాలు, రచనలో

భావచిత్రాలు, మధురభావ సంపద, సాహిత్యపు తీపి గుర్తులు, భావ విహారం అద్భుతంగా సాగుతోంది. వారికి నా నమస్కారాలు చెప్పండి.

శ్రీమతి బి. రత్నాచంద్ర, హైద్రాబాద్-44

యర్రంశెట్టి శాయిగారి హ్యూమరాలజీ గత పదహారు నెలలుగా చదువుతున్నాను. ఈ పదహారునెలలూ ఇంటిల్లిపాదీ నవ్వలేక చచ్చిపోతున్నాము. కానీ దేనికయినా ఒక హద్దుంటుంది కదా! కనుక హ్యూమరాలజీని ఆపివేయవలసిందిగా మీకూ, రచయితకూ విజ్ఞప్తి చేస్తున్నాను. అదీగాక హ్యూమరాలజీ కథలన్నీ కలిసి ఓ పుస్తకంగా కూడా వస్తోందని తెలియజేసారు కాబట్టి ఇకముందు ఈ కథలు ప్రచురించవద్దని మరీమరీ కోరుతున్నాను.

అడబాల వీరాస్వామి, బి.హెచ్.ఇ.యల్, హైదరాబాదు.

రచయిత యెర్రంశెట్టిశాయిగారు పై ఉత్తరాన్ని చదువుతారని ఆశిస్తున్నాము.


— "వ"



ఇటీవల "వినోధాఫిల్మ్స్"– నూతన పంపిణీసంస్థని శ్రీ నందమూరి జయకృష్ణ ప్రారంభోత్సవం చేసేరు. సుప్రసిద్ధ ప్రకటనకర్త శ్రీ ప్రభాకర ఎడ్వర్టయిజర్స్ అధినేత శ్రీ బి. కృష్ణాజీరావు; డా॥ వెంకటేశ్వరరావు భాగస్వాములుగా ఏర్పడిన ఈ సంస్థ శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో ఒకటి, శ్రీ కె. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో మరొకటి, నూతన చిత్రాన్ని పంపిణీ చేయబోతున్నారు.

సెనగపిండి వాడినా, పసుపు వంటికి రాసినా శరీరం తెల్లబడేనా—ఏమంటావు ఓ మనసా!

పసిమి చాయ ఎందులో వుంది? సెనగపిండి, నిమ్మరసం-గ్లిసరీన్, పసుపు, పాల మీగడ, దోసరసం.... ఈ పారంపరిక చిట్కాలు మహాయిస్తే చర్మానికి కాస్త నిగారింపు ఇస్తాయి అంతే. కాని వంటి చాయని నిజంగా తెల్లబరుస్తాయా?



మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది. ఇది చర్మంలో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు. మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి. ఎండలో మీరు బయటికి వెళ్లినప్పుడు సూర్యరశ్మిలోని అల్ట్రా వయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి.

వంటి ఛాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది. మొట్టమొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్లీ—నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్. ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి తిరిగి ఎర్రగా రంగు తేలేలా చేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా, బయటా 2 విధాలుగా.

<u>చర్మం లోపల</u>: ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా పనిచేసి, నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది.


<u>చర్మం బయట</u>: ఫెయిర్ అండ్ లవ్లీలో గల 'సూర్యరశ్మిని వడబోసే' ప్రత్యేక పదార్థాలు, అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి.అయినప్పటికీ, సూర్యరశ్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు.

రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి. మొదట చర్మమీద కాస్త జిమజిమలాడవచ్చు. ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం. ఆరు వారాల్లో ఖచ్చితమైన తేడా మీకు కన్పిస్తుంది, ఇతర్లకీ కన్పిస్తుంది. క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి, ఫెయిర్ అండ్ లవ్లీ శరీర ఛాయతో అలాగే వుంటారు.

ఫెయిర్ అండ్ లవ్లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి.

FAIR & LOVELY ADVISER
P. O. BOX 768, BOMBAY 400 021.




ఫెయిర్ అండ్ లవ్లీ
నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది.

హిందూస్థాన్ లీవర్ వారి
విశిష్ట ఉత్పత్తి

ఉత్తరాల జంక్షనులో




"రైల్వే జంక్షన్" సీరియల్ రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి గారు. ఆయన రచనల్లోని ప్రత్యేకతలు దీనిలో కన్పిస్తున్నాయి.

పి. శ్రీనివాస్. సూర్యాపేట



"రైల్వే జంక్షన్" సీరియల్ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి. సీరియల్లోని భాషను బట్టి నాకీ నమ్మకం కలిగింది.

ఎమ్. డి. అయ్యూబ్‌ఖాన్, నల్గొండ.



రైల్వే జంక్షన్ రచయిత్రి చిట్టారెడ్డి సూర్యకుమారి ఎందుకంటే ఆ పట్టుదల, క్షుణ్ణంగా పరిశీలించి రాయాలనే తపన ఆమె ఇతర రచనల్లో కనబడుతుంది గనుక!

రేయిన్ బో, ఖమ్మం.



రైల్వే జంక్షన్ రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తిగారు. అన్నితరహా కథలను మాకు అందించగలిగే ఆయనే ఈ సీరియల్ వ్రాస్తున్నారని నా భావన!

ఇందుకూరి హేమానళిని, హైదరాబాద్.



రైల్వే జంక్షన్ సీరియల్ మల్లాదిదికాదని నా అభిప్రాయం. హాస్యానికి, ప్రణయగాథలకు, కల్పితాలకు ఆయన పరిమితమని నా అభిప్రాయం. యండమూరిది ప్రత్యేక శైలి. ఈ శైలితో ఎక్కడా పొంతనలేదు. యర్రంశెట్టి శాయి రచనల్లో సెక్స్ ఉండదు. హాస్యంతో పాటు సామాజిక స్పృహ ఉంటుంది. కాబట్టి ఇది ఆయన రాయలేదు. ఆనందరామం కాదు. రైల్వేల గురించి అంత నేర్పుగా వ్రాయలేరు. నంది గారి రచనల్లో సెక్స్ తక్కువ. ఇలాంటి సాహిత్యానికి ప్రాముఖ్యత ఇవ్వరు. కనుక ఇది ఘండికోట బ్రహ్మాజీరావు గారి రచన అని నేను భావిస్తున్నాను.

అజయ్, మద్రాసు.

రచయిత ?

ఎమ్. జగన్నాథశాస్త్రులు, విజయనగరం.

"రైల్వే జంక్షన్" రచయిత శ్రీ ఘండికోట బ్రహ్మాజీరావ్. 'విజయవాడ జంక్షన్' సీరియల్ విధానం గమనిస్తే అర్థమయింది.

భానుమూర్తి, కడప.

రైల్వే జంక్షన్ రచయిత యర్రంశెట్టి శాయిగారు. సంభాషణల్లో దొర్లిన హాస్యానికి ఆయనే హక్కుదారుడు. ఉదాహరణకు ఫిఫ్టీఫోర్ డౌన్ గురించిన సంభాషణ.

వి. వి. సుబ్బారావ్, ఖమ్మం

రైల్వే జంక్షన్ రచయిత ఘండికోట బ్రహ్మాజీరావ్. ఎందుకంటే రైల్వేవారి సమస్యలను, రైళ్ళకు సంభవించే నష్టాలు, ప్రమాదాలు గురించి ప్రత్యేకించి ఈ ఒక్క రచయితే వ్రాయగలరు.

వి. లక్ష్మి, నెల్లూరు.

రైల్వే జంక్షన్ రచయిత చందు సోంబాబు. ఎందుకంటే అతని నవలలో ఒక స్త్రీ నగ్నంగా కన్పిస్తుంది. తులసిని మహీధర్ ఆమె నగ్నంగా స్నానం చేస్తున్నప్పుడు చూడటం.

కె. శరత్‌కుమార్, గద్వాల్.

రైల్వే జంక్షన్ రచయిత యండమూరి వీరేంద్రనాథ్! ఆయన ప్రతి నవలలోను ఏదోక విషయాన్ని తీసుకుని వివరంగా పాఠకులకు చెప్పటం, తరువాత ఏమవుతుందా అన్న క్యూరియాసిటీ కలిగించటం, అర్థంకాని పదాలను ఫుట్ నోట్‌లో వివరించడం జరుగుతుంది.

గంగరాజు దక్షిణామూర్తి, పూనా.

రైల్వే జంక్షన్ రచయిత యర్రంశెట్టి శాయి. రైల్వే వర్కింగ్, అందులోని సాధక బాధకాలు–ముఖ్యంగా ఏవిస్సెమ్‌ల బాధ్యతలు, నాలుగో తరగతి ఉద్యోగుల గురించీ ఆ ఘనొక్కరే రాయగలరు.

కబుర్లు క్రాకర్ కాయలు

జ్యోతి లో ఇంతవరకూ ప్రచురించిన ప్రతి శీర్షికకీ పాఠకులు ప్రశంశలందజేశారు. వారికి కృతజ్ఞతలు.

ఇప్పుడు వచ్చే నెలనుంచీ మరో కొత్త శీర్షిక "కబుర్లు క్రాకర్ కాయలు" ఆరంభిస్తున్నాము. శ్రీరావికొండలరావు గారు హాయినీ, ఘాటునీ, విమర్శనీ హాస్య సంజీవినితో కలిపి, రంగరించి, సాంఘిక, రాజకీయ, ఆర్థిక జీవన పాత్రలోకి నింపి మీ కందిచనున్న శీర్షికే..."కబుర్లు క్రాకర్ కాయలు"

చదవండిమరి..!!

కార్టూనిస్ట్లకు కార్టూనిష్టులకు
* ఓ శుభవార్త *

* * *

కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీ

మొదటి బహుమతి - రు. **250/-**

రెండవ బహుమతి - రు. **150/-**

మూడవ బహుమతి - రు. **100/-**

కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. **50/-** చొ॥న. **పది.**

(ని)బంధనములు:-

కార్టూన్ల పోటీకి అని కవర్ మీద వ్రాయాలి.

మిగిలినవి మీకు తెల్సిన నిబంధనలే..

పోతే అతి ముఖ్యమైనది: కాపీ కొట్టి కార్టూన్లు పంపొద్దు. కాపీ తేలిస్తే సహించము.

* * *

సైజు: 5×10.5 సెం॥ మీ॥ తగ్గించడానికి అనువుగా...

చివరి తేదీ:- **జూన్.15**

ఉతుకులో ఎంతో జాగ్రత్త...
అది సన్‌లైట్ సున్నితమైన తీరు.





శుద్ధమైన సన్‌లైట్, మీ బట్టల్ని ఎంతో సున్నితమైన తీరులో ఉతుకుతుంది.... అది కూడా మీ చేతులకు హాని కలిగించదు. సన్‌లైట్‌తో మీ తెల్ల బట్టలూ, రంగు బట్టలూ మరింత కాంతివంతంగా, మీరు గర్వించేలా తయారౌతాయి.

బట్టలెంతో సురక్షితం,
అది సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS SUN 7 1811 TL

పాలిట్రిక్స్

ఆ రోజు న్యూస్ పేపర్ చదువుతూండగా మా ఆవిడ కూర గరిటె తీసుకుని హాల్లోకొచ్చి కూర్చుంది.

"ఏమిటివాళ న్యూస్?" అడిగిందామె.

"ఎవడో ఓ రౌడీ వెధవ ఓ యువతిని మానభంగం చేశాడట! వాడికి పదేళ్ళు జైలు వేశారు!" చదివి చెప్పాను.

"నన్నడిగితే వాడిని ఉరి తీయాలి." అందామె కసిగా.

"ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళు ఓ అమ్మాయిని ఏడిపిస్తోంటే పోలీసులు తీసుకెళ్ళి లాకప్‌లో పడేశారుట!"

"అబ్బ! పోలీసులెంత మంచివాళ్ళయారండీ ఈమధ్య. మర్డర్లూ, రేప్‌లూ వాళ్ళు చేయడం మానేయడమే కాకుండా అవి చేసేవాళ్ళను భలే పట్టుకుని జైల్లోకి తోస్తున్నారు" సంబరంగా అందామె.

"అవును" ఒప్పుకున్నాను.

"అవునూ! ఆమధ్య తెలుగుదేశం ఎమ్మెల్యే ఎవడో స్వీపర్ అమ్మాయిమీద అఘాయిత్యం జరపబోయాడు కదండీ! అతన్నేం చేశారు?"

"ఏమీ చెయ్యలేదు?"

"అదేంటి? ఆ కాలేజీ కుర్రాళ్ళకూ, ఆ రౌడీ వెధవకూ శిక్షలు వేసి, ఎమ్మెల్యేని వదిలేశారా? ఇదెక్కడి డెమొక్రసీ అండీ?"

"అదేదో రాజీ వ్యవహారం లేపే! మనకెందుకు?"

"న్యూస్ అంతేనా, ఇంకేమయినా ఉందా?" అడిగిందామె.

పేపరంతా ఓసారి చూశాను మళ్ళీ.

హఠాత్తుగా నా దృష్టి మొదటి పేజీ మీదున్న పతాక శీర్షిక మీద పడింది,

"అవునేవ్-ఇంకో గొప్పన్యూస్ ఉంది" అన్నాను ఉత్సాహంగా.

"ఏమిటండీ అది?"

"మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రిగారు వెస్ట్‌జర్మనీ వెళుతూ విమానంలో ఎయిర్ హోస్టెస్ అందం చూచి మతిపోయి అఘాయిత్యం జరుపబోయాడట"

ఆమె అదిరి పడింది.

"ఎవరు? మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రా?"

"అవును?"

"అయ్యయో! మంత్రులూ, ముఖ్యమంత్రులవరకూ పాకిందే ఈ రోగం? అంతమందిలో అలా ఎలా చేయగలిగాడండీ?"


"బాగా మందు కొట్టేశాడు గదా! ఇంక మిగతా వాళ్ళందరూ ఎలాకనబడతారు?"

"అయ్యయ్యో! మంత్రులు ముఖ్యమంత్రులు కూడా [illegible]!"

"ఎంతవారలయినా [illegible] మనుషులే అన్నారు కదే!"

"ఆ తరువాతేం జరిగిందండీ?"

"ఆ డిప్యూటీ మంత్రిగారు జర్మనీలోని హానోవర్ వెళ్ళాక అక్కడ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేసే స్వీపర్ అమ్మాయిని మళ్ళీ పట్టుకున్నాడట!"



"అమ్మయ్యో! ఇదెక్కడి విచిత్రమండీ! అలా కనబడ్డ ఆడదాన్నల్లా పట్టుకోవటం అదేం రోగం? ఇంతకూ ఇప్పుడతనికి ఎన్నేళ్ళు జైలు వేశారు?"

"జైలా?" అంటూంటే నాకు నవ్వాగలేదు. లేచి నిలబడి నిరగబడి నవ్వి అప్పుడు కుర్చీలో కూర్చున్నాను.

"పిచ్చి దానా! అతను తిరిగి రాగానే బోలెడు మంది మినిష్టర్లూ ఇతర వాలంటీర్లు విమానాశ్రయానికి వెళ్ళి దండలు వేసి "జిందాబాద్" కొడుతూ ఇంటికి తీసుకు వచ్చారు"

"మరి పోలీసులు కేసు పెట్టలేదటండీ!"

"నిజంగా నీకు పిచ్చి ఉందే! పోలీసులు రౌడీలనూ, కాలేజి కుర్రాళ్ళనూ అంటే లాకప్‌లోకి తోస్తారుగానీ, మరీ మంత్రులనూ, ముఖ్యమంత్రులనూ జైల్లో ఎలా వేస్తారు?"

"అసలు మీకు బుద్ధి లేదు"

"అదేమిటి? మధ్యలో నేనేం చేశాను?" ఆశ్చర్యంగా అన్నాను.

"అన్నీ అబద్ధాలు చెప్తారు! మనది డెమొక్రసీ అనీ, మన దేశంలో అందరూ సమానులేనని చట్టాన్ని ఉల్లంఘించిన వారెవరయినా శిక్షింపబడతారనీ—థూ! ఇదా డెమొక్రసీ? పైగా అలా అని మీ జర్నలిస్టులు అందరూ పేపర్లో రాస్తారా! ఉండండి! మీ పని చెప్తాను ఇవాల్టి నుంచీ మన పనిమనిషినిమాన్పించేస్తాను"

నేను ఉలిక్కిపడ్డాను.

"అదేమిటి! పనిమనిషిని మాన్పించడం ఎందుకు?"

"ఎందుకేమిటి? ముఖ్యమంత్రుల్లాంటి వాళ్ళే పనిమనుషుల వెంబడి పడుతుంటే మీలాంటి వాళ్ళ సంగతి చెప్పాలా! ఏమయినాసరే! మనింట్లో పనిమనిషి ఉండటానికి వీల్లేదు అనేసి విసవిసా నడిచి లోపలి కెళ్ళిపోయింది చేతిలోని గరిటె నామీద విసిరికొట్టి.

అరణ్యఘోష్

చిట్టిబాబు "మహతి".

"సంగీత జ్ఞానము, భక్తి వినా సన్మార్గము గలదే" అని ప్రశ్నించిన వాగ్గేయ కారుడే "సొగసుగా మృదంగ తాళములు జతకూర్చి నిను సొక్క జేయు" ధీరుల గురించి ప్రస్తావించేరు. ఆ కోవ లోని వీణాధరుడు చిట్టిబాబు సంగీత రస సరస్వతిని మెప్పించగల "ధీరుడు". 12 సంవత్సరాలకే వీణా కౌసల్యాన్ని ప్రద ర్శించిన 'వీణాపాణి' అతడు. 'రాధా మాధవమ్' 'శివలీలా విలాసమ్' వంటి సంగీతం రసదృశ్య స్వరూప రూపకాల్ని కొనగోట మీటి మన వీనుల కందించిన మనుడీతడు'; తండ్రి శ్రీ చల్లపల్లి రంగా రావుగారి ప్రోత్సాహంతో ఎదిగి, దేశ విదేశాల్లో ఆబాల గోపాలాన్ని తన మహతీ నినాదంతో నారదుడనిపించు కున్నాడు. పద్మశ్రీ ఈమని శంకర శాస్త్రి శిష్యుడయి, పుష్పగిరిపీఠ ఆస్థాన విద్వాంసుడయి, జయచామరాజ్ వడయార్ సత్కారాన్ని పొందినవాడయి తిరుపతి ఆస్థాన వైణికుడయి కీ॥ శే॥ చెంబై వైద్యనాథ భాగవతారుడి చేత 'వైణిక కులాలంకారు' డనిపించుకొని వెలుగుతున్న చిట్టిబాబుకి మన ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ గౌరవాన్ని ఇవ్వడం మన సత్సాంప్ర దాయాన్ని సత్కరించినట్టే!

కన్స్యూమర్ కష్టాలు


పాఠకులకు శుభాకాంక్షలు....

ఇంతవరకు మీరు పంపిన "కష్టాలని" ఆయా ప్రభుత్వ, యితర సంస్థలకు పంపేము. ఈ విషయంలో సహాక రించడానికి తగిన చర్య తీసుకోడానికి వారు అంగీకారం తెలియజేశారు.

అందుచేత యిక మీరు మీ "కన్స్యూమర్ కష్టాలని" శరపరం పరలా పంపండి-సహకారోద్యమంలా ముందడుగు వేద్దాం - ఫలితాలు సాధించుకుందాం-

వచ్చే సంచికనుంచీ ఉత్తరాలూ, వాటికీ సమాధానాలు ప్రచురిస్తాము.


జ్యోతి
డబల్ రిఫైండ్
వేరుశనగ నూనె
JYOTI
ఘుమ ఘుమలాడే కమ్మని
వంటలకు చక్కటి
రుచి కొరకు వంట నూనె
స్వచ్ఛమైన, పరిశుద్ధమైన జ్యోతి
డబల్ రిఫైండ్ వేరుశనగనూనె.
మీ వంట ఇంటిని విడిచివెళ్లని
శాశ్వత అతిథి, మంచి వంటలు
ఉన్నంతకాలం మకాం వేస్తుంది.
జ్యోతి 15.5 కేజీలలోనే కాక, మీరు
కోరుకున్న సైజులలో 4 కేజీలు,
2 కేజీలలో కూడా లభిస్తుంది.
JYOTI
DOUBLE REFINED
GROUNDNUT OIL స్వచ్ఛమైన వంటలకు చక్కటి నూనె
తయారు చేయువారు: ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ
ప్రొ. కాంతి బ్రదర్స్ కర్నూలు - 518 001



రాక్షసుడు

యండమూరి వీరేంద్రనాథ్

జరిగిన కథ

...ఈ ప్రపంచంలో అతడి పోరాటం – ఊపిరి తీసుకున్న మొదటి క్షణం నుంచే ప్రారంభమయింది.

అతడు !

అతడి తండ్రి అతడినో కోరిక కోరాడు. శత్రువైన లోహియాకు ఒక పనిచేసి పెట్టమని. కారణం లోహియా దగ్గర ఫోటోలున్నాయ్ – అతడి చెల్లెలు హోటల్‌రూంలో నగ్నంగా వున్నట్టుతీసిన ఆ ఫోటోలు మరుసటిరోజు పేపర్లో రాకుండా ఉండాలంటే అతడు అమెరికా నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానంపై వచ్చే నీటి కాలుష్యంపై ఇవ్వబోయే "డాక్టర్ ఫాస్టస్" రిపోర్టును మార్చాలి. అతడు ఒప్పుకుంటాడు. అందుకుగాను అతనికి డాక్టరేట్ కావాలి వారం రోజుల్లో...

— ఇక చదవండి —

విమానం రొద చేసుకుంటూ వచ్చి ఆగింది. ప్రయాణీకులు ఒకరొకరే దిగసాగారు. మెట్లు దిగుతున్న వృద్ధుడు దగ్గిరకు రాగానే "ఫాస్టస్!" అన్నాడతడు. "...మీకోసమే వేచివున్నాం. వెల్‌కమ్ టు అవర్ కంట్రీ" అంటూ చెయ్యి అందించాడు.

"సో దిస్ ఈజ్ ఇండియా" అన్నాడు ఫాస్టస్ ఎత్తుమీదనుంచి చుట్టూ పరికించి చూస్తూ. "ఏ దేశం గురించి మేము పవిత్రమయిన కథల్ని చెప్పుకుంటామో, ఏదేశం నెహ్రూ గాంధీ లాంటి వారికి జన్మనిచ్చిందో, ఏ దేశంలో మనిషి స్వేచ్ఛగా గొంతు విప్పి తన ప్రభుత్వపు అవకతవకల గురించి నిర్భయంగా మాట్లాడగలడో సస్యశ్యామలమయిన పొలాల్తో సదా ప్రవహించే నదీజలాలల్తో ఏభూమితల్లి పచ్చగా కళకళలాడుతుందో, ఎక్కడ మనుష్యులు శాంతికాముకులో, ఎక్కడ స్త్రీలు శీలవంతులో—ఆ దేశ గడ్డమీద కాలిడుతున్నందుకు నాకు చాలా సంతోషంగావుంది."

ఫాస్టస్‌కి 'అతడు' సమాధానం చెప్పలేదు. మనసులో మాత్రం అనుకున్నాడు.

"అవును ఏ దేశంలో కేవలం గతమే పవిత్రంగా మిగిలిందో—ఏ దేశంలో నాయకులు తమ పూర్వీకులైన గాంధీ, నెహ్రూల పేర్లు చెప్పి ఓట్లు కొనుక్కుంటారో, ఏ దేశంలో మనిషి తనకి తిండి, నీరు, గుడ్డ లేకపోయినా కేవలం మాట్లాడే స్వేచ్ఛ వుంది కదా అని వెన్ను చరుచుకుంటూ సంతృప్తిపడతాడో, ఉన్న స్వేచ్ఛని ఉపయోగించుకుంటూ వార్తపత్రికలు ఏ దేశంలో నిజాలకి చుట్టూ అద్భుతమయిన కథల్ని వార్తలకి బదులు కల్పనలని ప్రజలకు అమ్ముతాయో-చొంగలు కార్చుకుంటూ ఆ వార్తల్ని చదివి ఏ దేశంలో ప్రజలు రాజకీయపార్టీలపట్ల తమ అమూల్యాభిప్రాయాన్ని ఏర్పర్చుకుని కేవలం 'చర్చలతోనే' కాలంగడిపే శాంతికాముకులో ఏ దేశంలో సదా ప్రవహించే నదుల్లోంచి పొలాల్లోకి నీళ్ళు వదలటానికి కూడా "రేటు" వసూలు చేసే ప్రభుత్వ డిపార్టుమెంటు లున్నాయో, ఏ దేశంలో స్త్రీలు గోడ పక్కనే నడుస్తూ "స్త్రీ యొక్క అంగరహస్యములు" పోస్టర్లు చూసి కూడా దయతో, సహనంతో జీవితం గడిపే శీలవతులో, ఆ పవిత్ర భూమికి ఇదే మా హృదయపూర్వక స్వాగతం..."

కస్టమ్స్ క్లియరెన్స్ అయ్యాక హైద్రాబాద్ బయల్దేరారు. డాక్టర్ ఫాస్టస్ "రాష్ట్ర" ప్రభుత్వాధికారి కాబట్టి కేంద్రం నుంచి ఎవరూ అక్కడ విమానాశ్రయానికి రాలేదు. కేంద్రానికీ రాష్ట్రానికీ సంబంధ బాంధవ్యాలు సరిలేక పోవటం-అది వేరే సంగతి, ఫాస్టస్ మాత్రం అతడిని ప్రభుత్వం తరఫు మనిషే అనుకున్నాడు.

హైద్రాబాద్ విమానాశ్రయంలో ప్రభుత్వాధికారులు ఫాస్టస్‌ని రిసీవ్ చేసుకోవటానికి రాగానే 'అతడు' అక్కడినుంచి తప్పుకున్నాడు.

[illegible]

డాక్టర్ ఫాస్టస్‌కి స్టార్ హోటల్లో బస ఏర్పాటు చేయబడింది. అతిథి గృహాలు ఖాళీ లేవు. ఒక ప్రభుత్వ రెస్ట్‌హవుస్‌లో రాష్ట్రపతిగారి బంధువర్గం 'బతకమ్మ పండగల వైభవాన్ని' చూడటం కోసం వారం రోజుల్నుంచీ తిష్టవేసి వుంది. మరో అతిథి గృహంలో ఆర్థిక శాఖా మంత్రిగారి బావమరిది సినిమా షూటింగు ఏర్పాటు చేసుకున్నాడు-అఫీషియల్‌గా! మరో అతిథి గృహంలో ముఖ్యమంత్రిగారి కొడుకు ఉంపుడుగత్తె తన భర్తతోసహా విడిది చేసి వుంది. అన్-అఫీషియల్‌గా.

డాక్టర్ ఫాస్టస్‌ని హోటల్లో దింపి, అధికారులు నాలుగింటికి వస్తామని, రెస్ట్ తీసుకొమ్మని చెప్పి వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిన అయిదు నిముషాలకి 'అతడు' హోటల్లోకి ప్రవేశించి తలుపు తట్టాడు.

"ఉన్నట్టుండి ఎయిర్ పోర్ట్ నుంచి ఎక్కడికి మాయమైపోయావు." తలుపు తీస్తూ అడిగాడు ఫాస్టస్.

"మీ కోసం ఇది తీసుకురావటానికి—" అంటూ నెపోలియన్ బ్రాందీ బల్ల మీద పెట్టాడు.

"మైగాడ్. నా టేస్ట్ మీకు ఎలా తెలుసు? నిజంగా మీ ప్రభుత్వం చాలా గొప్పది."

"క్షమించండి. నాకూ ప్రభుత్వానికి ఏ సంబంధమూలేదు. మీరంటే నాకు గౌరవం. భక్తి! అంతే. లిమ్నాలజీలో మీరు పబ్లిష్‌చేసిన ప్రతిపేపరూ నేను అత్యంత శ్రద్ధతో చదువుతాను. మీ ఇష్టాయిష్టాలూ, అభిరుచులూ, అన్నీ ఉత్సాహంతో తెలుసుకున్నాను. మా గ్రంధాల్లో ఏకలవ్యుడని ఒకడున్నాడు. అలా అన్నమాట! కేవలం మీరంటే ఉన్న ఆరాధనతో నేను అక్కడికొచ్చి మిమ్మల్ని రిసీవ్ చేసుకున్నానే తప్ప ప్రభుత్వం పంపగా వచ్చినవాణ్ణికాదు."

ఒక్క క్షణం తెల్లబోయినా, ఫాస్టస్ అమితంగా సంతోషించాడు. దేశంకాని దేశంలో తనని గుర్తించిన మనిషి వుండటం-తనకోసం అంత దూరం రావటం...

అంతలో అతడన్నాడు—


"మీకిష్టమని దీన్ని కష్టపడి తెప్పించాను. అదృష్టవశాత్తు నా తండ్రి జి.కె.కి చాలా పరపతి ఉంది. కోట్లకోట్ల డబ్బు మూలుగుతూ ఉండటంతో పోలీస్ డిపార్ట్‌మెంటు నుంచి ఎక్సయిజు డిపార్టుమెంటు వరకూ ఇలాటివి తెచ్చి ఇచ్చి సావనీర్లకోసం చందాలు వసూలు చేసుకుపోతారు."

"ఇంతకీ నువ్వేం చేస్తున్నావ్ అబ్బాయ్"

"రెండ్రోజుల క్రితమే లిమ్నాలజీలో నాకు డాక్టరేట్ వచ్చిందండి"

ooo ooo ooo

ముఖ్యమంత్రితో మీటింగ్‌కి ఇంకా గంట టైమ్‌వుంది. ఈ లోపులో ఒక పెగ్ తాగుదామనుకున్నాడు డాక్టర్ ఫాస్టస్. నిజంగా అతడికి నెపోలియన్ బ్రాందీ అంటే చాలా ఇష్టం.



ఫోన్‌లో 'రూమ్ సర్వీస్‌ని' పిలిచి ఐస్ కావాలని అడిగాడు. స్టార్ హోటల్ కాబట్టి మామూలుగానే అది పావుగంటవరకూ రాలేదు. విసుగ్గా తలుపులు తీసుకుని బైట కారిడార్‌లోకి వచ్చాడు. వరుసగా తలుపులు మూసి వున్న గదులు – క్రింద ఎర్రటి తివాచి, సన్నగా శబ్దం చేస్తూ వస్తూన్న చల్లటిగాలి.

కారిడార్ ఖాళీగా వుండటం చూసి అతడు తిరిగి లోపలికి వెళ్ళబోతూవుంటే అకస్మాత్తుగా ఎదుటి గది తలుపు తెరుచుకుంది. అతడికి నలభై ఏళ్ళు వుంటాయి. కళ్ళు ఎర్రగా వున్నాయి. అమితమయిన తాగుడువల్ల అనుకుంటా, శరీరం లావెక్కింది. తలుపు తీస్తూనే క్రిందకు జారి పడబోయి, బలవంతాన నిలదొక్కుకుని, "మీదగ్గిర గదిలో నెపోలియన్ బ్రాందీ వుందికదూ" అన్నాడు ఇంగ్లీషులో. తాగుడువల్ల గొంతు తడబడింది. అయినా అతడి ఇంగ్లీషు స్వచ్ఛంగా వుంది.

"మీకెలా తెలుసు?" ఫాస్టస్ ఆశ్చర్యంగా అడిగాడు.

"ఈ ముక్కు రంధ్రాలు-వీటికి పాతిక సంవత్సరాలుగా ట్రెయినింగ్ ఇస్తున్నాను.... వాసనని పట్టి బ్రాండు కనుక్కోవటం"

ఫాస్టస్ నవ్వి "నిజమే. నా దగ్గిర వుంది" అన్నాడు.

"నా దగ్గిర గోల్కొండ వైన్ వుంది. ఈ హైద్రాబాద్ ద్రాక్షసారా ప్రపంచంలో అన్ని వైన్స్‌కన్నా మంచిది. మీరు మీ బ్రాందీ ఒక పెగ్ ఇచ్చిన పక్షంలో నేను నా వైన్ రెండు పెగ్‌లు ఇవ్వటానికి సిద్ధంగా వున్నాను."

ఫాస్టస్ నవ్వుతూ, "బార్టర్ వద్దు రండి" అంటూ ఆహ్వానించాడు.

ఇద్దరూ లోపలికి ప్రవేశిస్తూవుంటే "నేను తెలివైన వాణ్నని మీరొప్పుకోవాలి" అన్నాడు.

ఫాస్టస్ తెల్లబోయాడు. "ఎందుకు"

"నా దగ్గిర వైన్ లేదు. మీకెలాగూ వద్దంటారని అలా చెప్పాను."

"తెలివైనవారో కాదోగానీ, మీరొక అద్భుతమైన వ్యక్తి!"

"తెలివైనవాడినేగానీ, అమితమైన తాగుడు వలన తెలివికి ముందు 'అతి' వచ్చి చేరిందని మా ఆవిడ అంటూ ఉంటుంది. ఛీర్స్"

"ఛీర్స్"

"నేను తాగుడు మానెయ్యాలని మా ఆవిడ ప్రతిరోజూ తులసి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉంటుంది. తులసి అంటే తెలుసా మీకు? మా సినిమా వాళ్ళకి అక్షయ పాత్ర లాంటిది. మా ఆడ పతివ్రతలు గొంతెత్తి పాడితే కాటేసే పాములు కూడా వెనక్కి వచ్చి హీరో నుంచి విషాన్ని వెనక్కి లాక్కుంటాయి. మా ఆడవాళ్ళు ఆ హీరోయిన్‌లో తమని ఊహించుకుంటూ తమ మొగుళ్ళకి అలాటి కష్టాలు రావాలని తాము రక్షించాలనే సాడిస్టిక్ సంతృప్తితో భక్తిగా చూస్తారు. మొన్నొకసారి ఇలాగే మా ఆవిడ డబ్బు లివ్వకుండా కట్టడి చేసింది. గొంతు తడారిపోతుంటే సినిమా హాలు ముందు మట్టితో పెద్ద పుట్ట కట్టించి, ఇందులో వేసిన డబ్బులు తిన్నగా నాగలోకానికి పోతాయని బోర్డు పెట్టాను. మొక్కు తీర్చుకుంటూ హాలునుండి బయటికి వచ్చిన వాళ్ళంతా ప్రదక్షిణలు చేసి మరీ డబ్బు లేసారు. నిర్మాతలన్నా నాకే ఎక్కువ డబ్బు లొస్తున్నాయని భయపడి హాలు వాళ్ళు నన్నక్కడనించి ఖాళీ చేయించారనుకోండి. అది వేరే సంగతి. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే..."

బెల్ మ్రోగింది.

"...నిశ్చయంగా మీరు వెళ్ళి తలుపు తీయకండి. అక్కడ మా ఆవిడ ఉంటుంది."


మళ్ళీ బెల్ మ్రోగింది.

"మొగవాడు ఆనందంగా వుండటం ఇష్టంలేక స్త్రీని సృష్టించాడు భగవంతుడు"

మళ్ళీ మ్రోగబోతూ ఉంటే డాక్టర్ వెళ్ళి తలుపు తీశాడు.

ఆమెకి ఇరవైఎనిమిది ఏళ్ళుంటాయి. నిండుగా బొట్టు పెట్టుకుంది. భుజాల చుట్టూ పైట కప్పుకుంది. ఆమెలో అదోలాటి పవిత్రత ఉంది. చూసేవాడికి అప్రయత్నంగా భక్తి భావం కలుగుతుంది.

స్వచ్ఛమైన ఇంగ్లీషులో "నా భర్త మీకు కలిగించిన ఇబ్బందికి మమ్మల్ని క్షమించమని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అతడేదో అనబోయేటంతలో పక్క నుంచి లోపలికి చూస్తూ "మీరు బయటకి రండి" అంది. ఆమె కంఠంలో అదో లాటి ఆజ్ఞ ఉంది. అప్పటివరకూ లొడలొడా వాగుతున్న భర్త పిల్లిలా లేచి ఎదుటి గదివైపు నడిచేడు. ఆమె లోపలికి వెళ్ళాక తలుపు సందులోంచి మొహం బయటకు పెట్టి "రాత్రికి కలుసుకుందాం. జీసస్ మనకో చక్కటి రాత్రిని ప్రసాదించే కరుణామయుడు" అన్నాడు.



తలుపు మూసుకుపోయింది.

ఫాస్టస్ ఇంకా తేరుకోలేదు. అతడికి అనుభవం చాలా గమ్మత్తుగా అనిపించింది. విచిత్రమైన జంట అనుకున్నాడు. ముఖ్యంగా భర్త అతడికి బాగా నచ్చాడు. తెలివైన వాళ్ళందరూ ఈ ప్రపంచంలో ఫ్రస్టేటెడ్‌గానో, క్రిమినల్స్‌గానో తయారవటం మనిషి జాతి చేసుకున్న దురదృష్టం అనుకున్నాడు.

○ ○ ○ ○

ఆరోజు సాయంత్రం అయిదింటికి విద్యాభవన్‌లో ప్రోగ్రాం ప్రారంభమయింది. ముందు సీట్లో ముఖ్యమంత్రి, ఆయనకి ఒకపక్కన డాక్టర్ ఫాస్టస్ కూర్చున్నాడు. కేంద్రంనుంచి వచ్చిన మరో కేంద్ర మంత్రి ఇటుపక్క కూర్చుని వున్నాడు. ఈ సభకి మరో విశేషమేమిటంటే ప్రతిపక్ష నాయకుడుకూడా హాజరవటం.

వెనుక వరుసలో, సరిగ్గా ఫాస్టస్ వెనుక కూర్చుని ఉన్నాడు 'అతడు'. ముందు వరుసలో కూర్చుని అందరికళ్ళలో అనవసరంగా పడటం ఇష్టంలేదు.

కార్యదర్శి వరుసగా ఒకర్నొకర్నే వేదికమీదికి పిలవసాగేడు. ప్రతిపక్షనాయకుడు కూడా వేదిక ఎక్కటం ఆశ్చర్యమనిపించింది. వచ్చే ఎన్నికల్లో యీ మంచినీటి సమస్య కీలక పాత్ర వహించబోతుందన్న మాట.

ముందు ముఖ్యమంత్రి మాట్లాడాడు. ఇంతకాలం ఇంత పెద్ద సమస్యని పట్టించుకోనందుకు పాత ప్రభుత్వాన్ని తిట్టాడు. ఆంధ్రరాష్ట్రపు మంచినీరు పాడవటానికి కారణం కేంద్రమే అని ఆరోపణ చేశాడు. ఇంతమంది ఆంధ్రసోదరులు ఆరోగ్యంకోసం

తన ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు పెడుతుందనీ, అందుకోసమే పదిమంది ప్రొఫెసర్ని పిలిపించామనీ-ఇంతవరకూ ఏ రాష్ట్రప్రభుత్వమూ ఇటువంటి చర్య తీసుకోలేదనీ అన్నాడు. యీ సమస్య నూకటివేళ్ళతోసహా పెకలించి పారేసేవరకూ యీరోజునుంచీ తను కేవలం 'బావినీళ్ళు' మాత్రమే తాగుతాననీ ప్రతిజ్ఞ చేసేసరికి సభలో హర్షధ్వానాలు పెల్లుబికాయి.


అతడిని సపోర్టుచేసే వార్తాపత్రిక తాలుకు విలేఖర్లు యీ వార్తని హెడ్డింగ్‌గా పెట్టటానికి హడావుడిగా వ్రాసుకోసాగారు.

తరువాత ప్రతి పక్ష నాయకుడు లేచాడు. తమ ప్రభుత్వంలో అయితే ఒక ముఖ్యమంత్రికి కాస్త జ్వరం వస్తే తీసేసి వేరొకర్ని పెట్టటానికి చాలా మంది ఉండేవారనీ, ఈ ప్రస్తుత పార్టీలో ముఖ్యమంత్రి తప్ప పార్టీలో ఇంకెవరూ లేరనీ, బావి నీళ్ళు తాగిన ముఖ్యమంత్రికి డిసెంట్రీ పట్టుకుంటే కష్టమనీ అనేసరికి సభలో ఒక వర్గం నవ్వుల్తో చప్పట్లు కొట్టింది.

పోటీ వార్తా పత్రికా విలేకర్లు ఈ విషయాన్ని హెడ్డింగ్‌గా పెట్టడానికి ఆయత్త పడసాగారు.

తరువాత కేంద్రమంత్రి లేచారు. ఒకవైపు చైనా, మరోవైపు లంక, ఒకవైపు పాకిస్తాన్, మరోవైపు బంగ్లాదేశ్ ఇన్ని ప్రమాదాలు ముంచుకొస్తూ ఉండగా ఇలాటి చిన్న సమస్యల గురించి ఆలోచించకుండా దేశ సమైక్యత గురించీ కేంద్ర, రాష్ట్ర సంత్సంబంధాల గురించీ ఆలోచించాలని చెప్పాడు.

అతడు కళ్ళు మూసుకున్నాడు. ఒక్క క్షణంపాటు అతడి కళ్ళ ముందు ఒక దృశ్యం కదలాడింది. భవిష్యత్తులో తన దేశం...అక్కడ ప్రజలు ప్రజల కోసమే పనిచేస్తారు. కేవలం ప్రొడక్టివ్ వర్క్ మాత్రమే అక్కడ చేయబడుతుంది. వేలవేల గుమాస్తాలు కూర్చొని లక్షల లక్షల ఫైళ్ళు నింపరు. ఏ స్త్రీ తన రెండో అంతస్థు మీద నుంచి ఇంట్లో చెత్తని రోడ్డు మీద పడవేయదు, ఏం చేసినా, ఎవరు చేసినా తోటి ప్రజల ఆనందం కోసమే చేస్తారు. తలుపులు తీసి బయటచూస్తే ఊరు అందంగా ఉంటుంది. మనసు తలుపు తీస్తే లోపల అందంగా ఉంటుంది. నిరుద్యోగులందరూ ఆనకట్టలు కట్టడంలోనూ, రాళ్ళు కొట్టడంలోనూ పనిచేయటానికి సిద్ధమవుతారు. ఇదంతా సాధ్యమవుతుందా? ఎందుకు కాదు? పక్క దేశంలో సాధ్యమైనప్పుడు మనదేశంలోనూ అవుతుంది. డబ్బు సంపాదించటానికి కేవలం 'పని' ఒక్కటే మార్గం అని, మిగతామార్గాలన్నీ మూసేసిన రోజున సాధ్యమవుతుంది!! ఏ పనీ లేకుండా డబ్బు సంపాదించగలిగే మొట్టమొదటి మార్గం రాజకీయం ఒక్కటే! ఒకడు వెధవ-మరొకడు పరమ వెధవ. ఎవరికి ఓటు వెయ్యాలి? ఆప్షన్ లేదు. అసలు మొత్తంగా వీళ్ళని ఏరేసి ఎలక్షన్‌లు బ్యాన్ చేసి పునర్నిర్మాణానికి మొదటి ఇటుక పేర్చాలి. ఏంచేస్తుంది ఈ అసెంబ్లీ. ఆర్నెల్లకొకసారి కలుస్తుంది. ఆ ఆర్నెల్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన రేపులూ పోలీసుల అత్యాచారాలు సాటి ఎమ్మెల్యేలుచేసిన



దురాగతాలూ చర్చిస్తుంది. మళ్ళీవాయిదా పడుతుంది. దీనికోసం వేలు-లక్షలు-కోట్లు ఖర్చు. అతడికళ్ళముందో మనిషి కదలాడాడు. చేతిలో తుపాకివుంది. అతడిముందు ఆర్మీ చీఫ్స్ ముగ్గురూ నమ్రతగా నిలబడి ఉన్నారు. రాజకీయ నాయకులు గోచీలు సర్దుకుని పారిపోతున్నారు. విద్యార్థి నాయకులు స్కూల్లో విప్లవ నినాదాలు మానేసి వణికే వేళ్ళతో పాఠ్య పుస్తకాలు తెరిచారు. ఆడవాళ్లు భర్తల్ని ఆఫీసుకి పంపి పక్కింటికెళ్ళి కబుర్లు చెప్పకుండా ప్రతీ ఇంటి యాభైగజాల పరిసరం శుభ్రంగా ఉంచే బాధ్యత వాళ్ళకి అప్పగించాడు లంచం తీసుకున్న వాళ్ళ వేళ్ళు నరకబడు తున్నాయి. మోసం చేసిన వాళ్లు ఉరితీయ బడుతున్నారు మునపటి స్వేచ్ఛ లేదు, భయమే! అయితేనేం! మనిషి మునపటికంటే ఆనందంగా బ్రతుకుతున్నాడు. ఎందుకొచ్చిన స్వేచ్ఛ ఇది? తగలెయ్యనా? అతడి ఆధ్వర్యంలో అంతా పని. పనే ఎవరికైనా తెలుసా? ఆస్ప్రో టాబ్లెట్ నుంచీ బాల్ పాయింట్ పెన్ ఫార్ములావరకూ ఏదో ఒక ఇతర దేశమే కనుక్కుంది తప్ప భారతదేశంలో ఇంతవరకూ చెప్పుకో దగ్గ ఒక్క కొత్త వస్తువు కనుక్కోబడలేదు. అతడు అధికారంలోకి వచ్చాక అలా ఉండదు. మన సైంటిస్టులు విదేశాలకి వలస వెళ్ళి నోబుల్ ప్రైజ్ సంపాదించరు. కాస్త అంతరిక్షంలో ఎగరటానికి మీ వాహనంలో చోటివ్వరూ అని పక్కదేశం వాళ్ళని బ్రతిమాలరు. మనమే ఎందుకు నిర్మించుకోలేమా అని ఆలోచిస్తారు. లేక పోతే మురిక్కాలువలో పడి ఆత్మహత్య చేసుకుంటారు. వీళ్ళందర్నీ అలామార్చటం అతడి ఒక్కడికే సాధ్యం. ఎవరతను. ఎక్కడో చూసినట్టు ఉందే. రాక్షసుడు

లాబీ అతడిని ఎక్కడ చూశాడు తను? ఆఁ...జ్ఞాపకం వచ్చింది. యస్... ఖాన్...చంగీజ్ ఖాన్!

చప్పట్లు మార్మోగటంతో ఈ లోకంలోకి వచ్చాడు అతడు. కేంద్రమంత్రి ఉపన్యాసం పూర్తయింది. తరువాత డాక్టర్ ఫాస్టస్.

ఆయన తను అక్కడికి వచ్చిన కార్యక్రమం వివరించాడు. మన చుట్టూ వున్న నీరూ....ఏ ధరా చెల్లించకుండా మనం తాగే నీరూ, దాన్ని నిర్లక్ష్యం చేస్తే కలిగే ప్రమాదాల గురించి వివరించాడు. నీటిని మరింత శుభ్రపరిచి నీటి నిలువలపట్ల మరింత శ్రద్ధ తీసుకుంటే ఆస్పత్రులలో రష్ని 75 శాతం తగ్గించవచ్చు అని అన్నాడు. ఆపచ్చి నిజాలని విని ఎవరూ చప్పట్లు కొట్టలేదు. కొందరు వాచీలు చూసుకున్నారు. అంతలో ఆయన అన్నాడు.

"నేనిక్కడ వారంరోజులు వుంటాను. వీలైనంతవరకూ ప్రతీ నీటి సోర్స్‌నీ పరీక్షించి ప్రజల కుపయోగపడేలా ఏం చెయ్యాలో రిపోర్ట్ ఇస్తాను. నామీద ఇంత నమ్మకం వుంచి అంత దూరంనుంచి నన్ను పిలిపించిన మీ దేశ నాయకులకు..."

"రాష్ట్ర...రాష్ట్ర..." అంటూ సరిదిద్దాడు నోటికి చెయ్యి అడ్డుపెట్టుకుని ముఖ్యమంత్రి.

"రాష్ట్రనాయకులకు నేను కృతజ్ఞుడిని. నేనీ ప్రాంతంలో పర్యటిస్తూ, పరిశోధనలు చేసి తొందరతొందరగా రిపోర్టు ఇవ్వటానికి వీలుగా నా ఆప్తుడొకడు నాకు సాయపడతాడు. అతడు మీవాడే. లిమ్నాలజీలో మొన్నే డాక్టరేట్ పొందాడు. అతడిని వేదిక మీదకు రమ్మని ఆహ్వానిస్తున్నాను."

మామూలుగా వింటున్న అతడూ, అతడి వెనుక వరుసలో కూర్చున్న అతడి బాడీగార్డ్ రాబోట్, ఒకేసారి వులిక్కిపడ్డారు. కొన్నితలలు వెనక్కి తిరిగినయి.


అతడు లేచి వేదిక మీదకు వెళ్ళక తప్పలేదు.

చాలా మందికి ఇది తల మునకలయ్యేటంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అతడికి తెలుసు. లాబీల్లో పెద్ద చర్చనీయాంశం అవుతుందికూడా. అతడు వేదిక ఎక్కి కుర్చీలో కూర్చున్నాడు.

"నాకోసం విమానాశ్రయానికి వచ్చి అక్కణ్నించి సాదరంగా తీసుకొచ్చిన యీ యువకుడు నాతోపాటూ వుండి యీ వారం రోజులూ శ్రమిస్తాడు. యీ రిపోర్టు మేమిద్దరం కలిసి తయారు చేస్తాం. నాతోపాటూ అతడి పేరూ వుంటుంది.. లిమ్నాలజీలో డాక్టరేట్ పొందిన-"

"కాదూ..." అనే ఒక కేక వినపడింది. డాక్టర్ ఫాస్టస్ తన ఉపన్యాసం ఆపు చేశాడు. అకస్మాత్తుగా ఆ ఆడిటోరియంలో సూదిపడితే వినపడేంత నిశ్శబ్దం ఆవరించింది. అందరూ చప్పున వెనక్కి తిరిగిచూసారు.

అక్కడో యువకుడు నిలబడివున్నాడు. అతడి గెడ్డం పెరిగివుంది. జుట్టుకి సరి అయిన తైలసంస్కారంలేదు. వేదికవైపు తర్జని చూపిస్తూ "అతడికి లిమ్నా



లజీలో డాక్టరేట్ లేదు... నా థీసిస్ అది. నేను వ్రాసిన థీసిస్..." అంటూ ఇంకా అరుస్తున్నాడు.

అతడి మొహం ఎర్రగా మారింది.

రాబోట్ మెరుపుకన్నా వేగంగా కుర్చీల వరుసమధ్యనుంచి పరుగెత్తాడు. కన్ను మూసి తెరిచేటంతలో అతడి దగ్గరకు చేరుకుని చేతిని చాకులామార్చి మెడ వెనుగ్గా కొట్టాడు. ఆ యువకుడు ముందుకు కూలిపోయాడు. ఈ లోపులో పోలీసు కమీషనర్, మరో ఇద్దరు అతడిని చుట్టుముట్టారు. అది మంత్రులమీద హత్యాప్రయత్నం అనుకున్నారు వాళ్ళు. అతడు మాట్లాడింది వారికి అర్థంకాలేదు.

అర్థమయింది అతడొక్కడికే! స్థాణువులా నిలబడివున్నాడు అతడు. ఆ యువకుడిని పోలీస్‌వాన్‌వైపు తీసుకువెళ్తున్నారు. సభకొనసాగుతూంది. ఫాస్టస్ కూడా షాక్‌నుంచి తేరుకుని అతడిని తిరిగి ఆహ్వానించాడు.

అతడు కదల్లేదు. ఇంతలో వెనుకనుంచి ఒక కంఠం సన్నగా, అతడికి మాత్రమే వినపడింది. అప్పటివరకూ జరిగినదంతా గమనిస్తూన్నట్టు—

"ఈ విషయం నేను చూసుకుంటాను. అతడి నోటినుంచి పోలీసులకి ఒక్కమాట చేరదు, ఒకవేళ చేరినా పోలీసులు దాన్ని పట్టించుకోకుండా నేను చూసుకుంటాను. అన్నట్టు కంగ్రాచ్యులేషన్స్. నీ ప్రయత్నంలో అనుకున్నదానికన్నా చాలా దగ్గిరగా వచ్చావు. ఫాస్టస్ నిన్ను అప్పుడే శిష్యుడిని చేసుకున్నాడే. నాకు తెలుసు. నువ్వు దేన్ని అనుకున్నా సాధించితీరుతావని! పోతే వంకచెక్కా రామ్మూర్తి కాస్త మన ప్రయత్నానికి అడ్డుతగిలేటట్టు వున్నాడు జాగ్రత్త. అతడినోకంట కనిపెట్టి వుంచు. వెళ్ళు. వాళ్ళు నీకోసం చూస్తున్నారు."

కంఠం తగ్గించి తనతో మాట్లాడుతూన్న వ్యక్తివంక తల తిప్పిచూసాడు. పేపరు చాటుగా పెట్టుకుని మాట్లాడుతున్న ఆ వ్యక్తి-లోహియా

o o o o

అతడు తన జీవితంలో ఎప్పుడూ అంతకోపంగా, అసహనంగాలేడు. ఇంటర్‌కమ్‌లో "రాబోట్—" అని పిల్చాడు "...నాకు సింహం కావాలి. వెంటనే...అయిదు నిముషాల్లో."

"కానీ సింహం వేరే ఆపరేషన్‌లో ఉన్నాడు సర్. మీరు ఇచ్చిందే."

"ది హెల్ విత్ ఇట్. అతడు నాక్కావాలి. అంతే." విసురుగా పెట్టేసి, అటూ ఇటూ పచార్లుచేయసాగాడు. అంతలో అతడి దృష్టి వాణి ఇచ్చిన పేపర్లమీద పడింది. రివాల్వింగ్‌ఛైర్‌లో కూర్చుని ఆ పేపర్లని చేతిలోకి తీసుకుని చదవ సాగాడు.

డాక్టరేట్ సంపాదించటం ఎలా ?

రెండు పద్ధతులు

డాక్టరేట్ రెండు రకాలుగా ఇస్తారు.

మామూలు చదువుకి ఉన్నత స్థాయిలో ఒక విషయం మీద రిసెర్చ్ చేస్తే ఇచ్చేది.

—ఏదో ఒక రంగంలో బాగా కృషి చేస్తే గౌరవ పట్టాగా ఇస్తారు. వెండి తెర మీద ఆడ పిల్లల్తో గంతులేసే వారి నుంచీ, బాగా డప్పు వాయించే వాడివరకూ కాస్త పలుకుబడి ఉంటే ఎవరైనా దాన్ని పొందవచ్చు. మనకి కావాల్సింది టెక్నాలజీలో డాక్టరేట్ కాబట్టి ఈ పద్ధతి లాభంలేదు.

ఒక వ్యక్తి ఏ డిగ్రీలూ లేకపోయినా, ఒక అంశంలో విపరీతమైన నాలెడ్జితో ఉపన్యాసం ఇచ్చినప్పుడో, లేక వ్యాసంగా ప్రచురించినప్పుడో, అంతకు ముందు ఎవరూ కనుగొనని కొత్త విషయం అందులో ఉన్నట్లయితే మంచి అదర్శాలున్న డైనమిక్ వైస్ ఛాన్సలర్ దానిని చదివి, లేదా విని, It s a rare contribution to the particular subject *అని భావిస్తే—అప్పటి కప్పుడు అతడికి డాక్టరేట్ డిగ్రీ అనౌన్స్ చేయవచ్చు. ఏ చదువూ లేక పోయినా, సైన్సులోగానీ ఆర్ట్సులోగానీ అద్భుతమైన విద్యని ప్రదర్శిస్తే దానికి గుర్తింపు దొరకటం, అంత గొప్ప నిర్ణయాలు తీసుకునే వైస్ ఛాన్సలరు వుండటం మన దేశంలో అసాధ్యం. తమ పీకల మీదకి ఎక్కడొస్తుందో అని భయపడతారు. ఇకపోతే...*

ఒక పెద్ద పొలిటీషియన్ గానీ, మంత్రిగానీ అతడికి కావల్సిన వాళ్ళకి నాలుగు రోజుల్లో అర్జెంటుగా డాక్టరేట్ కావల్సివస్తే, వైస్ ఛాన్సలర్‌కి ఫోన్‌చేసి నాలుగు రోజుల్లో మా వాడికి డాక్టరేట్ డిగ్రీ కావాలోయ్ అని అడుగుతారు. వైస్ ఛాన్సలర్ తను చెప్పినట్టు వినే ఏ మాత్రం వ్యక్తిత్వం లేని ప్రొఫెసర్‌కి ఈ పని అప్పగిస్తాడు. ఆ ప్రొఫెసర్ మరీచేతకాని వాడయితే తన "వర్క్" ఏదైనా ఉంటే ఇవ్వటం, లేకపోతే తనే అప్పటికప్పుడు వ్రాయటం లాటివి చేస్తాడు. కొంచెం తెలివైనవాడయితే

1 తన దగ్గిర రిసెర్చ్ చేస్తున్న విద్యార్థికి ఉద్యోగం ఆశచూపించి, అతని థీసెస్ తీసుకుంటాడు. (ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాళ్ళు ఉద్యోగం దొరకనప్పుడు సంవత్సరాల తరబడి రిసెర్చ్ చేయడం కంటేకాస్త చేసిన దాన్ని అమ్ముకుని ఉద్యోగం చేయటానికి ఇష్టపడతారు.)

2 లేకపోతే అంతకంటే మంచి ప్రాజెక్టు ఇంకోదాన్ని ఇప్పిస్తానని చెప్పి అతడి వర్క్ తీసుకొని దానికి వేరే వాళ్ళ పేరు పెట్టడం,

3 ఒక రిసెర్చి స్టూడెంట్, గైడ్‌కి సమర్పించిన రిపోర్ట్‌లో నుంచి మంచి పాయింట్ కొట్టేసి, ఏ విషయమూ చెప్పక "ఇంకా వర్క్ చెయ్యి" అని ఆలస్యం చేయటం... ఆ పాయింట్ తనకి కావల్సిన వాళ్ళకి అందజెయ్యడం. అదేదో జర్నల్‌లో ప్రచురింపబడితే అసలు విద్యార్థిని "ఎందుకు కాపీ చేసావు" అని ఎదురు దబాయించడం (ఇలాటివి ప్రస్తుతం అసంఖ్యాకంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా సైన్సులో. విద్యార్థి రిసెర్చ్ చేసిన విషయాలకి తమ పేరు పెట్టుకుని బహుమతులు తీసుకునే ప్రొఫెసర్స్ కూడా వున్నారు.) ఈవిధంగా తయారు చేసిన థీసిస్‌నీ ఒక స్వదేశీయుడు, ఒక విదేశీయుడు పరిశీలించాలి రూల్ ప్రకారం. కానీ విదేశీ పరిశీలకుడి విషయంలో సరి అయిన ఏర్పాటు జరగని కారణంగా ఇక్కడి వాళ్ళనే రెండో ఎగ్జామినర్‌గా నియమిస్తున్నారు. ఒక తెలిసిన వాడు ఇంకో తెలిసిన వాడిని ఏర్పాటుచేస్తాడు. మొత్తం మీద ప్రొఫెసరే ఈ ఇద్దరు చెప్పినట్టు వినేవాళ్ళని నియమించే బాధ్యత తీసుకుంటాడు, కాబట్టి మనకేం వర్లేదు.

ఏదో ఒక యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ తీసుకోవటం పెద్ద కష్టం కాదు. [ఆ లైన్లో కావాలంటే] లేదా ఏదో ఒక బాబా గార్ని పట్టుకొని మనమే ఒక యూనివర్శిటీ స్థాపించుకోవచ్చు.

ఆ తరువాత పైచెప్పిన మూడు మార్గాల్లో థీసెస్ పూర్తి చేసి 'వైవా' ఏర్పాటు చేయాలి. పెద్ద అట్టహాసంగా ఒక సభలో ఈ డాక్టరేట్ తీసుకోవాలంటే కాన్వొకేషన్ ఏర్పాటు చేయాలి. ఉన్నట్టుండి ఒక యూనివర్శిటీ కాన్వొకేషన్ పది రోజుల్లో ఏర్పాటు చేయాలంటే కష్టమేకానీ డబ్బు సాధించలేనిది ఏముంది? దీనికన్నా ఏ యూనివర్శిటీలో, వచ్చే పదిరోజులలో కాన్వొ

తేషన్లు ఉన్నాయో చూసుకుని మః ప్రయత్నం అక్కడి నుంచి మొదలు పెడితే మంచిది. మొత్తం దీనికంతటికీ అయ్యే ఖర్చు అయిదారు లక్షలదాకా వుండచ్చు. ఇన్ఫ్లుయెన్సు ఉపయోగిస్తే ఈ ఖర్చు రెండు లక్షలదాకా తగ్గవచ్చు. పది రోజులలో డాక్టరేట్ సంపాదించాలి అంటే ఇవీ పద్ధతులు. బెస్టు ఆఫ్ లక్ - వాణి.

అతడు చదవటం పూర్తి చేసి కుర్చీ వెనక్కి వాలి, కళ్ళు మూసుకున్నాడు. అంతలో తలుపు చప్పుడయింది. జుట్టు దగ్గిర రంగు ఇంకా చెరగలేదు. తెల్లగా వుంది.

"పిలిచావుట?"

"అయిదు నిముషాల్లో రమ్మన్నాను పిలిచి పావుగంట అయింది."

"వెంటనే వచ్చానే"

"లేదు. రాబోట్‌ని కారణ మడిగావు. సభలో జరిగిన సంగతి చెప్పాడు. అసలేం జరిగిందో కనుక్కుని వస్తున్నావు. అందుకే ఆలస్యమైంది. అవునా"

"మైగాడ్. నీకు జ్ఞాన చక్షువులు గానీ ఉన్నాయా"

"నా ప్రశ్నకి సమాధానం అదికాదు సింహం"

"నరసింహం అని ఒకడున్నాడు. వాడు చేశాడు ఇదంతా."


"ఎవడు వాడు?"

....

ప్రొఫెసర్ నరసింహం! నల్లకోటు. పీలికలా వేలాడే టై. లూజు పాంటు-మొహం మీద వెకిలి నవ్వు, ఇవీ ఆభరణాలు.

పవిత్రమైన విశ్వ విద్యాలయంలో చేరగానే కుర్రవాడికి ఎమ్.సి, ఎమ్.ఏ ల గురించి బోధిస్తారు సీనియర్ స్టూడెంట్లు. ఎమ్.సీ. అంటే మన కాస్ట్. ఎమ్.ఎ. అంటే మన ఏరియా. అప్పటివరకూ స్వచ్ఛంగా వున్న రక్తంలోకి కులతత్వం, ప్రాంతీయ తత్వం ఇంజెక్టు చేయబడుతుంది. ఇదంతా కేవలం యూనియన్ ఎన్నికలకోసం! వెలిగిన అగ్గిపుల్ల దావానలంగా మారుతుంది. ఒకే కులం వాళ్ళందరూ ఏర్పాటు చేసుకున్న ఫంక్షన్లకి, పిక్నిక్‌లకీ ఆ కులం ప్రొఫెసర్లు హాజరవటం ఈ తుచ్ఛ రాజకీయాలకి క్లైమాక్సు.

చాలా చిన్న పరిష్కారం. డిబేటింగ్ పోటీ పెట్టి మనసులో భావాలు చక్కగా చెప్పగలిగేవాడిని విద్యార్థి నాయకులు చేస్తే....? న్యాయనిర్ణేతల మీద వత్తిడి ఎక్కువ వుంటుందనుకుంటే-బయట విద్యాలయాలనుంచి తెప్పిస్తే...? ఎమ్. ఏ.. ఎమ్ సి ల ప్రభావం సగం తగ్గిపోదా? మొదట్లో వ్యతిరేకత కనపడుతుంది, అయితే ఆ రెసిస్టెన్స్ ఎక్కువ కాలం వుండదు. కానీ నరసింహం లాటి వారే దీనికి వప్పుకోరు.



తమ కులం వాళ్ళకి రాంకు లివ్వటంలోనూ ఇంటికి కూరగాయలు మోసేవాళ్ళకి డాక్టరేట్ లివ్వటంలోనూ నరసింహం తరువాతే ఎవరైనా చెప్పుకోవాలి.

వెతికి వెతికి, సింహం అతడిని పట్టుకున్నాడు. తమ కోరిక చెప్పేసరికి నరసింహానికి మొదట మతిపోయింది. అది తిరిగి సర్దుకోవడానికి ఒకరోజు పట్టింది. పడుతుందని తెలిసి మరుసటి రోజు మళ్ళీ కలుసుకున్నాడు. రెండు లక్షలు తక్కువ సొమ్ముకాదు. ఇదిగాక మిగతా ఇద్దరు ఎగ్జామినర్లకీ, 'వైవా' ఏర్పాటుచేయటానికీ మరో లక్ష.

వీళ్ళు పట్టుకున్న కుర్రవాడిపేరు శేఖర్. అమితమయిన తెలివితేటలున్నవాడు. సంవత్సరానికి రెండు థీసెస్‌లు వ్రాయగలిగే మెదడున్నవాడు. కాలేకడుపున్నవాడు. తిండి దినదిన గండమయినవాడు. అతడూ మొదట్లో వప్పుకోలేదు. కానీ ఆకలి నిజాయితీని జయించింది. అతడికో లక్ష. రిసెర్చి అయ్యాక కూడా అంత సంపాదించటానికి ఒక జీవిత కాలం సరిపోదనే వాస్తవం ఎదురుగా కనపడుతూంది. అదీగాక, అంతకన్నా మంచి సబ్జెక్టులో ఆర్నెల్లు తిరిగేసరికల్లా మరో డాక్టరేట్ ఇప్పిస్తానన్న నరసింహం వాగ్దానం! చివరికి శేఖరం వప్పుకొన్నాడు. మొత్తానికి పది లక్షల ఖర్చుతో పదిరోజుల్లో డాక్టరేట్ వచ్చింది.

కానీ ఇక్కడే ఒక మోసం జరిగింది.

నరసింహాన్ని అయిదు సంవత్సరాలక్రితం ఒక స్టూడెంట్ ఇలాగే మోసం చేశాడు. ఆయనగారికి ఒక స్కూటర్ బహుమతిగా ఇవ్వటంతో అతడికి డాక్టరేట్ వచ్చి, ఉద్యోగం కూడా దొరికింది. ఆర్నెల్లయ్యాక క్షేమం కనుక్కోవటం కోసం ఇంటి కొచ్చి, ఏదోపని ఉన్నట్టు స్కూటర్ అడిగి తీసుకుని అదే పోత పోయాడు. టాక్సులు కట్టటం కోసం కక్కుర్తిపడి "సి" బుక్కు అడగటం నిర్లక్ష్యం చేసిన

నరసింహం లోలోపల ఉడికిపోయినా పైకి మాత్రం తేలుకుట్టిన దొంగలా ఊరు కుండి పోవలసి వచ్చింది. అయినా ఇది యూనివర్సిటీ అంతా పాకింది. అది వేరే సంగతి.

ఇప్పుడు తనూ అలా ఎందుకు చెయ్యకూడదనుకున్నాడు నరసింహం. శేఖరం దగ్గిర రిపోర్టు తీసుకుని చివరికొచ్చేసరికి అతా ఎగ్గొట్టాడు. ఏమీ చేయలేని ఆ కుర్ర వాడు సభలో గొడవచేసి పోలీసులతో అరెస్టు కాబడ్డాడు.

అది జరిగిన సంగతి.

....

"నువ్వు వెంటనే రమ్మని పిలవగానే అనుమానం వచ్చింది. ఇంతలో సభలో జరిగిన గొడవ సంగతి తెలిసింది. వెంటనే తెరవెనుక విషయం పూర్తిగా తెలుసుకుని రావటంతో ఆలస్యమైంది" చెప్పటం పూర్తిచేసి అన్నాడు సింహం.

అతడు వెంటనే మాట్లాడలేదు. చేతిలో పేపర్ వెయిట్ తిప్పుతూ ఉండిపోయాడు. అతడి మొహంలో కఠినత్వం చూసి సింహానికే భయం వేసింది. ఇంతకన్నా పెద్ద పెద్ద విషయాల్లో మోసం జరిగినపుడు కూడా అతడు ఇంతగా కదిలిపోలేదు.

"ఈ వ్యవహారంలో మనం మొత్తం ఎంత ఖర్చు పెట్టాము సింహం?"

"ఏడున్నర లక్షలు"

"అదంతా నరసింహం దగ్గిర వసూలు చేసి సగం శేఖరానికివ్వు. ఆ ముసలి ప్రొఫెసరికి సరదాగా చిన్న శిక్ష కూడా వేస్తే సంతోషిస్తాను". తాపీగా అన్నాడు. అర్థమైనట్టు "నేను వెళ్ళొస్తాను" అంటూ సింహం లేచాడు.

''మంచిది.''

సింహం వెళ్ళిపోయాడు.

అతడలాగే చాలా సేపు కూర్చుండిపోయాడు. చీకటి అతడి మొహం మీద మసగ్గా పడుతూంది. టేబిల్ మీద కాగితాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు.

"కాగితాన్ని సరస్వతి అంటారు. అమ్మా! సరస్వతీ!! ఒకప్పుడు చదువు కోనందుకు నేను సిగ్గుపడే వాడిని. ఇప్పుడు చదువులేనందుకు గర్వపడుతున్నాను! ఒకప్పుడు రోడ్డుపక్కన నిలబడి, రకరకాల రంగురంగుల సంచులు భుజాన వేసుకుని స్కూళ్ళకి వెళ్ళే పిల్లల్ని కళ్ళప్పగించి చూసేవాడిని. సింహం అన్నట్టు నాలో ఎక్కడో ఏమూలో ఒక సాడిస్టు దాక్కొని వుండివుంటే-ఇదిగో ఇప్పుడు ఈ చదువుకున్న వాళ్ళని చూసి వాడుకూడా సిగ్గుపడుతున్నాడు. నరసింహంలాటి వాళ్ళు చెప్పే ఈ చదువూ-ఈ యూనివర్సిటీలు ఇచ్చే ఈ డాక్టరేట్లూ నాకక్కర్లేదు. ఎన్నాళ్ళనుంచో నా మనసులో వున్న కోర్కె ఈనాడు పూర్తిగా నెరవేరింది. నన్ను క్షమించు."

ఏడు లక్షలా పాతికవేలు ఖర్చుపెట్టి కేవలం అహాన్ని సంతృప్తిపరుచుకోవటం

కోసం సంపాదించిన డాక్టరేట్ కాగితం సిగరెట్ లైటర్ నీలి వెలుతురులో ఎర్రగా మండి, తెల్లగా బూడిదయింది.

....

(ఇది జరిగిన పదిరోజులకి నరసింహాన్ని బయట చెట్టుకి నగ్నంగా కట్టేసి దొంగలు ఇల్లు దోచుకుపోయారు. యూనివర్సిటీ కాంపస్‌లో ఊరిచివర ఇల్లు. ప్రొద్దున్నే రన్నింగ్‌కి వెళ్ళిన విద్యార్థులు కట్టువిప్పారు. అది అక్కడితో ఆగలేదు. మూడు రోజుల తరువాత బ్రోతల్ హవుస్‌లో అతడిని అరెస్ట్ చేసారు, ఇల్లు దోచుకోబడి మూడురోజులు కాకముందే బ్రోతల్ హవుస్‌కి వెళ్ళిన అతడిని చూసి అందరూ నవ్వుకోసాగారు. అతడు నెత్తీ నోరూ కొట్టుకుని నిజం చెపుతానన్నా వినే ఓపిక ఎవరికుంది. ఇది ఇక్కడకూడా ఆగలేదు. ఒకరాత్రి యూనివర్సిటీ రికార్డులు తగలబెట్టే ప్రయత్నం చేస్తుండే వాచ్‌మెన్ పట్టుకున్నాడు. మెంటల్ హాస్పిటల్ సూపరింటెండెంటు పరీక్షచేసి అతడికి మతి భ్రమించినట్టు సర్టిఫై చేసాడు. ఉద్యోగం పోయింది...సింహం దృష్టిలో చిన్న శిక్ష అంటే అంతే మరి.)

5

ఫంక్షన్ అయిపోయాక ప్రభుత్వ కార్లో ఫాస్టస్ హోటల్‌లో దింపబడ్డాడు.

అతడు తన రూమ్ తలుపు తీసి వుండటం గమనించి విస్మయంతో లోపలికి వెళ్ళాడు.

"రండి మిత్రమా రండి. మీ కోసమే చూస్తున్నాను" అంటూ ఆహ్వానించాడు. అవి తన గదే అయినట్టూ, వచ్చిన వాడు గెస్టు అయినట్టూ.

"....లోపల్నుంచి నెపోలియన్ బ్రాందీ వాసన ఎదుటి రూమ్‌లోకి దూసుకొస్తుంటే ఆగలేక పోయాను. నా రూమే అనుకుని ఈ గది తాళాలు ఇచ్చారు రిసెప్షన్‌లో. మీరేమీ కంగారు పడలేదు కదా."

"లేదు" అన్నాడు ఫాస్టస్ "నిజానికి సంతోషంగా వుంది కూడా."

ఇద్దరూ చెరో రెండు పెగ్గులూ పూర్తి చేసేసరికి పన్నెండయింది. మూడో పెగ్ పోస్తూ ఉండగా ఫోన్ మ్రోగింది.

"నిశ్చయంగా మా ఆవిడే. నేను లేనని చెప్పండి."

ఫాస్టస్ రిసీవర్ ఎత్తాడు.

"ఆయన అక్కడ ఉన్నారా!"

అతడు వెంటనే అబద్ధం చెప్పలేకపోయాడు.

"ఒకసారి ఫోన్ ఆయన కిస్తారా" అట్నుంచి అభ్యర్థనగా వినిపించింది. రిసీవర్ అందించాడు. ఆమె అట్నుంచి ఏం చివాట్లు పెట్టిందోగానీ అతడు లేచి నిలబడి, తూలటోయి నిలదొక్కుకుని "నేను సాయంత్రం చెప్పింది నిజమే" అన్నాడు

"ఏమిటి"

"తను సృష్టించిన మనిషి తనకన్నా ఆనందంగా ఉండటం చూసి సహించలేక భగవంతుడు స్త్రీని సృష్టించాడు వెళ్ళొస్తాను"

"ఈ బ్రాందీ పట్టుకెళ్ళండి."

వద్దన్లేదు అతడు "థాంక్స్" అని పట్టుకెళ్ళాడు. తన గ్లాసు పూర్తిచేసి పది నిము షాల్లో ఫాస్టస్ పడుకోబోతూంటే తలుపు చప్పుడయింది.

"కమిన్" అన్నాడు.

తలుపు కొద్దిగా తెరుచుకుంది. "క్షమించాలి మా ఆయన తన కోటు ఇక్కడ మర్చిపోయారు"

"తీసుకు వెళ్ళండి"

ఆమె లోపలికి వచ్చి కోటు తీసుకుంటూ "ఆయన ప్రవర్తనకి నేను సిగ్గు పడుతున్నాను. భారతీయులపట్ల మీకు చాలా తేలిక అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు" అంది.

"అటువంటిదేమీలేదు. మా దేశంలో తాగటం సర్వసామాన్యం."

"కానీ ఎదుటివారి గదిలోకి చొరబడి తాగటం సంస్కారం కాదు డాక్టర్ ఫాస్టస్!" ఆమె నెమ్మదిగా అంది. బెడ్ లైట్ నీలి వెలుతురు ఆమె ఆరోగ్యమయిన చెంపమీద అందంతో విషాదం మిళితమైనట్టు జీరాడుతూంది. "ఆయన ఎంత చెప్పినా విని పించుకోరు. తాగుడు, తాగుడు, తాగుడు. అంతే!" ఏడుపు బలవంతంగా ఆపుకున్న ధ్వని.

ఫాస్టస్ అనునయిస్తున్నట్టు "ఇప్పుడేమయిందనీ" అన్నాడు.

దాంతో ఆమె బరస్ట్ అయి "మీరు మాగురించి ఏమనుకుంటారు డాక్టర్!-ఇంత డబ్బుండీ కక్కుర్తి పడవలసిన అవసరం ఆయనకేముంది." అంది ఏడుస్తూ.

అతడు కదిలిపోయాడు. "నిజం చెప్పమంటారా?" అన్నాడు. "-నాకు భారతీయ స్త్రీలపట్ల గౌరవం వుండేది. మిమ్మల్ని చూసేక రెట్టింపయింది. ఇంత సహనంతో, ఇంత ఓర్పుతో మా దేశంలో స్త్రీ భర్తని చూసుకోదు. భర్త బలహీనతల్ని క్షమించదు. విడిపోతుంది."

"అయ్యో! ఇది సహనమా. కాదండీ. ఇది దౌర్భాగ్యం. చేతకానితనం. పాశ్చాత్య దేశపు స్త్రీలలో వున్న తెగింపు లేనందుకు మేమెంత బాధపడతామో మీకు తెలీదు. ఇదంతా ముసుగు. ఆత్మవంచన ముసుగు అంతే. మొగుడుండీ సుఖంలేక-డబ్బుండీ శాంతిలేక-" అంటూ దుఃఖంతో పూర్తి చేయలేకపోయింది. ఆమె చేతిలోంచి, కుర్చీమీదకు కోటు జారిపోయింది. పైట జారిందికూడా చూసుకోకుండా ఆమె ఆపుకోలేని దుఃఖంతో మొహం కప్పుకుంది. మసక వెలుతుర్లో కంఠం క్రిందినుంచి నీడ సన్నటి గీతలా క్రిందికి జారుతూంది. అతడు దగ్గిరగా వెళ్ళి అనునయిస్తున్నట్టు "ప్లీజ్..." అన్నాడు. ఆమాత్రం ఓదార్పుకోసం ఒక జీవిత కాలంనుంచీ తపిస్తున్నట్టు ఆమె చేతుల్ని తన చేతిలోకి తీసుకుంది. ఒక సన్నటి

పరిమళం ఆమె అతడి సామీప్యంనుంచి వస్తోంది. అతడికి ఆమె శరీరం తగుల్తోంది. వాళ్ళు అలా ఎంత సేపు వున్నారో తెలీదు. అకస్మాత్తుగా గది తలుపు తెరుచుకుంది. తాగుడువల్ల ఎర్రబడ్డ కళ్ళతో అతడు గుమ్మం మధ్యలో నిలబడి వున్నాడు అతడి చేతిలో పిస్టల్ వణుకుతూంది.

"రాక్షసీ! నాకు తెలుసే. నేను తాగి పడిపోయానని నిశ్చయించుకున్నాక నువ్విలా తిరుగుతావని! ఈ రోజు నిన్నిక వదిలిపెట్టను" అంటూ ముందుకడుగేసేడు.

అప్పటివరకూ శిలలా నిలబడి వున్న ఫాస్టస్ చప్పున కదిలి "ఏమిటిది మీకు మతి పోయిందా" అనుకుంటూ దగ్గరకి వెళ్ళాడు.

"ముందుకు రాకండి మిమ్మల్నీ చంపవలసి వస్తుంది"

ఫాస్టస్ ఆ హెచ్చరికని వినిపించుకోకుండా మరింత ముందుకు వెళ్ళి అతడిని పట్టుకుని, పిస్టల్ లాక్కోవటానికి ప్రయత్నించాడు. ఇద్దరూ కొన్నిక్షణాలపాటు గింజుకున్నారు. ఇద్దరిమధ్యా నలిగిన పిస్టల్ పేలిన ధ్వనిలో, ఆమె కెవ్వున అరిచిన అరుపు కలిసిపోయింది.

పిస్టల్ చేతుల్లోంచి జారి క్రిందపడి పోయింది.

దానితో పాటూ గుండెల్లోంచి జారిన రక్తం చుక్క కూడా.

(ఇంకా వుంది.)

రాక్షసుడులో దొర్లిన తప్పు

పోటీ ప్రకటనలోనే దారుణమైన తప్పు దొర్లింది

ఆఖరి తేదీ చెప్పటం మర్చిపోయాం

అది 25-5-84


క్విక్ ...రష్ అప్ ప్లీజ్...

యర్రంశెట్టి శాయి హ్యూమరాలజీ-17

మళ్ళీ ఆదివారం మళ్ళీ మీటింగూ తయారు!

కాలనీ రోడ్ కోసం నిరాహార దీక్ష చేయించి దారుణంగా పరువు పోగొట్టుకున్నాక శాయిరామ్ తన పదవికి రిజైన్ చేస్తానని కూర్చున్నాడుగానీ కాలనీవాళ్ళందరూ వద్దని ప్రతిమాలారు. ఎందుకంటే స్వంత పనులన్నీ మానుకుని కాలనీకోసం నానా చావూ, చచ్చే చాకిరి చేయడానికి ఇంకెవరూ సిద్ధంగా లేరు.

“పోనీ రిలీఫ్‌కోసం కొద్దిరోజులు రాజకీయాలొదిలేసి—“కళాపోషణ” చేస్తే ఎలా ఉంటుంది?” అని అడిగాడు గోపాత్రావ్. అందరూ ఒక్కసారిగా “అవునవును! కొన్ని రోజులు కళామతల్లి! సేవ చేద్దాం!” అన్నారు ముక్త కంఠంతో. “అయితే మరింక ఆలస్యందేనికి! కల్చ



దృశ్యనరకం

రల్ సెక్రటరీని పిలవండి!" అన్నాడు. జనార్దన్.

అప్పటికప్పుడే పార్వతికి కబురెళ్ళిపోయింది.

ఆవిడ ఎంతో మనసుపడి కల్చరల్ సెక్రటరీ పోస్టు తీసుకుందిగానీ, కాలనీలో సర్క్యులేషన్ లైబ్రరీ నడపడం తప్ప తన ప్రతిభచూపడానికి ఇంకేవిధమయిన అవకాశమూ దొరకడం లేదు. ఆనందంగా కొత్త చీర కట్టుకుని ముస్తాబయి హడావుడిగా వచ్చేసింది. రావటంతోనే "మైక్ పట్టుకుని" ఇప్పటికయినా మన కాలనీవాళ్లు తమ దృష్టిని "కళ" వేపు మళ్ళించడం నాకెంతో ఆనందంగా ఉంది. ముందస్తుగా ఏ కార్యక్రమం చేపడ్తామంటారో సెలవిస్తే నేను వెంటనే ఆ కార్యక్రమంలోకి దూకేస్తాను. కళకు సంబంధించిన ఏ పనులయినా సరే కాలేజిలో చదివే రోజుల్నుంచీ అవలీలగా చేసేయడం నాకు బాగా కొట్టిన పిండి! ఎందుకంటే హైస్కూల్లో చదివేప్పుడే నేను కల్చరల్ సెక్రటరీగా ఎన్నికయి "చుక్కల్లో చంద్రుడు" అని బాలే కంపోజ్ చేసి ప్రదర్శించాను. ఆ ప్రోగ్రాం చూసి అప్పటిగవర్నర్‌గారుఎంతో ముగ్ధులయి"



...జనమంతా పారిపోవడానికి సన్నాహాలు ప్రారంభించారు.

ఆవిడ వాగ్ధాటికి గోపాల్రావ్ భయపడ్డాడు.

"చూడమ్మా! ఇదంతా ఇంతకు ముందు మీటింగ్‌లో చెప్పారోసారి!" అన్నాడు అడ్డు పడుతూ.

"చెప్పానా?" ఆశ్చర్యంగా అడిగిందావిడ.

"అవును!"

"ఎప్పుడు?"

"ఆరునెలల క్రితం మీటింగ్‌లో."

"నాకు చెప్పినట్లు గుర్తు లేదే?" అందావిడ ఆలోచిస్తూ.

"ఫరవాలేదు! మాకూ, మనకాలనీ వాళ్ళకూ గుర్తుంది" అన్నాడతను. "అవునవును! గుర్తుంది!" అంటూ అరిచారు కొంతమంది.

"సరే" అందామె నిరాశతో ఆపటానికి ఒప్పుకుంటూ.

"శ్రీకృష్ణరాయబారం డ్రామా వేయిద్దాం." అన్నారు ఆచార్యులుగారు లేచి నిలబడి.

మరుక్షణంలో "కూర్చో! కూర్చో!" అంటూ మిగతా వాళ్ళు అతనిని బలవంతంగా కూర్చో బెట్టేశారు.

"రాజ్యలక్ష్మి డాన్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయిద్దాం!" అంది సరస్వతి. ఆవిడ రాజ్యలక్ష్మి ఫాన్!

"మన దగ్గర అంత డబ్బు లేదు!" అన్నాడు జనార్ధన్.

"నన్నడిగితే మన కాలనీ వాళ్ళతో ఓ మాంచి డ్రామా వేయిస్తే బావుంటుంది!" అన్నాడు రంగారెడ్డి తన సెక్రటరీ హోదాలో.

ఈ ఆలోచన చాలామందికి నచ్చినట్లుంది. ఎవ్వరూ వ్యతిరేకంగా మాట్లాడలేదు.

"నేను అది వరకు నాటకాలేశాను గనుక నేనే హీరోగా వేస్తాను-" అన్నాడు శ్రీహరి.

"నేనూ వేశాను!" అన్నాడు యాదగిరి.

"డ్రామా అంటే మళ్ళీ షుమారు వెయ్యి రూపాయలు ఖర్చవుతుంది. కనుక అది కూడా సాధ్యం కాదు!" అన్నాడు జనార్ధన్.

"అదీగాక మన కాలనీలో ప్రతిభగం ఇటీనటులు ఇంచుమించుగాలేరనేచెప్పాలి మొదటి సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలకు మనాళ్ళు వేసిన 'డ్రామా' షాక్ నుంచే మనం ఇంత వరకూ కోలుకోలేదు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ఇప్పుడు మరో 'నాటకం' అంటే భరించగల స్థితిలో మనాళ్ళు లేరు.! నిరాయుధులైన అమాయక కాలనీవాసుల మీద అలాంటి ఘాతుకం తలపెట్టడం పాపం కూడా!" అన్నాడు గోపాల్రావ్ దుఃఖం దిగమింగుతూ.


"అయితే ఓ పని చేద్దాం!" అన్నాడు రెడ్డి కొత్త అయిడియా అర్జంటుగా తెచ్చుకుని.

"ఏమిటది?"

"ఈసారి డ్రామా రేడియోలో వేస్తే సరిపోతుంది. పనికిరాని చెత్తంతా అందులోనే కదా వచ్చేది!" అన్నాడు రెడ్డి.

"కాదు! ఇలాంటి డ్రామాలను టి.వీ.యే ఎక్కువ ఆదరిస్తుంది." అన్నాడు రేడియో అభిమాని రామచంద్రం.

"కాదు రేడియోకే బావుంటుంది."



అన్నాడు రెడ్డి

"కాదు టి.వి. కే సరిపోతుంది.!" ఇద్దరూ లేచి నిలబడి చొక్కాలు పట్టుకోడానికి రడీ అయారు.

ఈలోగా అక్కడున్న వాళ్ళంతరా రెండింట్లో ఏది నికృష్టమైనదా అన్న విషయం మీద రెండు గ్రూపులుగా విడిపోయి వాదించుకోవటం మొదలుపెట్టారు.

ఈ పరిస్థితిలో రెడ్డి మళ్ళీ ఓ అయిడియా ఇచ్చాడు.

"సోదరులారా! మనది డెమొక్రసీ అని పుస్తకాల్లో, పేపర్లో రాస్తున్నారు కాబట్టి ఈ విషయం మీద ఓటింగు పెడదాం! మెజారిటీని బట్టి ఫాలో అవచ్చు."

అప్పటికప్పుడే చేతులు ఎత్తే ఎలక్షన్ జరిగింది.

రెండింట్లోనూ టి. వి.యే నికృష్టం అన్న వర్గమే గెలిచింది. వాళ్ళవాదనేమిటంటే రేడియోలో అయితే అర్థమైన చెత్తా వింటాంగానీ, టి.వి. లో అయితే చెత్తను వినడమే కాకుండా చూడడం కూడా చేయాలి కాబట్టి—ఇదే ఘోరమైనదని! దాంతో మా కాలనీ తరఫున డ్రామా ఒకటి టి.వి. లో ఇవ్వాలన్న తీర్మానం నెగ్గింది. డ్రామాలో నటించదల్చుకున్నవారు తమ పేర్లు శాయిరామ్‌కి ఇవ్వవలసిందిగానూ, స్క్రిప్ట్‌రాయదల్చుకున్నవారు తమ పేర్లు—నాకు ఇవ్వవలసిందిగానూ మనవి చేశాక మీటింగ్ ముగిసింది.

నేను ఇంటికి చేరుకునేసరికి ఇంటిదగ్గర తిరుమలాదేవి కూర్చుని ఉంది.

"నేనూ టి.వి. డ్రామాలో వేస్తానన్నయ్యగారూ! రికమెండ్ చేయండి!" ఉల్సాహంగా అడిగిందామె.

"మీరింతకుముందెప్పుడయినా డ్రామాలు వేశారా?"

"లేదు!"

"పోనీ ఎక్కువ నాటకాలు, నాటికలూ చూడటం—"

"అబ్బే! అదేమీ లేదండీ!"

"మరి యాక్షనూ రాక ఫోటోజెనిక్ ఫేసూ లేక, పర్సనాలిటీ బావుండక- ఇంకెలా వేస్తారు టి.వి డ్రామాలో?"

"అందుకేనండీ టి.వి. లో వేయాలని ఉబలాటం! అవన్నీ ఉంటే సినిమాల్లోకే వెళ్ళేదాన్నికదా!"

"అవునండీ! టి. వి. డ్రామాలో వేయటానికి తిరుపులదేవిగారు శుభ్రంగా సరిపోతారు!" అంది మా ఆవిడ కూడా రికమెండ్ చేస్తూ.

గత్యంతరంలేక వప్పుకున్నాను.

కాసేపటి తర్వాత మా కాలనీ రచయిత చంద్రకాంత్ ఛటోపాధ్యాయ ఫైలు తీసుకొచ్చేశాడు. నిజానికి అతనిపేరు రామసుబ్బయ్యకానీ-ఆ పేరుతో కథలు రాస్తే ఎవరూ వేయరని చంద్రకాంత్ ఛటోపాధ్యాయగా మార్చేసుకున్నాడు. మార్చుకుని ఆరేళ్ళయినా అతనికథలు ఎక్కడా ప్రచురణ కాలేదనుకోండి! అదివేరే సంగతి.

"నేను పరిషత్తు పోటీలకని ఓ నాటకం రాశాను. సరే పోనీలేకదా-మన కాలనీ వాళ్ళు రిక్వెస్ట్ చేశారని-మీ కిస్తున్నాను ఈ స్క్రిప్ట్!" అంటూ ఫైల్ నాకిచ్చాడతను.

"సరే! రాత్రిక చదువుతాను!" అన్నాను.

"చదవండి! చాలా బావుంటుంది. హీరో ఒంటరివాడన్నమాట-ఒకేఒక్క స్నేహితుడు! అంతే - ఇంకెవ్వరూ ఉండరు. తెర లేచేసరికి హీరో పచార్లుచేస్తూంటాడు ఆందోళనగా. అప్పుడే ఫోన్ మోగుతుంది.

"హలో రామకృష్ణా హియర్!"

"..............."

"ఓహో, లతగారా! నమస్కారం!"

"...................."

"ఏమిటీ-మీ ఇంటికి రావాలా? వద్దు లతా వద్దు! ఇప్పుడిప్పుడే నేను గతించిన గాఢాంధకార క్రూర తిమిరాగ్నినుంచీ కోలుకుంటున్నాను-మళ్ళీ నన్ను ఆ ప్రచండభ్రాం..." ఇంక నేను తట్టుకోలేక అతని ప్రవాహానికి అడ్డుపడ్డాను.

"చూడండి రామసుబ్బయ్యగారూ..."

"నా పేరు చంద్రకాంత్ ఛటోపాధ్యాయ-"

"ఆ! అదే! చూడండి చంద్రకాంత్ ఛటోపాధ్యాయగారూ! మీరెలాగూ నాటకం నాకిచ్చారుకదా! రాత్రికి నేనెలాగూ చదువుతాను! ఇంక ఇప్పుడు చెప్పటం ఎందుకు?"

"అఫ్‌కోర్స్ నిజమేలెండి! ఇప్పుడు చెప్పటం అనవసరం!"

"అవును! చాలా అనవసరం!"


"వస్తానండీ!" లేచి రెండడుగులు వేసి ఆగిపోయాడతను. "ఈ నాటకంలో హీరోగా తెండోసిన్లో చాలా ఇమోషనల్‌గా నటిస్తేగానీ సీన్ పండదండీ! హీరోగా ఎవర్ని వేసుకుంటున్నారు?"

"ఇంకెవర్నీ సెలక్టు చేయలేదు!"

"పోనీ నేనే వేసేస్తాను-నాకు యాక్షన్ రాదనుకోండి! కానీ టి.వి డ్రామాయే కదా! ఎలాచేసినా సరిపోతుంది."

"సరేలెండి! ఇంకెవ్వరూ దొరక్కపోతే-చూద్దాం!"

"థాంక్యూ! మరేంలేదు! సీన్ చెడకూడ



దని–నేనే వేస్తానన్నాను. ఎందుకంటే హీరో తన స్నేహితుడినే నిందించే సీన్ అన్నమాట అది. స్టార్టింగ్‌లోనే హీరో కోపంగా స్టేజిమీదకొస్తాడు. అతని ఫ్రెండ్ సోఫాలో కూర్చుని ఉంటాడు.

"నువ్వా! నువ్వెందుకు వచ్చావ్ మళ్ళీ?"

"అదేమిట్రా అలా అంటావ్! మనం ప్రాణస్నేహితులమన్న విషయం మర్చిపోయావా?"

"హు! ప్రాణస్నేహితుడు! ఎవడ్రా ప్రాణస్నేహితుడు? గతించిన గాఢాంధకార క్రూర తిమిరాగ్నినుంచి కోలుకోలేక హాలాహలం మింగుతున్నప్పుడు ఏమయ్యాడ్రా ఈ ప్రాణస్నేహితుడు. ప్రాణంకంటె మిన్నగా ప్రేమించిన పవిత్రప్రేమికురాలిని నానుంచి కఠిన శిలాప్రాంగణ హృదయుడవయి విడదీసినప్పుడు ఏమయిందిరా ఈ ప్రాణస్నేహం?"

"రాజూ! నీ హృదయంలో చెలరేగిన కారుచిచ్చు ధూమం నుండి తేరుకోలేక కన్నులు విచ్చుకుని కూడా నిజానిజాలను గమనించలేక - నన్ను -నిష్కల్మష హృదయుడయిన నన్ను -నిందిస్తున్నావ్! కానీ ఈ ధూమబంధితమయిన నీ వీక్షణ కిరణాలు చుట్టూ ఉన్న కాలుష్యాన్ని తొలగించుమని ప్రసరించిన రోజు నా విలువ మన పవిత్రబంధ బాంధవ్యం—"


ఈసారి నేను కొంచెం గట్టిగా అరవాల్సి వచ్చింది.

"నాటకం నేను చదువుతానన్నా కదా! మీరు మళ్ళీ మళ్ళీ వినిపించ వద్దంటే వినరేం?"

"ఓ! అయామ్ సారీ! రేపొద్దున్న అయిదింటికి వస్తాను. అన్నట్లు డైలాగులు టి. వి. స్టాండర్డ్‌కి తగ్గట్టుగా ఉన్నాయ్

కదూ!" అనేసి వెళ్ళిపోయాడతను.
అతను వెళ్ళగానే రాజేశ్వరి వచ్చేసింది, కాచుకుని కూర్చున్నట్లు.
"ఏమిటి మీరూ డ్రామాలో వేస్తారా?" అడిగానామెని.
"ఛీ! నేనెందుకేస్తాను! నాటకం రాశాను! అది పనికొస్తుందేమోనని..."
"నాటకం ఆడాళ్ళు రాయటమా?"
"ఏం టి. వి.కి కూడా రాయకూడదా మేము? ఇది చదవండి ముందు. నాటకం మొదలయేసరికి అంతా కటిక చీకటిగా ఉంటుందన్నమాట! ఆ చీకట్లో హఠాత్తుగా భయంకరమైన కేక వినబడుతుంది. దాని వెనకే ఎవరో పరిగెడుతున్న అడుగుల చప్పుడు. ఫ్లాష్! లైట్ వెలుగుతుంది. స్టేజిమధ్యలో ఓఅమ్మాయి రక్తపు మడుగులో పడి ఉంటుంది. ఫ్లాష్ లైట్లారిపోతాయి.
ఫ్లాష్! ....
ఈ కేసు ఇక ముదిరిపోతోందని నేను అడ్డుపడ్డాను.
"చూడమ్మా రాత్రికి నేను చదివేస్తాను- స్క్రిప్ట్ ఇటిచ్చి వెళ్ళు ఇప్పుడు టైమ్‌లేదు"
"మీరు చదవక్కర్లేదండీ! టి.వి.కేగదా ఎలా ఉంటేనేం?"
"సరేనమ్మా! ఎలాఉన్నా ఫర్లేదు గానీ అసలెలా ఉందో మరి తెలియాలిగదా"
"అందుకే నేచెప్తూ వుంటే మళ్ళీ చదువుతూ రేం?
"నేనే చదివి తెలుసుకునే మార్గం కూడా ఒకటుంది కదా! అదే నాకిష్టం అసలు!"
"సరే! అయితే చదవండి మరి!" అంటూ స్క్రిప్ట్ నాకిచ్చి వెళ్ళిపోయింది. నేను భోజనానికి కూర్చోబోతుండగా రామనాథం గారొచ్చారు.

"రండి సార్! కూర్చోండి! రిటైరయిపోయారు కదా! పెన్షన్ అదీ దొరుకుతోందా?"
"ఇంకా లేదండీ! అదే ఇబ్బందిగా ఉంది. అన్నట్లు టి. వి. కేదో డ్రామా కావాలిటగదా! రాత్రంతా కూర్చుని ఒకటి రాశాను. పనికొస్తుందేమో చూడు" అన్నారాయన సంచీలోనుంచి ఓ కాగితాల కట్ట నాకిస్తూ.
''అరె! ఇదేమిటి? మీరు రచయితా?"
''రచయితా కాదు-పల్లకామా కాదులే!"
"ఇంతకు ముందేమయినా రాశారా?"
"రాయలేదు-చదవలేదు-అయినా టి.వి. డ్రామా రాయటానికి అవన్నీ ఎందుకు బాబూ! అందులో వచ్చేవి నేను చూడటం లేదా ఏమిటి?"
"సరే-సరే! రాత్రికి చదువుతానులెండి" అన్నాను.
''కథేంటంటే ఓ ముసలాయన పెన్షన్ కోసం ఆఫీస్ చుట్టూ తిరుగుతూంటాడు. ఓ రోజు బస్సెక్కే కూడా డబ్బుల్లేక నడుస్తూ వెళ్ళి-"
"చాలు చాల్లెండి! నేను చదువుతాగా ఎలాగూ-మళ్ళీ మీరుచెప్పటం ఎందుకు"
"సరే-వస్తా అలాగయితే'' అంటూ లేచి వెళ్ళిపోయారాయన.
రాత్రి నేనూ, రెడ్డి, సాయిరామ్ జనార్దన్, పార్వతి కూర్చుని మూడు నాటకాలూ చదివేశాము. చాలాసేపు తర్జన భర్జనలు జరిగాయ్. ఏ స్క్రిప్ట్ బెస్ట్రది అనేది తెలీటం లేదు. ఒక్కొక్కళ్ళకి ఒకోటి ట్రాష్‌గా కనబడుతోంది. చివరకు రెడ్డి ఆలోచించి లాటరీవేసి చంద్రకాంత్ చటోపాధ్యాయ్ స్క్రిప్ట్ తీశాడు. దాంట్లో



పాత్రల ప్రకారం కాలనీ నటీనటుల సెలక్షన్ జరిగిపోయింది,

మర్నాడు ఆ స్క్రిప్ట్ తీసుకుని నేనూ రెడ్డీ టి.వి. స్టేషన్ కెళ్ళాం.

"స్క్రిప్ట్ ఇచ్చి వెళ్ళండి! చూస్తాను" అన్నాడు ప్రొడ్యూసరు.

నెల రోజులు గడిచిపోయింది. టి.వి. నుంచి ఎలాంటి వర్తమానం లేదు. ఇంకో నెల గడిచింది. ఇంకా ఏ కబురూ లేదు. కాలనీ నటీనటుల గొడవ ఎక్కువయిపోయింది. ఇంక ఉండబట్టలేక నేనూ రెడ్డీ టి.వి. స్టేషన్ కెళ్ళాం మళ్ళీ.

"నమస్కారమండీ!" అన్నాం ప్రొడ్యూసర్ దగ్గరకెళ్ళి.

"నమస్తే నమస్తే! ఏంకావాలి?" అడిగాడతను.

"మేము మా కాలనీ కల్చరల్ అసోసియేషన్ తరఫున ఓ నాటకం టి.వి. లో వేద్దామని స్క్రిప్ట్ సబ్మిట్ చేశామండీ"

"స్క్రిప్ట్ ఇచ్చారా?"

"అవునండీ!"

"నాటకం పేరేమిటి?"

"ఎక్కుమావా! గుర్రమెక్కుమావా!"

"అదింకా చదవలేదండీ!"

"అలాగా!"

"అవును?"

"ఎప్పుడు చదువుతారు?"

"పది రోజులాగిరండి"

పదిరోజుల తర్వాత మళ్ళీ వెళ్ళాము.

"ఏం కావాలి?"

"మా నాటకం చదువుతానన్నారు- సెలక్టయిందో లేదో కనుక్కుందామని-"

"నాటకం పేరేమిటి?"

"ఎక్కుమావా - గుర్రమెక్కుమావా!"

"సబ్జెక్టేమిటి?"

"అనగనగా..."

"కథకాదు! దేనిమీద రాశారు?"

నేను· రెడ్డీ మొఖమొఖాలు చూచుకున్నాం

ఎవరయినాగానీ దేనిమీద రాస్తారు? కాగితాలమీదే! తాళపత్రగ్రంథాలు మరి పాతబడిపోయాయికదా?''

"మామూలుగా కాగితాలమీదే రాశామండీ!''

"నేనడిగేదది కాదండీ! దేనిమీదరాశారు? గవర్నమెంట్ ప్రాపగండా ఏదోకటి ఉండాలికదా అందులో-ప్రయోజన విద్య మీదో, ఇరవై సూత్రాలపథకంమీదో, స్త్రీ సమస్యలమీదో, అంటరానితనం మీదో, ఎక్స్‌ప్లాయిటేషన్‌మీదో– ఏదో కటి కనిపించాలి-"

నేను రెడ్డి మొఖంవంక చూశాను. రెడ్డి ఠక్కున అందుకొన్నాడు.

"అవన్నీ మేళవించి రాశాడండీ మా వాడు-''

''అలాగా! అయితే పదిరోజులతర్వాత కనిపించండి!''

"సరే-''

పదిరోజుల తర్వాత మళ్ళీ వెళ్ళాము ఆఫీస్‌కి.

''ఏం కావాలి?"

''అదేనండీ! మానాటకం-"

''నాటకం పేరేమిటి?''

"చెప్పాను-"

"ఎప్పుడిచ్చారు?"

"మూడు నెలలయింది!"

"ఇంకో నెలయ్యాక కనబడండి!"

"కానీ కిందటిసారి వచ్చినప్పుడు పది రోజులకే రమ్మన్నారుకదా!"

"ఎవరన్నారు?"

"మీరేసార్!"

"నేనన్లేదు-"

"మర్చిపోయుంటారు."

"నేను మర్చిపోను–టెరిఫిక్ రిమెంబరెన్స్ పవర్ ఉంది నాకు!''

మళ్ళీ నెలరోజులు గడిచిపోయింది. మళ్ళీ సారి టెలివిజన్ స్టేషన్‌కెళ్ళాము.

"మీ నాటకమా? ఏం నాటకం?"

పేరు చెప్పాము.

"అదా! ఇంకో నెలరోజులాగిరండి!''

"అసలు మా నాటకం సీరియల్ నెంబరెంతండీ!" అడిగాడు రెడ్డి చిరాకుగా.

"ఏం సీరియల్ నెంబరు?"

"అదేనండీ! మీకొచ్చిన స్క్రిప్ట్స్ అన్నిటికీ ఓ నెంబరు వేసి రిజిష్టర్‌లో రాసుకోరూ?''

"రిజిష్టర్లో రాసుకోవటం ఎందుకు?"

"లేపోతే ఏ స్క్రిప్ట్ వచ్చింది-ఏది తిరిగి వెళ్ళిందీ, ఏది సెలక్టయిందీ ఎలా తెలుస్తుంది?"

"తెలియకపోతే ఏమిటి నష్టం?"

"మాకు కలిగిన ఇబ్బందే అందరకూ కలుగుతుందికదా!''

"కలగనీండీ! మేమేం చేయగలం?''

"ఇంతకూ మమ్మల్నెప్పుడు రమ్మంటారు మళ్ళీ?"

"సంవత్సరం ఆగిరండి!''

"సంవత్సరమా?''


"అవును!''

"సంవత్సరంపాటు ఎవరయినా ఆగుతారా?"

"టి.వి.కి రాసిన వాళ్ళందరూ ఆగుతారు!"


"మేము ఆగమండీ!" చిరాకుగా అన్నాడు రెడ్డి.

"ఆగకపోతే మీ స్క్రిప్ట్ మీరు తీసుకెళ్ళండి!''



"సరే ఇచ్చేయండి!"
అతను అరగంటసేపు స్క్రిప్ట్ కోసం వెతికాడు.
"కనబడటంలేదు! వారంరోజులాగి రండి"
ఆ సాయంత్రం మళ్ళీ నాటకం గురించి మీటింగ్ పెట్టాము. మీటింగ్ ముగిసే సమయంలో శాయిరామ్ హడావుడిగా వచ్చాడు.
"టి.వి. స్క్రిప్టులు అలా టి.వి. ఆఫీస్‌లో ఇవ్వకూడదట!" అన్నాడు రహస్యంగా, మేమంతా అతని దగ్గరకు జరిగాము.
"మరెక్కడివ్వాలి?"
"ఓబరాయ్ బార్ లేదూ? అందులో నూరుద్దీన్ అనే వెరర్ ఉన్నాడుట! అతనికిస్తే వెంటనే టెలికాస్ట్ అవుతుందట!"
అందరం ఆటోలో ఓబరాయ్ బార్‌కి చేరుకుని, బార్ వెనుక వేపు రూమ్‌లో నూరుద్దీన్‌ని కలుసుకున్నాం!
"ఏమిటి? టి. వి. డ్రామా గురించేనా?" అడిగాడతను ఉర్దూలో.
"అవున్సార్!"
"సబ్జెక్టేమిటి?"
"లవ్‌స్టోరీ అండీ!"
"ఉట్టి లవ్‌స్టోరీ లాభంలేదు. ఏదయినా గవర్నమెంట్ మషాలా కావాలి! అది మళ్ళీ రాసి రేపు సాయంత్రం తీసుకురా"
"గవర్నమెంట్ మషాలా అంటే ఏమిటండీ?" అమాయకంగా అడిగాడు యాదగిరి.
"గవర్నమెంట్ మషాలా అంటే తెలీదా? అంటే మీరింతకుముందు రేడియో, టి.వి. చూళ్ళేదా?"
"చూశామండీ?"
"వాటిల్లో వచ్చేదంతా అదే! గవర్నమెంట్ చెప్పే కబుర్లన్నీ దేశమంతా తెగ జరిగిపోతున్నట్లు భ్రమింప

చేయడం?"
"సరేనండీ"
ఆ రాత్రి అందరం చంద్రకాంత్ ఛటోపాధ్యాయ్‌ని కూర్చోబెట్టి నాటకంచివర్లో గవర్నమెంట్ మషాలా కలిపించాం!
మర్నాడు సాయంత్రం మళ్ళీ ఆస్క్రిప్ట్ తీసుకెళ్ళి నూరుద్దీన్ కిచ్చాం! "వచ్చే నెల ఇరవై రెండున రికార్డింగ్ చేస్తాం! పోండి!'' అన్నాడతను స్క్రిప్ట్ తీసుకుని.
అందరం ఆనందంగా ఇంటికొచ్చి రిహార్సల్స్ మొదలు పెట్టాం! పదిరోజులు రిహార్సల్స్ అయ్యాక రిహార్సల్ చూడ్డానికి ప్రొడ్యూసర్ని పిలవటానికి వెళ్ళాము.
"రేపు సాయంత్రం తమరు రిహార్సల్ చూడానికి వస్తారేమోనని...."
"ఏం రిహార్సలు?"
"అదేనండీ-మా నాటకం రిహార్సల్!"
"ఏం నాటకం!''
"ఎక్కుమావా-గుర్రమెక్కుమావా!''
''యాక్టర్స్ లిస్ట్ ఏదీ?''
నటీనటులపేర్ల కాగితం ఆయనకిచ్చాము.
"అంతా మా కాలనీ వాళ్ళేనండీ!"
లిస్టంతా ఓసారి చూసి "నో! వీల్లేదు!" అంటూ అరచాడతను,
"ఏమిటి వీల్లేదండీ?''
"నటీనటులు వీళ్ళుండటానికి వీల్లేదు-''
"ఎందుకనండీ?''
"ఎందుకేమిటయ్యా! ఆడిషన్ ఆర్టిస్టులు కావాలి!"
"అంటే ఎవరండీ?"
"అదే-మా టి వి డ్రామాల్లో వేయటానికి కావల్సిన గుర్తింపు పొందిన వాళ్ళ లిస్ట్ ఒకటుంటుంది. అంతా అందులో వాళ్ళే ఉండాలి! బయటవాళ్ళుండటానికి వీల్లేదు-''
మా అందరి గుండెల్లో రాయిపడింది. ఈ విషయం ఇప్పుడు మా కాలనీవాళ్ళకి చెప్తే నానా గొడవఅయిపోతుంది. ఇన్ని రోజులు రిహార్సల్ వేయించి ఇప్పుడా ఆ మాట చెప్పేది అంటూ విరుచుకు పడతారు.
"సార్! ఈ ఒక్కసారికీ..."
"ఏమిటి? ఈ ఒక్కసారికి ఆడిషన్ లేని వాళ్ళతో డ్రామా వేయించాలా? ఇంకేమయినా ఉందా? స్టేషన్ డైరక్టర్ నా పీక పట్టుకుంటాడు. ఆయన సంగతి మీకు తెలీదేమో మహా స్ట్రిక్టు!"
''మరేందారి సార్?"
"నేనే మా ఆడిషన్ ఆర్టిస్టులను సెలక్టు చేసి ఇస్తాను! వెళ్ళండి."
అందరం దిగులుగా బయటికొచ్చాం.
"ఏమిటిగురూ ఇలా వచ్చారు?" మా ఆఫీస్‌లో పనిచేసే భవానీ శంకరం ఎదురొచ్చి అడిగాడు. జరిగిందంతా చెప్పాం అతనికి.
వాడు టి.వి. స్టేషన్ ఎగిరిపోయేట్లు నవ్వాడు.
"వట్టి పిచ్చాళ్ళాగా ఉన్నారేమీరు! ఆడిషన్ ఆర్టిస్టులు ఉండాలిఅనగానే ఖంగారు పడిపోతున్నారు-"
"అంటే?" అర్థంకాక అయోమయంగా అడిగాను.
"సాయంత్రం ఆ గురువుగార్ని బ్లాకింగ్ బార్‌కి లాక్కెళ్ళి పీకలవరకు పోయించేయండి! అంతా స్మూత్‌గా జరిగిపోతుంది''
"అంటే మా కాలనీవాళ్ళే డ్రామా వేయ



"వచ్చా?"

"మీ కాలనీ వాళ్ళన్నమాటేమిటి? మీ ఇంట్లో పనిచేసే పనిమనిషి, వాళ్ళమ్మ, అత్తగారూ అందరూ వేయవచ్చు! వాళ్ళు కొంచెం చౌకగా మసలేవాళ్ళయితే వేషాలు శాశ్వతం అనుకో!"

"నిజంగానా?"

"ఎవడ్రా వీడు! నేను ఆడిషన్ ఆర్టిస్ట్నా? కాదుగదా! అయినాగాని డజను నాటకాల్లో వేశానిప్పటికి!"

"అంతే సంటావ్!"

"అందరూ అంతేనాయనా!"

చీకటిపడేవరకూ అక్కడే గడిపి ఆ ప్రొడ్యూసర్ బయటకు రాగానే "బ్లూ కింగ్" బార్‌కి లాక్కెళ్ళాము.

"ఆడిషన్ ఆర్టిస్ట్ లేపోతే గొడవయి పోతుందయ్యా! మా స్టేషన్ డైరెక్టర్ అసలే స్ట్రిక్టు!" అన్నాడతను బార్లో కూర్చున్నాక.

ఖరీదయిన విస్కీ ఆర్డర్ చేశాము. రెండు పెగ్గులు కొట్టాక సోఫాలో వెనక్కి వాలాడతను.

"ఆడిషన్ ఆర్టిస్ట్లు లేపోతే కష్టమయ్యా! మా స్టేషన్ డైరెక్టరు గురించి చెప్పానుగా మీకు?"

"చెప్పారండీ!"

"ఏమని చెప్పాను?"

"చాలా స్ట్రిక్టని!"

"అవునయ్యా! చాలా స్ట్రిక్టు!"

ఇంకో రెండు పెగ్గుల రౌండ్ పూర్తయింది.

"ఆడిషన్ ఆర్టిస్ట్లు కొంతమందయినా ఉండాలి స్వామీ! లేపోతే...లేపోతే... గొడవయిపోతుంది. మా స్టేషన్ డైరెక్టర్ గురించి చెప్పానుగా?"


"చెప్పారండీ!"

"ఏమని చెప్పాను?"

"చాలాస్ట్రిక్టు అని..."

"చాలా ఏవిషయ్యాబాబా! తెగ స్ట్రిక్టు"
ఇంకో రౌండు పూర్తయింది.
"ఆడిషన్ ఆర్టిస్టులు ఉండాల్సిన మాట నిజమేనయ్యా! కానీ ఒకోసారి స్పెషల్ పరిస్థితుల్లో—ఒకర్నయినా వేసుకోవచ్చు!"
ఇంకో రౌండ్ పూర్తయింది.
"గాడిద గుడ్డు!" గట్టిగా అరిచాడతను.
అందరం అదిరిపడ్డాం! అతనులేచి నిలబడ్డాడు తూలుతూ.
"నేనేం చెప్పాను?" అన్నాడు మావంక చూసి.
"గాడిగు గుడ్డు" అనబోయాడు శాయిరామ్.
"ష్! అదికాదు!"
"మరేదండీ?" మర్యాదగా అడిగాడు జనార్దన్.
"ఆడిషన్ ఆర్టిష్ల గురించి ఏం చెప్పాను?"
"కొంతమందినయినా వేసుకోపోతే గొడవయిపోతుందన్నారండీ!"
"ఆల్ట్రాష్!" మళ్ళీ అరిచాడతను.
"అలాగాండీ?" వినయంగా అడిగాడు శెట్టి.
"అవును! ఆల్ట్రాష్! అంతా కొత్త వాళ్ళతోనే డామా వేసేయవచ్చు"
"కానీ మరి స్టేషన్ డైరెక్టరు..."
"హోంషాక్స్!" శాయిరామ్ వంక కోపంగా చూస్తూ అన్నాడతను.
"సరేనండీ!"
"షేషన్ డైరక్షర్ గురించి నేనేం చెప్పాను?"
"చాలా స్ట్రిక్టు అనీ..."
"అయ్ డోంట్ కేర్..." గట్టిగా అరచి కూలబడి పోయాడతను.

ఇంకో రౌండ్ అయాక ఆయనను ఆటోలో పడేశాము.
"బ్రదర్ష్! ఏం ఫర్లేదు! ఎవర్ని కావాలంటే వాళ్ళతో డామా వేషెయ్యండి! ఏం ఫర్లేదు! అయ్ డోంట్ కేర్ ఎనీబడీ నాకు మినిష్టరు తెలుసు"
అందరం ఆనందంగా కాలనీకి చేరుకున్నాం.
నాలుగు రోజులు గడిచిపోయింది. రిహార్సల్ చూపించడానికని మళ్ళీ వెళ్ళాం
"రిహార్సల్ కి నేను రాలేనయ్యా! మా అసిస్టెంట్ వస్తాడు తీసుకెళ్ళండి! అతను ఓ కే అంటే మేము ఓకే!"
రిహార్సల్ ఓకే అయి పోయింది.
ఇరవై రెండో తారీఖు అందరం కలిసి స్టూడియో కెళ్ళి పోయాము.
వెళ్ళేప్పటికిఅప్పుడే ఎవరిదో ఇంటర్వ్యూ రికార్డ్ చేస్తుంటే చూస్తూ నిలబడ్డాము.
"నమస్కారమండీ డాక్టరు గారూ!" అన్నాడు టి.వి. ఎనౌన్సరు.
"నమస్తే!" అన్నాడు డాక్టరు.
"హార్ట్-అంటే గుండె జబ్బులకు-అంటే హార్ట్ ఎటాక్ లకూ—ఇతర హార్ట్ ట్రబుల్స్ కి—అంటే గుండె ఇతర జబ్బులరకాల వ్యాధులకూ-ఇంకా ఇతర గుండె నొప్పులకూ-హార్ట్ కు సంబంధించిన ఇతర వాటికీ-మీరు చాలా పేరు పొందారు. అందుకని మీరు దూరదర్శన్ ప్రేక్షకులకు—అంటే టి.వి. చూస్తారు చూడండి పాపం! వాళ్ళకు గుండెనొప్పి ఎలా రాకుండా ఉండి ఉండాలో, వచ్చినవాళ్ళు ఎలా వాటినుంచి రక్షణ పొందాలో సలహా లిస్తారని ఆహ్వానిస్తున్నాం!"
"ఓ ష్యూర్ లీ!"



"ఈ రోజుల్లో ఎక్కువమందికి - అంటే చిన్నవారికీ – ఇంకొంచెం పెద్దవారికీ, ఇంకా బాగా పెద్దవారికి కూడా ఈ హార్ట్ ఎటాక్‌లు - అంటే గుండె నొప్పులు జబ్బులు–గుండె పోట్లు - ఇంకా ఇతర గుండెజబ్బుల రకాల వ్యాధులూ ఎందుకొస్తున్నాయంటారు?"

"దీనికి కారణం ఏమిటంటే..."

"అదే ఈ రోజుల్లోని కలుషిత వాతావరణం, పరిసరాలు, కల్తీ తిండి, హానికరమయిన పొల్యూషనూ–చెత్తకుండీలూ ఇవిగాక తాగుడూ, పేకాటలూ-ఇవన్నీ కూడా కారణమని మీ అభిప్రాయమా?"

"కొంతవరకూ మీ పాయింట్ నిజమేకాని నిజానికి అసలు కారణం-"


"ఇప్పుడుమరి మన బ్లడ్‌లో హెమోగ్లోబిన్ అనే పదార్థం ఉంటుంది చూడండి! నేను ఇంటర్మీడియెట్‌లో అనుకుంటాను. దానిని గురించి చదివానులెండి! అందుకనే బాగా తెలుసు-ఆ! నేనిప్పుడు తెల్ల కణాలు, ఎర్ర కణాలు గురించి అడుగుతున్నాను కదండీ! వాటి పాత్ర ఏమిటి? అవి గుండె నొప్పికి ఎంతవరకూ తోడ్పడతాయో కొంచెం చెప్పగలరా?"

"మీ ఉద్దేశ్యం...."

"అంటే అదేనండీ-మా ఫ్రెండ్ వాళ్ళ ఎనిమిదేళ్ళ కుర్రాడికిమధ్యచాలాఎక్కువ ఫీవర్ అంటే జ్వరం అంటే టెంపరేచర్ మాటండీ! అప్పుడు డాక్టరుగారు పరీక్షించి డిఫ్తీరియా అని అనుమానించారండీ! అటువంటప్పుడు గుండెకేమీ ప్రమాదం కలుగదు కదా?"

"గుండెపోటుకీ, డిఫ్తీరియాకి ఎలాంటి సంబంధం లేదండీ-"

"సరే! ఇప్పుడు గుండెపోటు వచ్చిందనుకోండి! అప్పుడు రాగానే డాక్టరు దగ్గరకెళ్ళటం మంచిదంటారా? లేక మనమే ఏదయినా ప్రథమ చికిత్సలాంటిది అంటే మెడ పిసకటం, కాళ్ళు పిసకటం లాంటివి చేయటానికి ఆస్కా-



రంగానీ, అవకాశంగానీ, సదుపాయంగానీ-ఇంకేవైనాగానీ ఉన్నాయంటారా?"

"వెంటనే డాక్టర్ని పిలవడం మంచిదండీ! ఎందుకంటే ప్రథమచికిత్సచాలా తక్కువ మందికి తెలుసు మన దేశంలో–"

"నాకు తెలుసండీ! నేను 1982 లో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ తీసుకున్నాను అప్పటినుంచీ చాలామందికి ఫస్ట్ఎయిడ్ చేశాను. మా పక్కింటి రామకోటేశ్వర్రావ్‌గారికి ఇలాగే నిప్పంటుకుని వళ్ళు కాలినప్పుడు నేనే బక్కెటు నీళ్ళు కుమ్మరించి ప్రథమ చికిత్స చేశాను-"

"వళ్ళు కాలినప్పుడు నీళ్ళు పోయకూడదండీ! అందుకే తెలీనప్పుడు మనం డాక్టర్ని పిలవాలిగానీ ఫస్ట్ఎయిడ్ చేయకూడదు-"

"నాకు తెలుసండీ! 1982 లో నేర్చుకున్నాను. చాలామందికి ఫస్ట్ఎయిడ్ చేశాను! మావూళ్ళో ఒకాయనకిపాముకాటు వేస్తే నేను వెంటనే కాటువేసిన పైభాగాన్ని గట్టిగా కట్టుకట్టేసి కరిచినచోట బ్లేడుతో గాటుపెట్టి రక్తం లాగేశాను. విషం అంతా దెబ్బకు బయటికొచ్చేసిందీ!..."

"పేషెంట్ బ్రతికాడా?"

"లేదండీ! రక్తం పూర్తిగా పోవడంవల్ల చచ్చిపోయాడు. కానీ నాకు అదే ఎంతో గర్వంగా ఉంటుందండీ! అతను పాము కాటువల్ల మాత్రం చనిపోలేదు. ఇలా ఎంతో మందిని నేను రక్షించానండీ!"

"అలాగా!"

"మరిక హార్ట్ఎటాక్ అంటే గుండెపోట్లు నొప్పులు ఇతర జబ్బుల రకాల వ్యాధులు గుండెకు సంబంధించినవి ఇంకా ఇతర జబ్బులు రాకుండా ఏం చేయాలో చెప్పారు! మరి అవి వచ్చాక ఆ తరువాతా ఏం చేయాలో-చెప్తే మా టి.వి ప్రేక్షకులకు పాపం- చాలా ఉపయోగంగా ఉంటుంది."

"హార్ట్ఎటాక్ వచ్చాక చాలా జాగ్రత్తలు తీసుకోవాలండీ, పేషెంట్‌కి

శ్రోత

ముఖ్యంగా బెడ్ రెస్ట్ చాలా అవసరం అన్న మాట! ఇదిగాక...

"అవునండీ! కనీసం నెల రోజులయినా మంచం దిగ కూడదు."

"ఇంకో ముఖ్యమయిన విశేషం ఏమిటంటే ఫాట్స్ ఉన్న ఆహారం-"

"తెలుసండీ! ఫాట్స్ అంటే క్రొవ్వుపదార్థం ఉన్న ఆహారమే ఎక్కువ తినాలి."

"అహహా! తిన కూడదు"

"అదేనండి తిన కూడదు. నెయ్యి, బత్తాయిలు తోటకూర, వజ్జిగ, చింతకాయ పచ్చడి ఇవేమీ వాడకూడదని మా అమ్మమ్మ కూడా ఉన్నప్పుడు చెప్పేదండీ! అన్నట్లు డాక్టరుగారూ! మన పూర్వకాలపు వైద్యం ఉంది చూశారూ! అది నిజంగా ఎంతవరకూ కరెక్టో తెలీదు గానీ అద్భుతమయిన వైద్యం అంటారండీ!"

"ఊ—"

"ఇంక ఉంటానండీ డాక్టరుగారూ! మీరు మీ విలువయిన సమయాన్ని మా టి వీ ప్రేక్షకులకోసం వెచ్చించి గుండె పోటు గురించి, అది రాకుండా ఏం చేయాలో, వస్తే ఏం చేయాలో ఇన్ని అద్భుతమైన విషయాలు చెప్పినందుకు నాకెంతో ఆనందంగా ఉంది... నమస్కారం సార్."

"నమస్తే"

ఇద్దరూ లేచి నిలబడ్డారు. లైట్స్ ఆరి పోయినవి.

ఎనౌన్సర్ కి అందరూ షేక్ హాండ్ ఇస్తున్నారు.

"చాలా బ్రహ్మాండంగా చేశావ్ గురూ ఇంటర్వ్యూ" అంటున్నారు అందరూ. నేనూ, రెడ్డీ ముఖముఖాలు చూసుకున్నాం.

"అవునూ అసలు డాక్టరేమీ చెప్పలేదు కదా!" అన్నాడు శాయిరామ్.

"ఈయన చెప్పనిస్తే కదా!" అన్నాడు జనార్దన్.

మా వాళ్ళంతా మేకప్ రూమ్ లోకి పరుగెత్తారు.

అంతకు ముందు రికార్డయిన వయోజన విద్య డ్రామా కాబోలు మానిటర్ లో కనబడుతోంది.

"చూశావా శాంతా. నీకు సదువు రాపో బట్టైగా-ఎవుడో రాసిన ఉత్తరం సూసి నీ మొగుడు రాశాడనుకుని పట్నం వెళ్ళి ఆడితో సంసారం సేత్తుండవ్! ఇప్పుడు నీ మొగుడొచ్చి శాంతేది మామా అంటే నేనేం సెప్పేదే!"

ఓ యువకుడు ఆవేశంగా ముందుకొచ్చాడు.

"ఏం చెప్తావా? ప్రభుత్వం వయోజన విద్య నేర్చుకోమంటే మన గూడెం వాళ్లు నేర్చుకోకుండా నిర్లక్ష్యం చేసినందుకు ఇది ప్రతిఫలం అని చెప్పు! ఒక్క శాంతే కాదు మనూళ్ళో చదువురాని స్త్రీలందరికీ ఇదే గతి పడుతుందని కూడా చెప్పు-" డ్రామా ఆగిపోయింది.

ఎవరో ఆర్కెస్ట్రాతో కూర్చుని పాట పాడుతున్నారు. పెదాలు కదులుతున్నయ్, అందరూ వాయిద్యాలు వాయిస్తున్నారు గానీ పాట శబ్దాలు ఏమాత్రం వినబడటంలేదు.

"అరె ఆడియో రావటం లేదే!" అరచాడు ఒకతను.

"వీడియో వస్తోంది గదయ్యా! ఏదొకటి వస్తే చాల్లే!"

"నీకేం నువ్వలాగే చెప్తావ్–రేపు జనం ఉత్తరాలు రాయరు ?

"అబ్బో-అబ్బో! జనం ఉత్తరాలకు మనం తెగ వణికిపోతున్నాం కదూ? ఆ ఉత్తరాల్ని చించి పారెయ్యటం నాకు తెలీదనుకున్నావా?"

"ఆ పిచ్చి మాటలంటేనే నాకో్కపం! ఉత్తరాలుచించాల్సిన పనేముంది?ఉత్తరాలంటే ఎవడికి లెక్కనీ? వాళ్ళన్నిరాసుకుంటే నాకేం? వాళ్ళ చేతులే నొప్పి పుడతాయ్. వాళ్ళపైసలే ఖర్చవుతాయ్"

మరుక్షణంలో కొంతమంది వచ్చి మా డ్రామా కోసం సెట్ వేయసాగారు.

"మొన్న ఆ ఛండాలం డ్రామా వేశారని ఎవరో ఢిల్లీకి ఉత్తరాలు రాశారుట! అందుకని ఆ ప్రొడ్యూసర్ని ట్రాన్స్ఫర్ చేశారటగా?"

"ఆయనంత తెలివి తక్కువవాడేంటి? వెళ్ళి ఆ మినిష్టర్తోనే టి.వి. ఇంటర్వ్యూ చేసి-అన్ని కేంద్రాల్లోనూ రిలే చేసి ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ కాన్సిల్ చేయించుకున్నాడు"

"మరి ఆ రెండో ప్రొడ్యూసర్ గొడవేమయింది?"

"ఆయన సెంట్రల్ మినిష్టరుగారి బంధువులమ్మాయ్ ఇక్కడుంది కదా! ఆవిడను టి. వి. స్టేషన్కు తీసుకొచ్చి ఇంటర్వ్యూ చేసి, సకల మర్యాదలుచేసి పంపించారు."

"ఆవిడనెందుకు ఇంటర్వ్యూ చేయడం? ఆవిడకేమయినా ప్రత్యేకతలున్నాయా?"

"ఏమీ లేవనుకో! ఏమీ లేని వారిలో పనుంటే సంఘ సంస్కర్త అనో, సోషల్ వర్కర్ అనో ఇంటర్వ్యూ చేయవచ్చుకదా!"

సెట్టు రెడీ అయింది.

గత అయిదేళ్ళుగా అన్ని డ్రామాల్లోనూ కనిపించే సెట్టే అది! లోపలికెళ్ళి రిహార్సల్ వేసుకున్నాం మళ్ళీ.

ఇద్దరు కెమెరామెన్లు వచ్చి కెమెరాల ముందునిలబడ్డారు. హఠాత్తుగా ప్రొడ్యూసరుగారొచ్చేశారు.

"రెడీయేనా?" అడిగాడు.

"మేకప్మన్ మీసాలు సరిగ్గా అతికించలేదండీ!" అన్నాడు యాదగిరి.

"ఏమయ్యా!" మేకప్మన్ని అడిగాడు ప్రొడ్యూసరు.

"అవును! గమ్ మంచిగలేదు" నిర్లక్ష్యంగా అన్నాడు.

"సరే! పోనీండి! అలాగేలాగించేద్దాం!" అన్నాడు ప్రొడ్యూసర్.

"కానీ మధ్యలో మీసం ఊడితే?" అనుమానంగా అన్నాడు రెడ్డి.

"ఏం? కొంప మునిగిపోతుందా? ఏం ఫర్లేదు! ఇలాంటి చిన్నచిన్నవి ఎవరూ పట్టించుకోర్లే-రమాన్! స్టార్ట్ చేద్దామా!"

"ఓకే!" అన్నాడు అసిస్టెంట్.

"నీయమ్మ! పైసలుతినేదీ,తాగేదీఈడూ, పైగా మామీద రుబాబు!" గొణుగుతున్నాడు మేకప్మన్.

అతను పక్క గదిలోకెళ్ళి కూర్చుని అద్దంలోనుంచి మా వాళ్ళవంక చూస్తూ "స్టడీ!" అని అరచాడు.

"స్టడీ!" అని ఇంకెవరో అరిచారు.

"వి.టి.ఆర్ రోలింగ్!వి.టి.ఆర్ రోలింగ్" అన్నాడు అసిస్టెంట్!



జీవం ఉట్టిపడేలాగ
Liril
లిరిల్

'సైలెన్స్!'' అరచిందింకొక గొంతు.
"నైన్, ఎయిట్, సెవెన్, సిక్స్, ఫైవ్, ఫోర్, త్రీ, టూ-వన్-యాక్షన్"
తిరుమలాదేవిదే మొదటి 'డైలాగ్. అదే తప్పు చెప్పేసింది.
"బాబుగారూ మీకు ఫోనొచ్చింది" అన దానికి బదులుగా
'ఫోనుగారు! మీకుబాబొచ్చింది' అనేసింది. అనేసి నాలిక్కొరుచుకుని అసిస్టెంట్ ప్రొడ్యూసర్ వేపు చూసింది. అసిస్టెంట్, ప్రొడ్యూసర్ వేపు చూశాడు—మళ్ళీ మొదట్నుంచీ రికార్డింగ్ చేయమంటారా అన్నట్లు.
"అక్కర్లేదులే లాగించేయ్" అంటు సంజ్ఞ చేశాడతను. అసిస్టెంట్ మళ్ళీ తిరుమలా దేవివేపుతిరిగి అక్కరలేదులే లాగించెయ్.' అంటూ సంజ్ఞ చేశాడు.
తిరుమలాదేవి లాగించేయటం మొదలు పెట్టింది.

అయిదుగురు పాత్రధారులు కెమెరా ముందు హోరాహోరీ నటించేస్తున్నారు హఠాత్తుగా యాదగిరి మీసం ఊడి మూతిమధ్యకు వాలిపోయింది. కెమెరా మన్ కెమెరా ఆఫ్ చేస్తాడేమో అనిచూస్తే అతను ఎక్కడా కనిపించలేదు. సాధారణంగా టి.వి. ప్రోగ్రామ్స్‌కి కెమెరా కదిలేంత పనేం ఉండదు కాబట్టి అది ఆన్ చేసి కెమెరామన్ కాంటీన్ కెళ్ళిపోతాడుట. డ్రామా అయ్యాక వచ్చి కెమెరా ఆపేస్తాడు. యాదగిరి ఖంగారుపడి అసిస్టెంట్ వేపు చూశాడు. అసిస్టెంట్ ప్రొడ్యూసర్ వేపు చూశాడు.

"ఫర్లేదులే. లాగించేయ్" అన్నట్లుసంజ్ఞ చేశాడు ప్రొడ్యూసర్.

మరి కాసేపట్లో శ్రీహరిగారి విగ్గు ఊడి. భుజం మీదకు సగం జారి నిలబడిందిది కెమెరా మెన్ రికార్డింగ్ ఆపాలా అని ప్రొడ్యూసర్‌కి సైగ జేశాడు.
"ఏం ఫర్లేదు లాగించెయ్" అంటూ సైగ చేశాడు ప్రొడ్యూసర్.

విగ్గు పూర్తిగాఊడి 'తప్' మని అందరి మధ్య పడింది. అందరూ డైలాగులు చెప్పటం ఆపి విగ్గు వంక చూశారు.

ప్రొడ్యూసర్ లేచి అలా చూడవద్దని, నాటకం నడిపేయమనీ సైగలు చేశాడు. నాటకం మరి కొంత దూరం జరిగింది. విగ్గుపడిపోయిన గొడవలో పోర్షన్ మర్చిపోయి పిచ్చిమాటలు మాట్లాడసాగాడు శ్రీహరి.

అతని పిచ్చిమాటలు విని మిగతా వాళ్ళందరూ కూడా ఎవరికిష్టం వచ్చింది వాళ్లు మాట్లాడసాగారు.

పాపం యాదగిరికి ఉన్నవే ఎనిమిది డైలాగులు! సరిగ్గా ఆ డైలాగులు చెప్పే సమయంలోనే మిగతావాళ్ళు పోర్షన్ చెప్పకుండా ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతోంటే ఖంగారుపడి వెర్రి చూపులు చూడసాగాడు అయినా ఎవరూ పట్టించుకోకపోయేసరికి అతనికి వళ్ళు మండిపోయినట్లుంది.

హఠాత్తుగా అందరి మధ్యలోకి జొరబడి తన ఎనిమిది డైలాగులూ గడగడ అప్పజెప్పేసి బయటికెళ్ళి పోయాడు.

అదిచూసి మిగతా వాళ్ళందరూ కూడా ఫినిషింగ్ డైలాగులుచెప్పి ముగించేశారు
"డ్రామా ఏమీ బాగా రాలేదు. ఇంకో సారి రికార్డు చేద్దామంటారా?" శాయి

రామ్, రెడ్డి వెళ్ళి అసిస్టెంట్ ప్రొడ్యూసర్ని అడిగారు.

"ఇంకోసారా? ఇంకా సమయం. ఇప్పటికే అరగంట ఆలస్యం అయింది" అన్నాడతను.

"దేనికి అరగంట ఆలస్యం?".

"ప్రొడ్యూసర్‌గారు ముందు కొడతానికి రోజూ మధ్యాహ్నం ఏపరిస్థితిలో నయినా సరే—రెండుగంటలకల్లా బార్‌లో ఉండాల్సిందే."

అతను చెప్తుండగానే ప్రొడ్యూసర్ ఎవరి మోటర్ సైకిల్లో ఎక్కి స్పీడుగా వెళ్ళిపోయాడు.

అందరం మొఖ మొఖాలు చూసుకున్నాం.

"ఓసారి డ్రామా ఎలా వచ్చిందో చూసుకుంటారా?" అడిగాడు అసిస్టెంట్.

"అవునండీ!" ఉత్సాహంగా అన్నారు మా వాళ్ళు.

డ్రామా లోపలున్న టి. వి. లో చూడసాగాం అందరం. చూస్తున్న కొద్దీ అందరికీ జుగుప్స కలగటం ప్రారంభమయింది.

"అదేమిటి! డైలాగ్ ఒకరు చెప్తోంటే కెమెరా ఇంకొకరిమీద వెళ్తుందేమిటి?" అసిస్టెంట్‌నడిగాడు రెడ్డి.

"కెమెరామెన్లు ఇద్దరూ కన్నడ, తమిళం వాళ్ళండీ! అంచేత వాళ్ళకి తెలుగు అర్థం కాదు. మరి తెలుగు అర్థం కానప్పుడు ఏ డైలాగ్ ఎవరు మాట్లాడుతారో, ఆ తరువాత ఎవరు ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తారో కనెక్టింగ్ డైలాగ్ ఎవరిదో ఎలా తెలుస్తుంది?"

"మన తెలుగు తెలిసిన కెమెరామెన్లు లేరా."

"ఉన్నారు?"

"వాళ్ళేం చేస్తుంటారు?"

"వాళ్ళు కన్నడ ప్రోగ్రాములు రికార్డు చేస్తుంటారు."

యాదగిరి మీసం ఊడి మూతి కడ్డంగా రావటం, శ్రీహరి విగ్గు ఊడి తప్పున

కిందపడడం అన్నీ స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయ్.
మధ్యలో డైలాగులు ఆపివెయ్యటం, ఆ తరువాత పోర్షన్ మర్చిపోయి పిచ్చి మాటలు మాట్లాడడం—
హఠాత్తుగా చంద్రకాంత్ ఉపాధ్యాయ్ కెవ్వున కేక వేశాడు.
"ఏమిటి? ఏం జరిగింది?" ఆశ్చర్యంగా అడిగాడు అసిస్టెంట్.
"పది పేజీల సీన్ ఒకటి ఎగిరిపోయింది" అన్నాడతను ఖంగారుగా.
"ఓస్? ఈ మాత్రానికే అంత గొడవా? అయిదారు సీన్లు ఎగిరిపోయిన డ్రామాలు కూడా ఉన్నాయ్. అయినా వాటిని రీ రికార్డు చేయడం జరగదు!"
"చేయకపోతే క్వాలిటీ దెబ్బ తినదూ?"
"క్వాలిటీయా?" ఆశ్చర్యంగా అడిగాడు అసిస్టెంట్.
"అవును క్వాలిటీ."
"క్వాలిటీ అంటే ఏమిటి?"
"మీకు క్వాలిటీ అంటే తెలీదా?" ఇంకా ఆశ్చర్యపోయి అడిగాడు చంద్రకాంత్.
"తెలుస్తే మిమ్మల్నెందుకు అడుగుతామండీ. మా స్టేషన్‌లో ఎవరికీ క్వాలిటీ అంటే ఏమిటో తెలీదు-కావాలంటే మీరే అడగండి"
"శాయిరామ్ తనే అయిదారుగురు టి.వి వాళ్ళను క్వాలిటీ అంటే ఏమిటని అడిగాడుగానీ అలాంటిది ఇంతవరకూ ఎవరూ వినలేదు, కనలేదు అనిచెప్పారు.
అందరం చెప్పులు తీసుకుని బయటికొచ్చాం.
"అందరం తలోపాతికావేసుకుని, ఆ కొత్త ప్రొడ్యూసర్‌గారికిస్తే ఇంకో డ్రామాలో ఛాన్స్ ఇస్తారుట మనకి. లేపోతే లేదుట." మాదగ్గరకొచ్చి రహస్యంగా చెప్పాడు శాయిరామ్.
అప్పటికప్పుడు అందరూ తలో పాతికా తీసి శాయిరామ్ కిచ్చారు.
మా డ్రామా మరో పదిరోజుల తర్వాత టెలికాస్ట్ అయింది. అయిన వారం రోజులవరకూ కనబడ్డ వాళ్ళంతా మమ్మల్ని బూతులు తిడుతూనేఉన్నారు.
తీరా "జాబులు-జవాబులు" రోజొచ్చే సరికి అందరు ఆశ్చర్యంతో మూర్ఛపోయినంత పనయింది.
"ఎక్కువమావా గుర్రమెక్కుమావా" నాటకం అమృతంగా ఉంది. నటీనటులు పోటీలు పడి నటించారు. డైరక్షన్ ఎంతో మధురంగా ఉంది. ఇలాంటి అద్భుతమయిన నాటకం మాకందించినందుకు మీకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు అని మర్కాపురం గ్రామం నుంచి పిచ్చిపంతులు రాస్తున్నారండీ." అంది ఉత్తరాలు చదివే ఆమె.
"అలాగా. ఆయనకీ నాటకం నచ్చినందుకు ఎంతో సంతోషం ఇంతకంటె మంచి నాటకాలుకూడా ఇంతకుముందు, ఇకముందు చూపిస్తామని నేను హామీ ఇస్తున్నానండీ పిచ్చిపుల్లాయ్‌గారూ." అన్నాడు రెండో వ్యక్తి.
"అలాగే రక్కసిపురం నుంచి డైవాధీసరావ్‌గారు ఇదే నాటకం చాలా బావుందనీ, విగ్గు చాలా సహజంగా కిందపడిందనీ, తమ ఇంటిల్లిపాదీ ఆ అద్భుతమయిన హాస్యసన్నివేశానికి కడుపుబ్బ నవ్వుకున్నామనీ, ఇకముందు కూడా అలాంటి సన్నివేశాలుగల నాటకాలే

కలయిక

ఎపుడో ఓ సారి
ఎడారిలా -ఒంటరిగా నడుస్తో
ఒకే ఒక క్షణం
ఆశా నిరాశల మధ్య
వారధిలా వంగి-విరిగిన
నీ కనురెప్పల్లోకి చూశాక___
ఎంతాశ్చర్యం.
నా వయస్సుకు ఒయాసిస్సులా
విచ్చుకున్న నీ కళ్ళలో
అనాదిగా సాగుతోన్న నా అన్వేషణ
ఆఖరి మజిలీ.

—సలీం

అందించగలరని ఆశిస్తున్నారనీ రాస్తున్నారండీ" అందామె,

"తప్పకుండా మీ కోరిక నెరవేరుస్తాం దేవానందరావ్‌గారూ. మేము ఎప్పటికప్పుడు ఎంతోమంది రచయితలను కలుసుకుని నాటికలు రాయించడానికి ఇలా ప్రయత్నాలు చేస్తూనే ఉంటాం."

"మునసపాలెం నుంచి మస్కా-రావ్ గారు రాశారండీ ఈ ఉత్తరం. మీరు ప్రసారం చేస్తున్న నాటకాలు, నాటికలు మరీ అధ్వాన్నంగా ఉంటున్నయ్. ఎప్పుడూ ఆ నలుగురయిదుగురే- వాళ్ళ చెత్త మొఖాలు చూపించి మమ్మల్ని చిత్రవధ చేస్తున్నారు. అంతకంటె మంచి రచయితలు నటీనటులకూ మన దేశం గొడ్డు పోయిందా? అనడుగుతున్నారు వీరు"

అతను నిద్రపోతున్నవాడల్లా ఉలిక్కిపడి లేచాడు.

"ముసుర్రావ్‌గారూ మీకు మా ప్రోగ్రామ్స్ అన్నీ అంత బాగా నచ్చినందుకు ఆనందంగా ఉందండీ. ఇంకేం ఉత్తరాలున్నాయి?"

"అవన్నీ కూడా మన ప్రోగామ్స్ బాగున్నాయనే కదా అంటున్నారు"

"అవును"

"అయితే ఇంక ముగిద్దామా?"

"ఇంకొక్క ఉత్తరం ఉంది."

"చదువు మరి."


"మీరు కిందటివారం సినిమా చూపిస్తూ మధ్యలో హఠాత్తుగా ఆపి డ్రామా ఒకటి మొదలు పెట్టారు ఇలా ముందు హెచ్చరిక చేయకుండా డ్రామా ఎందుకు వేశారు. హెచ్చరిక చేయకపోవడంవల్ల మేము ఎనిమిది సెకండ్లపాటు అది చూడాల్సి వచ్చింది. ఇంకెప్పుడూ ముందు వార్నింగ్ ఇవ్వకుండా మీరు తయారు చేసిన ప్రోగ్రామ్‌లేమీ ప్రసారం చేయకండి!" అంటున్నారు రామ్‌కోటినుంచి కామకోటిగారు!

అతను చిరునవ్వు నవ్వాడు.

"మా ప్రోగ్రామ్స్ ఎలాంటి హెచ్చరికలూ చేయకుండా చూపించే అధికారం మాకుంది రామ్‌కోటిగారూ! మీరు భరించలేకపోతే టి. వి. స్విచాఫ్ చేసే ఉంచాలి ఎప్పుడూనూ! ఇంక టైమయిపోయింది ముగించేద్దాం!"

ఆ కార్యక్రమం ముగిసి మరో అద్భుతమయిన కార్యక్రమం ప్రారంభమయింది. ■

...


కొలెప్ప
శివశేఖర్

వీరాస్వామి ఆ కటిక చీకట్లో నడుస్తున్నాడు.

వీరాస్వామికి ఆ దారి బాగా అలవాటు ఏ పొదలో ఏ పురుగులున్నాయో ఏ పుట్టలో ఏ పాములున్నాయో బాగా తెలుసు. అందుకే అంత ధైర్యంగా ఊరివేపు నడుస్తున్నాడు. ఆరు నెలలు జైలు జీవితాన్ననుభవించాడు ఉదయమే విడుదలయ్యాడు. ఏ మధ్యాహ్నమో ఊరు చేరవలసింది. కానీ అవమానించిన ఊళ్ళో అడుగుపెట్టడానికి మొహంచెల్లక ఈ చీకటి చాటున బయల్దేరాడు.

అతని కాళ్ళు ఊరివేపు నడుస్తున్నా అతని ఆలోచనలు గౌరమ్మ మీదే ఉన్నాయి.

వీరాస్వామి ఆమెను ప్రేమించినంతగా కన్నవాళ్ళనుకూడా ప్రేమించి ఉండడు. గౌరమ్మ అంటే అతనికి ప్రాణం. ఆరు నెలల జైలు జీవితంలో తనగోడు జైల్లు గోడలకు విన్పించి గౌరమ్మకోసం విలపించాడు.

చిన్నప్పట్నుంచీ, ఒకే ఊరులో పుట్టి కలిసి మెలిసి తిరిగారు. ఆమెను పెళ్ళి చేసుకొని సుఖపెట్టాలనుకున్నాడు పెళ్ళి చేసుకున్నాడు. కానీ - సుఖపెట్టలేకపోయాడు.

చాలీచాలని జీతంతో పెదకామందు దగ్గర పాలేరుగా బ్రతుకు వెళ్ళబుచ్చాడు, అంతకంటే మంచి బ్రతుకు కోసం ఆశించాడు. ఎవరికోసం—గౌరమ్మకోసం. తన బ్రతుకు ఇలా జైలుపాలవుతుందని అతను ఏనాడూ అనుకోలేదు. నేరస్థుడిగా యిక ఊళ్ళో తనకు స్థానం లేనట్టే!

ఇంతకీ తను చేసిన నేరం? పెదకామందు గారి అబ్బాయి సూరిబాబును కొట్టాడు. పొలం గట్టున గౌరమ్మ చేయి పట్టుకున్నందుకు - అంతేకాదు రాత్రికి తోటలోకి కూడా రమ్మన్నాడుట! ఈ విషయం గౌరి వెక్కి వెక్కి ఏడ్చుకుంటూ తనకు చెబుతుంటే కోపం పట్టలేక ఆవేశంతో పెదకామందు యింటికి వెళ్ళాడు.

సూరిబాబు శరీరం నెత్తురుతో ఎర్రబడిపోయింది. పెదకామందు కళ్ళు కోపంతో ఎర్రబడిపోయాయి. ఊరిజనం గుర్రుగా చూశారు. ఆ చూపులు సూరిబాబుమీద చేయిచేసుకొనే వీరుడా ఈ వీరిగాడన్నట్టున్నాయి.

"అతన్ని ఎందుకు కొట్టావ్-దేనికి" అని ఏ ఒక్కరూ తనని అడగలేదు సరికదా ఎవరికి వారే మెల్లిగా జారుకున్నారు. తను మాత్రం జరిగిందేమిటో పెదకామందుకు చెప్పాడు.

ఇన్నేళ్ళలో తన మంచితనం ఎపాటిదో పెదకామందుకు బాగా తెలుసనుకున్నాడు కానీ జరిగిందేమిటి?

సూరిబాబు హాస్పటల్లో-తను జైలులో.

తను జైలు కెళ్ళిన రోజున గౌరి ఎంతగా ఎంతగా ఏడ్చిందని-తను లేకపోతే చచ్చిపోతానంది. ఆమె కూడా ఏదో ఒక నేరం చేసేసి తనతో జైలుకి వచ్చేస్తానంది. ఆమెని ఓదార్చడం తనతరంకాదు. కన్నీళ్ళు కార్చుకుంటూ గుండెను రాయి చేసుకొని తను రాతిగోడల మధ్యకు వెళ్ళిపోయాడు.

సూరిబాబు మళ్ళీ గౌరమ్మ జోలికిరాడు. ఒక్క గౌరమ్మే కాదు, ఊళ్ళో మరే ఆడపిల్ల వెంటాపడడు. తను కొట్టిన

దెబ్బలకు అతనింకా బ్రతికే ఉండడం ఆశ్చర్యంగానే ఉంది. పాపాత్ములకు త్వరగా చావు రాదంటారు. ఇదేనేమో! వాడు చావకుండా ఉండడమే మంచి దయింది! వాడు చనిపోతే, తనకు ఉరి శిక్ష పడి ఉండేది,

తను చనిపోతే గౌరమ్మ ఏమౌతుంది? దానికి యిక దిక్కెవరు? ఒక్కరోజు ఎడబాటునే ఆమె భరించలేదు - యిక జీవితంలో శాశ్వతమైన దూరాన్ని ఎలా సహించగలదు. తనే లేని నాడు ఆమె ఏ నుయ్యో, గొయ్యో చూసుకుంటుంది, అది తప్పదు ఆమెకు తనంటే ప్రాణంతో సమానం. తన వంటిమీద ఏ చిన్న గాయమైనా ఆమె విలవిల్లాడి పోతుంది. జైలులో వుండగా రెండుసార్లు చూడ్డానికి వచ్చింది. మనిషి దిగులతో బక్కచిక్కి సగమై పోయింది. ఆమె మొహంలో చిరునవ్వు మాయమై శోకదేవతలా కని పించింది.

మాటల సందర్భంలో సూరిబాబు ప్రసక్తి వచ్చింది. వాడు గౌరమ్మవేపు కన్నెత్తి చూడడంలేదుట-అసలు తమ గుడిసె ఛాయలకే రావడం లేదట-బుద్ధొచ్చుంటుంది వెధవకి.

ఊరు దగ్గర పడింది. వీధి దీపాలు మరింత స్పష్టంగా కన్పిస్తున్నాయి వీరా స్వామి వేగంగా, వుత్సాహంతో నడుస్తు న్నాడు. అతని మనసంతా గౌరమ్మ మీదే వుంది. ఆరునెలలు ఆరు యుగా లుగా గడిచాయి. రోజులు లెక్కపెట్టు కుంటూ, ఆవేదనతో గడిపేశాడు. జైలు వాళ్ళు వారం రోజులు ముందుగానే అతన్ని విడుదల చేశారు.

బయటకొచ్చాక ఆనందం పట్టలేక పోయాడు వీరాస్వామి. పిచ్చిగా రోడ్ల మీద పరిగెత్తాలనిపించింది - గంతులు వేయాలనిపించింది-జానపదాలు పాడాలని పించింది-అవన్నీ చేస్తే పిచ్చెక్కిందని పిచ్చాసుపత్రికి మోసుకుపోతారని భయం వేసి అంత ఆనందాన్ని గుండెల్లోనే దాచేసుకున్నాడు.

రెక్కలు కట్టుకొని గౌరమ్మముందు వాలాలన్పించింది. కాని, పగలు వూళ్ళో కెళ్ళాలన్పించలేదు. అందరూ తనని వింతగా, అసహ్యంగాచూస్తారన్పించింది. అందుకే ఈ అర్థరాత్రి వేళ వూళ్ళోకి బయల్దేరాడు.

కొన్ని నిముషాలు అనంతరం- వూళ్ళోకి అడుగ పెట్టాడు వీరాస్వామి. ఊరంతా నిద్రపోతోంది. అలికిడిలేదు — అంతా నిశ్శబ్దం-!

మట్టి రోడ్డుమీద అడ్డంగా రెండు కుక్కలు పోర్లాడుతున్నాయ్. అతన్ని చూసి అవి అరవడం మొదలెట్టాయ్. వాటి అరుపులు విన్పించుకోలేదతను.

ఎందుకో వూరు కొత్తగా వున్నట్లుంది. ఆరునెలలకే ఏవో మార్పులు గోచరిస్తు న్నాయ్. గౌరి ఏం చేస్తుంటుంది-?

ఇలా హఠాత్తుగా తను రావడం ఆమెకు ఆశ్చర్యంగానే వుంటుంది. ఆనందపడి పోతుంది. తననుకౌగలించుకొని పిచ్చిగా ముద్దులు పెట్టేస్తుంది వెర్రిపిల్ల! త్వరగా యింటికి చేరుకోవాలి. వేగంగా నడుస్తు న్నాడు వీరాస్వామి.

రావిచెట్టు చప్టామీద ఎవరో దగ్గు తున్నారు. అటు చూశాడు. ఎవరో

ముసలివాడు చలికివణికిపోతూ ముడుచుకుని, పడుకొని కనిపించాడు.

పాపం! ఒంటిమీద చొక్కా అయినా లేనట్టుందే, యిక్కడెందుకు పడుకున్నాడు-? ఇల్లులేదా-ఎవరైవుంటారు-? ఈ వూళ్ళో తనకి తెలియని వాళ్ళంటూ ఎవరూలేరే...!

వీరాస్వామి రావిచెట్టు వేపు నడిచాడు, ముసిలివాడు ఇంకా దగ్గుతూనే వున్నాడు. వీరాస్వామి వంగి అతని మొహంలోకి చూశాడు.

స్తంభించిపోయాడు— ఆపై ఆశ్చర్యపోయాడు. తన కన్నతండ్రే. ఈ చలిలో...ఈ రాత్రివేళ...ఈ రావిచెట్టు కింద ఎందుకున్నట్టు-?

"అయ్యా... అయ్యా..." పిలిచాడు. అతను చిన్నగా కదిలాడు.

కళ్ళు తెరిచిచూశాడు. వీధిలైటు కాంతిలో తనమీదకు వంగిన ఆకారాన్ని పోల్చుకొని గభాల్న లేచికూర్చున్నాడు.

"నీవు....నేవేనంట్రా వీరిగా..." గొల్లుమన్నాడతను.

"నేనేనయ్యా...ఏంది....యీదతొంగుండావ్?"

"నువ్వు జయిలుకు యెల్లినకాన్నించీ యిదేరా నా యిల్లు."

"అదేం మనిల్లుందిగా."

"ఆఁ ... ఇల్లువుంది ... ఇంటిలో నీ పెళ్ళామూ వుంది."

"ఏందయ్యా నువ్వనేది!"

"ఉరేయ్! వీరిగా నీ పెళ్ళాం రంపలాడిరా."

"నా పెళ్ళాం...నా గౌరి...ఏవన్నావ్"

"సెపుతారా...నిన్ను జయిలుకి పంపింది

నీ పెళ్ళావేరా...నీ పెళ్ళికంటె ముందు నించి—దానికీ సూరిబాబుకీ సమ్మంధం వుందిరా....ఆళ్ళ బాగోతానికి మద్దెలో నీవడ్డున్నావ్...నిన్ను అడ్డు తప్పించాలని ముందుగానే ఆలోసించుకొని సూరిబాబుమీద యేవో కుంబిసాకులు సెప్పించిరా...నీవు ఆవేశంగా ఆణ్ణి కొట్టేసినవ్ ... జయిలుకి ఎళ్ళిపోయినవ్... జనంలో నీవు నేరగాడివై పోయినవ్... సూరిగాడు పెద్దమడిసైపోయిండు...నీ పెళ్ళాం పతివ్రతైపోయిండి ...”

వీరస్వామి గుండెలు పగిలిపోయాయ్. ఎంత నాటకం ఆడింది!

దాన్ని...దాన్ని చంపేయాలి...దానితో పాటు ఆ సూరిగాడ్ని కూడాపొడిచెయ్యాలి.

“గౌరి యిపుడు యాడుంది?”

“ఇంకేడవుంటుంది...మనింట్లోనే... ఆ సూరిగాడు కూడా వుండే వుంటాడు... వూరంతాసద్దయ్యాక గుడిసెలోదూరాడు ...ఏ తెల్లారో గుడి సొదుల్తాడు...”

వీరాస్వామి యిక వినలేక పోయాడు. ఆవేశంతో గుడిసెవేపు కదిలాడు.

“ఉరేయ్ కొడకోయ్....” వెనుక నుంచి ముసలాడు అరుస్తున్నాడు.

వినిపించుకోలేదు...ఆగలేదు — నడుస్తున్నాడు వేగంగా. కొద్దినిమిషాల్లో గుడిసె ముందునిలబడ్డాడు తలుపుదగ్గరకువచ్చాడు లోపల్నుంచి చిన్నగా నవ్వులు — నిట్టూష్పులు...తలుపు కంతలోంచి చూశాడు. సద్దిగా వెలుగుతున్నలాంతరువెలుగులో ఆ దృశ్యం. చూడలేకపోయాడు. చూరిమీద గడ్డిలోసేకొడవలి చీకట్లో అస్పష్టంగాకనిపించింది. దాన్ని చేతిలోకి తీసుకున్నాడు. ఓ నిముషం ఆగి - గుండెలు నిండుగా వూపిరి పీల్చుకొని, కాలితో తలుపును బలంగా తన్నాడు-తలుపు పెద్దగా శబ్దం చేస్తూ తెరుచుకుంది.

మంచంమీద గౌరి—సూరిబాబు, అదిరిపడి చూశారు. వాళ్ళ గుండెలు ఆగిపోయాయి వీరాస్వామి లోనికి నడిచాడు. ఆమె వణికి పోతోంది భయంతో-చెమటలు కారి పోతున్నాయ్, గభాల్న దుప్పటిని మీదకు లాక్కొని మంచం దిగింది గౌరి.

తన గౌరి!! తను విపరీతంగా ప్రేమించిన గౌరి-తన కళ్ళ ముందు-యిలా...

వీరాస్వామి కొడవలి యెత్తి ఆమె వేపు నడిచాడు. గౌరి కళ్ళలో ప్రాణభీతి స్పష్టంగా అగుపిస్తోంది.

ఆమె మెడ మీద కొడవలి ఆనించాడు.

“వద్దు...వద్దు...” ఆమె చిన్నగా అంటోంది—ఏడుస్తోంది.

సూరిబాబు ఆ అవకాశాన్ని వినియోగించుకొని లుంగీ చుట్టబెట్టుకుంటూ బయటకు పరుగుతీశాడు.

తను తాళికట్టిన గౌరి !!! ఆమె మెడలో మెరుస్తున్న తాళి-దాన్ని అపవిత్రం చేసేసింది. తను కట్టిన తాళికి విలువ లేదు.

వీరాస్వామి ఆమె మెడ మీద కొడవలిని మరింతగా నొక్కి పెట్టాడు. ఆమె భయంతో వొక్క గావుకేక వేసింది.

ఆమె మెడలో మెరుస్తున్న తాళిని కొడవలితో తెంపేశాడు వీరాస్వామి. తాళి వేపొక్క క్షణం చూసి, దాన్ని జేబులో వేసుకున్నాడు.

కొడవల్ని దూరవిడిచేశాడు. బయటకు నడిచి ముందుకు కదిలిపోయాడు.

చీకట్లో అతని ఆకారం అదృశ్యమై పోతోంది.

X



ఉషాకిరణ్ మూవీస్
సుందరి సుబ్బారావు
మయూరి
నిర్మాత
రామోజీరావు
దర్శకత్వం
నరసింహారావు రేలంగి
నిర్వహణ: మిక్కిలినేని జగదీష్‌బాబు మాటలు: ఆదివిష్ణు సంగీతం: సత్యం ఫొటోగ్రఫీ: బి. కోటేశ్వరరావు

రైల్వే జంక్షన్

స్టేషన్ సూపరింటెండెంట్ రంగనాయకులు గత్యంతరంలేక రైల్వే క్వార్టర్స్ నుంచి బయల్దేరి స్టేషన్ చేరుకున్నాడు.

సాధారణంగా అతను ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది వరకూ స్టేషన్లోనే గడుపుతుంటాడు. ఒకోసారి వి.అయ్ పి. లెవరయినా ట్రెయిన్లో వెళ్తేంటే రాత్రి వాళ్ళు వెళ్ళే వరకూ - అంటే రాత్రి పదకొండూ, పన్నెండింటి వరకూ కూడా స్టేషన్లో గడపాల్సిందే! వారం రోజులూ ఇదే కార్యక్రమం.

వారానికో రోజు 'రెస్ట్' తీసుకోవచ్చుగానీ—అది కేవలం అటెండెన్స్‌లో మార్క్ చేయడానికే పరిమితం!

వివిధ డిపార్ట్‌మెంట్స్‌కి చెందిన ఉన్నతాధికారులు (జోనల్ ఆఫీసర్స్) సికిందరా

జరిగిన కథ

చంద్రకళకు రెండు రోజుల్లో అమెరికా డాక్టర్ జస్వంత్‌తో వివాహం జరుగబోతోంది.

విజయవాడ డివిజనల్ మేనేజర్ రావ్ చాలాకాలం తరువాత తనింటికొచ్చిన చంద్రకళను చూసి ఆమె అందానికి ముగ్ధుడయి వివాహం చేసుకోవాలనుకున్నాడు. ముఖ్యంగా తల్లిలేని తన కూతురు సుస్మిత కోసం!

ఆమెతో ఆ విషయం మాట్లాడి ఆమెను ఎలాగయినా ఒప్పించాలనుకుంటున్న సమయంలో సైక్లోన్ ప్రారంభమయింది.

డివిజన్ అంతా అస్తవ్యస్తంగా తయారైన రైళ్ళరాకపోకలను పరివేక్షించడాని అర్జంటుగా కంట్రోల్ ఆఫీస్‌కి వెళ్ళాల్సి వచ్చింది.

సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మహీధర్ రైల్వే స్టేషన్లో తులసిని కలుసుకుంటాడు. ఒకనాటి ఆమె కవ్వింపు, కోరిక, తన పిరికితనం అన్నీ గుర్తుకొస్తాయ్.


తన భార్య ఎలాగూ పుట్టింటికి వెళ్ళింది. ఆమెను తన క్వార్టర్స్‌కి తీసుకెళ్ళి తను ఇప్పుడు చాలా ధైర్యవంతుడినని ఋజువుచేయాలనుకున్నాడు. కానీ అంతలోనే సైక్లోన్! అర్జంటుగా కంట్రోల్ ఆఫీస్ వెళ్ళాల్సి వచ్చింది.

ఇక చదివేయండి

బాద్ నుంచి ఇన్‌స్పెక్షన్‌కి వచ్చినప్పుడు సరేసరి! వాళ్ళ *సెలూన్లను తిరిగి సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ తగిలించేవరకూ ప్లాట్‌ఫారం మీద గడపాల్సిందే!
అలా ఆ అధికారులున్నంత సేపూ వారినంటిపెట్టుకుని, వారికావలిసిన భోజనం ఇతర సౌకర్యాలనూ సమకూర్చకపోతే ఆ స్టేషన్ సూపరింటెండెంట్‌ని అసమర్థుడిగా భావించి బదిలీలు చేయడం జరుగుతూంటుంది ఒక్కోసారి!
అందుకే రంగనాయకులు ఆవిషయంలో చాలా సమర్థవంతుడిగా పేరు తెచ్చున్నాడు.
రెయిన్‌కోట్, రెయిన్ షూ ఉన్నా కూడా స్టేషన్ చేరుకునేలోపల యూనిఫారం కోటూ, పాంటూ కూడా కొంత వరకూ తడిసి పోయినయ్.
సెకండ్ క్లాస్ వెయిటింగ్ హాల్ చేరుకున్నాక రెయిన్ కోటు, టోపితీసి చేత్తో పట్టుకున్నాడతను.
రెయిన్ కోటు నుంచి వర్షపు నీరు బొట్లు బొట్లుగా కిందకు కారుతోంది. ఓ చేత్తో కర్చీఫ్ తీసి మొఖం తుడుచుకుని లోపలకు నడవసాగాడు. హాల్ అంతా ప్రయాణీకులతో క్రిక్కిరిసిపోయి ఉంది. నడిచేందుకు ఏమాత్రం సందు దొరకటంలేదు తన తెల్లని యూనిఫారం చూసి ఎలాగోలా అవస్తలుపడి త్రోవ ఇస్తున్నారు గానీ అదే మరోకరయితే స్టేషన్లో కెళ్ళడం అసాధ్యం!
"ఈసారికూడా- చాలా పెద్ద సైక్లోన్ వచ్చేట్లుంది" అనుకున్నాడు రంగనాయకులు బహుశా 1978లో కాబోలు! 78లోనేనా? సెవెంటీనైనా? గేటు దగ్గర "గుడ్ ఇవినింగ్ సార్" అన్నాడు ఓ మూల స్టూల్ మీద ముడుచుకు కూర్చున్న టికెట్ కలెక్టర్ లేచినిలబడుతూ.
రంగనాయకులు ఛటుక్కున 1978లో నుంచి ప్రస్తుతానికి కొచ్చేశాడు.
"వాటీజ్ దట్?" అనడిగాడు టి.సి.ని.
"గుడ్ ఈవినింగ్ సార్!"
"వాట్ గుడీవినింగ్?" అర్థంగాక అడిగాడు రంగనాయకులు.
టి.సి. ఖంగారుపడ్డాడు.
"అదేసార్! విష్‌చేస్తున్నాను—"
"విష్ చేస్తున్నావా? ఓ! ఓకే! ఓకే! దట్సాల్‌రైట్! ఆల్‌రైట్! గుడీవినింగ్?" అనేసి లోపలకు నడిచాడు.
లోపల కూడా 'వన్—ఏ' ప్లాట్‌ఫారం అంతా జనం నిండిపోయి ఉన్నారు. ప్లాట్‌ఫారం లైట్లన్నీ గుడ్డిగా వెలుగుతున్నాయి!

---

* రైల్వే ఆఫీసర్లు సుఖంగా ప్రయాణం చేసేందుకని కిచెన్, బాత్‌రూమ్, బెడ్ రూమ్, డ్రాయింగ్ రూమ్ లాంటి అనేక సదుపాయాలతో తయారు చేయబడ్డ కోచ్‌లను సెలూన్స్ అంటారు.



"జెనరేటర్ కరెంట్ అన్నమాట!" అనుకుంటూ మెట్లెక్కి నెంబర్ ఫైవ్ ప్లాట్ ఫారం చేరుకున్నాడతను.

ఆ ప్లాట్ ఫారంమీద కూడా ప్రయాణీకులు క్రిక్కిరిసిపోయి ఉన్నారు. గాలివేగానికి వర్షం ప్లాట్ పారమంతా తెరలు తెరలుగా విసిరికొడుతోంది. జల్లు కొట్టినప్పుడల్లా వెనక్కి వెనక్కి జరగడానికి ప్రయత్నించి కుదరక వర్షంలో తడిసిపోతున్నారు.

రంగనాయకులు నాలుగడుగులు వేసేసరికి ఓ వ్యక్తి ఎదురుపడ్తూ "హలో" అన్నాడు ఆగిపోయి చిరునవ్వుతో.

రంగనాయకులు అతనివంక పరీక్షగా చూశాడుగానీ అతనెవరో ఏ మాత్రం తెలీలేదు.

అయితే ఆ విషయం బయటపడకుండా "హలో-హలో" అన్నాడు చిరునవ్వు నటిస్తూ.

"అంతా బావున్నారా?" అడిగాడతను.

రంగనాయకులు ఇంకా అతనిని గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అతనిమొఖం ఇంతకు ముందెక్కడో చూసినట్లేఉంది! ఎక్కడా అనేదే తెలీటంలేదు.

"అ ఆ! బాగానే ఉన్నాం!" అన్నాడు చాలా మామూలుగా మాట్లాడానికి ప్రయత్నిస్తూ.

ఉన్నత మార్గం

అడవి బాతులు కొన్ని ఆకాశమార్గాన ఉత్తర ప్రాంతాలకు ఎగిరిపోతున్నాయి. అవి అలా ప్రయాణం చేస్తుంటే క్రిందనున్న కొన్ని ఊరబాతులు వాటి దృష్టి నాకర్షించాయి. అందులో ఒక అడవి బాతు తన గుంపును వదలి క్రిందకు దిగి ఊరబాతులతో కలసి కొంతసేపు గడిపి, ఎగిరిపోయింది. మరుసటి రోజు కుడా వచ్చి ఇంకా ఎక్కువకాలం వాటితో గడిపి ఆహారం కూడా ఆరగించింది. కాపు యొక్క పెరటిలో ఏ భయం లేకుండా సంచరించవచ్చుననే కోరికతో ఆ అడవి బాతు వేసవి అంతా ఊరబాతులతోనే గడిపింది. వేసవి గడిచి, ఆకురాలే కాలంలో దక్షిణ ప్రదేశాలకు తరలి వెళ్ళే తన స్నేహితుల పిలుపు విని వాటితో పాటు పైకెగరాలని ప్రయత్నించినపుడు ఆ పని దానికి కష్టంగా తోచింది. ఇంత కాలం చీకూ, చింతా లేకుండా కడుపునిండా మేత తిన్నందువల్ల దాని శరీరం బరువెక్కి అది ఎగిరే శక్తిని కోల్పోయింది.

చలికాలం గడిచి తిరిగి వసంతం ప్రారంభమవగానే తిరిగి తన పాత స్నేహితులను చూచింది. రెక్కలు విదిల్చి, కళ్ళు చిట్లించిందిగాని ఏమాత్రం పైకెగిరే ప్రయత్నం చేయక ఊరుకుంది. ఇంకా కొద్ది కాలం గడిచాక తల పైకెత్తి చూచేదిగాని, పైకెగరటానికి ఆసక్తి చూపేది కాదు.

ఉన్నతమైన ఆశయాలతో ఉన్నత శిఖరాగ్రములో దేవునితో సహవసించే దేవుని బిడ్డా! నీ తిన్నని మార్గమును విడిచి, నీ ఉన్నత ఆశయాలను వదలి సర్వోన్నతుడైన దేవుని సన్నిధి నుండి దూరంగా తొలగిపోయి ఆ దివ్య ప్రయాణికులకు దూరంగా, క్రింద అగాధపు లోయల్లో కొంతసేపు గడిపి, ఆనందించి, తిరిగి ఉన్నత శిఖరాలనందుకుంటాననుకోవటం ఎంత వెర్రితనం ఉన్నతమైన వాటి నుంచి నీ దృష్టిని మరల్చి క్రింద చూపులు చూచినపుడు నీ పతనం తప్పదు.

"ఇప్పుడే బండి దిగాను! ఏ ఎస్సెమ్ నడిగితే ఇంటిదగ్గర ఉన్నారని చెప్పారు–" చెప్పాడతను.

"అవునవును! ఇంతవరకూ ఇంటిదగ్గరే ఉండి, ఇప్పుడే వస్తున్నాను–" ఇంకా ఆలోచిస్తూనే అన్నాడు రంగనాయకులు.

హఠాత్తుగా అతనికి గుర్తుకొచ్చేసింది.

"అవును! ఇతను మరెవరోకాదు! తనతోపాటు గుంటకల్ స్టేషన్లో పనిచేసిన టి. యక్స్. ఆర్ (ట్రైన్ ఎగ్జామినర్)

తామిద్దరూ చాలా క్లోజ్‌గా ఉండేవారక్కడ ఉన్నప్పుడు. తనకక్కడి నుంచి బదిలీ అయిపోయాక కాంటాక్ట్స్ పోయినయ్.

అంతమంచి ఫ్రెండ్‌ని గుర్తుపట్టకుండా ఇంతసేపు ఏడిపించిన తన మతిమరుపురోగం మీద ఎక్కడ లేని కోపం వచ్చిందతనికి.

"వసుమతి ఎలావుంది?" అడిగాడతను.

రంగనాయకులికి ఆశ్చర్యం వేసింది. గుంటకల్ వదలి ఇంతకాలమయినా తన కూతురు వసుమతిని అతడు పేరుతోసహా గుర్తుపెట్టుకొన్నాడే! హాట్సాఫ్టు హిజ్ మెమొరీ పవర్!

"బాగానే ఉంది!"

"ఏం చదువుతోందిప్పుడు?"

"సెవెన్త్‌క్లాస్!"

"రాజేశ్వరి హెల్త్ బావుందా?"

రంగనాయకులికి ఆశ్చర్యం కలిగింది! తన భార్య రాజేశ్వరికి హెల్తు బాగోకపోవటం గురించి ఇతనికి ఎలా తెలుసు? హెల్త్ బాగోకపోవటం ఈమధ్య జరిగిన విషయం! మరి ఇతనికెలా తెలిసింది? అదీగాక తన భార్యను పేరుతో వ్యవహరిస్తాడేమిటి?

"రాజేశ్వని చూడాలనే వచ్చాను! దాంతోనే నాకు మొదటి నుంచీ ఎక్కువ ఎటాచ్‌మెంట్ కదా–"

రంగనాయకులకు కోపం ముంచుకొచ్చింది. ఎంత ప్రాణస్నేహితుడయినా తన భార్యను "అది-ఇది-" అంటాడా? అక్కడికి చాలనట్లు రాజేశ్వరితో వీడికి ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉందా? అంటే దీనర్థం ఏమిటి? నో! వీడికి గట్టిపాఠం చెప్పేయ్యాలిప్పుడే!

"సీ, మిస్టర్ నీకు మేనర్స్ ఉందా?"

అతను చిరునవ్వు నవ్వాడు.

"ఎందుకు? కొంచెం అప్పు కావాలా?"

రంగనాయకులకు ఒళ్ళు మండిపోయింది.

"గెటవే ఫ్రమ్ దిస్ ప్లేస్!" అన్నాడు పిడికిళ్ళు బిగిస్తూ.



అతను గట్టిగా నవ్వేశాడు. "ఆల్ రైట్ వెళ్తాను! కానీ నేనెవరనుకుంటున్నావో కొంచెం చెప్పు చూద్దాం!" అన్నాడు నవ్వాపుకుంటూ.

రంగనాయకులు అతని పేరేమిటా అని త్వరత్వరగా ఆలోచించాడు గానీ ఏమీ ఉపయోగం లేకపోయింది. మనుషులే గుర్తు ఉండరు తనకి! అలాంటిది పేర్లు గుర్తుంటాయా? ఒకరోజు షాపులో ఫాన్ కొనుక్కొచ్చాడు తను. తీరా కొనుక్కొచ్చిన రెండో రోజే అది వెనక్కు తిరగటం ప్రారంభించింది. ఆ ఫాన్ రిటర్న్ చేద్దామని అదేరోజు ఆ షాపుకి బయల్దేరాడు మళ్ళీ. మార్కెట్ అంతా తిరిగినా ఏ షాప్‌లో కొన్నాడో తనకు గుర్తుండి ఏడుస్తేగా!

"మీరు కొన్న బిల్లులో షాపు అడ్రెసుంటుంది కదా! అది చూడండి!" అన్నాడు ఓ షాపతను. వెంటనే రిక్షాలో ఇంటికి పరుగెత్తి ఆ బిల్లుకోసం వెతకటం ప్రారంభించాడు. ఇప్పటికి మూడేళ్ళయింది! ఇంతవరకూ ఆ బిల్లు దొరకలేదు. అదెక్కడ పెట్టాడో మర్చిపోయాడు! ఇప్పుడు ఇంకా వెతుకుతూనే ఉన్నాడు. ఆ ఫాన్ ఇంకా వెనక్కు తిరుగుతూనే ఉంది.

హఠాత్తుగా రంగనాయకులకు అనుమానం వచ్చింది.

ఫానేనా చెడిపోయింది? లేక గ్రైండరా? తను బిల్లుకోసం వెతుకుతున్న మాట నిజమేగానీ అది ఫాన్ బిల్లా, గ్రైండర్ బిల్లా?

ఆ విషయం ఇప్పుడు ఆలోచించడం అనవసరం అనిపించిందతనికి.

ముందు ఈ ఎదురుగ్గా ఉన్న వాడి పేరు గుర్తుకి తెచ్చుకోవాలి! మరోసారి అతని ముఖంలోకి చూశాడు రంగనాయకులు. ముఖం బాగా పరిచితమయినదే! తప్పకుండా గుంటకల్ ఫ్రెండే అయ్యుంటాడు. అనుమానం లేదు! ఎటొచ్చీ పేరు గుర్తు రావటం లేదు. అయితే ఆ విషయం ఒప్పుకోవటం తనకిష్టం లేదు.

"ఎవరివో ఆ మాత్రం గుర్తుపట్టలేననుకోకు! గుంటకల్‌లో అంతకాలం కలసి ఉండటం గుర్తు లేదనుకున్నావా?"

అతను విరగబడి నవ్వేశాడు!

"మతిమరపు చక్రవర్తి అని అందుకే రాజేశ్వరక్క నీకు బిరుదిచ్చింది బావా! నీ సొంత బావమరిదినే గుర్తుపట్టలేదంటే నీ మతి మరుపుకి నా జోహార్లు! ముందు ఇంటికెళ్తాను! ఇక్కడే ఉంటే వాకసలు బామ్మరుదులు ఉన్నారా అని కూడా ఆలోచిస్తావ్ నువ్వు!" అనేసి సూట్‌కేస్‌తో చకచక అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడతను.

రంగనాయకులకు ఛటుక్కున గుర్తు కొచ్చేసింది.

అవును! అతను తన మూడో బావమరిది! అతను ఆర్మీలో పనిచేస్తుండటంవల్ల చాలా తక్కువసార్లు కలుసుకోవడం జరుగుతుంది. అందుకే మతిమరుపు తననలా మోసగించింది.

తనలో తనే నవ్వుకుని ముందుకి నడవసాగాడతను.

విసిరిగొట్టే గాలి, పెద్ద శబ్దంతో పడుతున్న వర్షం! జనం రణగొణ ధ్వనులు - ఆ వర్షపు జల్లుకి అందకుండా గోడకు ఆనుకుని, ముడుచుకూర్చున్న ఏడేళ్ళ కుర్రాడి మీద రంగనాయకుల దృష్టి పడింది.

బాగా మురికి పట్టిపోయి, చిరుగులు కనబడుతున్న చొక్కా, నిక్కరూ, దుమ్ము కొట్టుకు పోయిన జుట్టు - స్టేషన్లో అందరికి వాడి రూపం పరిచితమే! రైల్వే స్టాఫ్ అందరి బూట్లూ పాలిష్‌చేసి ఆ డబ్బుతో పొట్టపోసుకుంటూంటాడు. ప్లాట్‌ఫారం మీదే తిరగడం, అక్కడే భోజనం చెయ్యడం, అక్కడే పడుకోవడం- ఇంతే వాడి ఎడ్రస్! అంతకు మించి ఎవరికీ ఏమీ తెలీదు. రంగనాయకులకు వాడి మీద జాలి! ఆ జాలితోనే తన బూట్లూ పాలిష్ కిచ్చి వాడికి డబ్బు ఇస్తుంటాడు.

"అరేయ్! శీనూ...." పిలిచాడు రంగనాయకులు.

వాడు ఉలిక్కిపడి రంగనాయకులు వేపు చూశాడు. వాడి కళ్ళల్లో ఎక్కడలేని ఆనందం కనిపించింది. పక్కనున్న సంచి భుజానికి తగిలించుకుని చేతికి పాలిషింగ్ బ్రష్ తీసుకొనిపరుగుతో దగ్గర కొచ్చాడు.

"ఇక్కడ కూర్చున్నావేంట్రా?"

"వర్షం కద్సార్ ఎవరూ పాలిష్ చేయించుకోవటంలేదు."

"మరి అన్నం తిన్నావా?"

"ఇంకొక్క నలభై పైసలు తక్కువయిందిసార్! అదిదొరగ్గానే తినేస్తాను!"

రంగనాయకులు జేబులోనుంచి నలభై పైసలు తీసి వాడికిచ్చాడు. వాడు జేబులో వేసుకున్నాడు ఆనందంగా. రంగనాయకులు రెండడుగులు వేశాడో లేదో వెనకే వచ్చాడు.

"నాపేరు శీను కాద్సార్!"

"కాదా?" ఆశ్చర్యంగా అడిగాడు రంగనాయకులు.
"కాద్సార్! రాజు!"
"ఓ! అవునవునాౕ! మర్చేపోయాను! రాజుకదూ!" రంగనాయకులుకి నవ్వొచ్చింది. పేరు విషయంలో తనకెంత మతిమరుపో వాడు అంత ఖచ్చితం! ప్రతిసారీ తను ఏదొక పేరు పెట్టి పిలవటం, వాడు తనను సరిజేయటం మామూలైపోయింది. వాడు జనాన్ని తప్పించుకుంటూ కాంటీన్‌వేపు దూసుకుపోతున్నాడు.
రంగనాయకులుకి గుండెల్లో ఓ జ్ఞాపకం కలుక్కుమంటూ కదిలింది.
తమ బాబిగాడికి కూడా ఇదే వయసుండేది. వాడున్నట్లయితే అదే! ఆ మానసిక మయిన వ్యధే-ఆ వయసు కుర్రాళ్ళను చూసినప్పుడల్లా పడగవిప్పి వారికి దగ్గర యేలా వారిని ప్రేమగా అప్యాయంగా పలుకరించేలా, ఆదుకునేలా చేస్తుంది. ఆలో చనల్తో ప్లాట్‌ఫారం చివరికంటా వచ్చేశాడు రంగనాయకులు. ఒక్కసారిగా వర్షపు జల్లు విసిరి మొఖం మీద కొట్టేసరికి స్పృహలోకొచ్చేడు.
"అవును తనిక్కడి కెందుకొచ్చినట్లు?
సాధారణంగా ఆఫీసర్స్ ఎవరయినా 'ట్రెయిన్‌కెళ్తోందే' స్టేషను కొస్తారుగానీ ఇవాళ ఆఫీసర్లెవరూ లైన్ మీద వెళ్తోన్న గుర్తులేదే!
ఎంత ఆలోచించినా తను స్టేషన్ కెందుకొచ్చిందీ గుర్తురావటంలేదతనికి. ఇలాంటి సమయాల్లో స్టేషన్ మాస్టర్ ఆఫీస్ కెళ్ళటమే శరణ్యం.
ఏ ఎస్సెమ్మే చెప్తాడు తనెందుకొచ్చిందీ, ఎందుకు రావల్సి వచ్చిందీ!
ఓసారిలాగే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్‌ని రిసీవ్ చేసుకోడానికని తెల్లారు జామునేలేచి స్టేషన్ కొచ్చాడు. తీరా స్టేషన్ కొచ్చాక ఆ విషయం మర్చిపోయి తన రూమ్‌కి కెళ్ళి కూర్చున్నాడు. సి.వో.పి.యస్ రావటం, సీనియర్ డి.వో.యస్ మహీధర్ ఆయనను రిసీవ్ చేసుకోవటం అందరూ కలిసి బయటికి కెళ్ళిపోవటం అంతా జరిగాక అప్పుడు ఏఎస్సెమ్ గుర్తుచేశాడు ఆ విషయం. ఆ తరువాత సీని యర్ డి.వో.యస్. తనను నానా చివాట్లు వేశాడు.
ఇంకోసారి డి.ఆర్.ఎమ్ చాంబర్‌లో మీటింగుకని బయల్దేరి ఆఫీస్‌కెళ్ళి అక్కడి వరండాలో నిలబడి తనెందుకెళ్ళిందీ మర్చిపోయాడు. ఏదో అతి ముఖ్యమయిన పనిమీద వచ్చాడని మాత్రం తెలుసు! కాని అదేమిటో గుర్తొచ్చి చావదు. తన అవస్థ భగవంతుడికే తెలియాలి! ఆఫీసర్లందరి రూమ్‌లు, కారిడార్లూ, రెస్ట్‌హౌస్‌లూ అన్నీ తెగ తిరిగాడు, ఎవరయినా ఏమయినా చెప్తారేమోనని. ఆఖరికి మీటింగు మొదలయిన అరగంటకు డి. సి. యస్. ఏదో పనిమీద బయటకొచ్చి తనను చూసి చివాట్లు వేసి లోపలికి తీసుకుపోయాడు.
ప్లాట్‌ఫారం స్పీకర్స్‌లో నుంచి ఎనౌన్సర్ గొంతు వినబడుతోంది. సైక్లోన్ వెదర్ వల్ల ఎన్ని బళ్ళు ఎంత ఆలస్యంగా నడుస్తోందీ వివరంగా చెప్తోందామె.
"గుడ్‌ఈవినింగ్ సార్!" అన్నాడు ఏఎస్సెమ్ వెంకటేశ్వర్రావ్.

"గుడీవినింగ్!"

"ట్రాక్స్ అన్నీ ఫెయిలయి పోయాయండీ! చాలా గొడవగా ఉంది యార్డంతా!"

"ఐసీ?" అన్నాడు రంగనాయకులు "ఎస్. అండ్ టి. స్టాఫ్ ఎటెండవుతున్నారా?"

"అవుతున్నారు!"

హఠాత్తుగా రంగనాయకుల బుర్రలో మెరుపు మెరిసింది.

అవును! తనను వెంటనే స్టేషన్ కెళ్ళమని సీనియర్ డి.ఓ.యస్. మహీధర్ ఫోన్‌లో చెప్పారు.

రంగనాయకులు ముఖంలో వెయ్యి బల్బులు వెలిగినంత కాంతి వెలిగిపోయింది. కానీ అంతలోనే మరో అనుమానం ప్రవేశించి ఆ బల్బులన్నీ ఫ్యూజ్ అయేలా చేసేసింది. సీనియర్ డి.ఓ.ఎస్ స్టేషన్‌కి వెళ్ళమని చెప్పిన మాట నిజమేగాని, ఎందుకు వెళ్ళమన్నట్లు? ఏం పని తన కిక్కడ?

ఎడ్వాన్స్ డయిరీ తీసుకుని ఆ రోజు ఎంట్రీస్ అన్నీ పరీక్షగా చూశాడు. ఆఫీసర్లు గానీ, వి.ఐ.పీ లు గానీ ఎవ్వరూ వెళ్ళటం లేదు-రావటంలేదు! మరెందుకు...

లేచి మళ్ళీ ప్లాట్‌ఫారం మీదకొచ్చి నిలబడ్డాడతను.

సరిగ్గా అప్పుడే ఫుల్‌సూట్‌లో ఓ వ్యక్తి చిరునవ్వుతో పలకరించాడు.

"గుడ్‌మాణింగ్!"

అతని చిరునవ్వు చూడగానే తక్కున లైటు వెలిగింది మెదడులో. ఆ! ఈయననే కలుసుకోమని ఫోన్‌చేసి ఉంటారు తనకి! అందుకే తనిక్కడి కొచ్చాడు. అతను బహుశా ఏ రైల్వేబోర్డు మెంబర్ తాలూకూ బంధువో అయుంటాడు. ఉన్నత రైల్వే అధికారుల బంధువులకూ, స్నేహితులకూ రిజర్వేషన్‌లు, భోజన ఫలహారాల లాంటి సకల సౌకర్యాలూ సమకూర్చడం తనకు కొత్తేమీ కాదు.

"పదండి! నా రూమ్‌కో కూర్చుందాం!" అన్నాడు రంగనాయకులు ఆ వ్యక్తితో.

"థాంక్యూ!" అన్నాడతను.

ఇద్దరూ రూమ్‌కి చేరుకున్నారు.

అప్పుడు గుర్తుకొచ్చింది రంగనాయకులకి! రూమ్ తాళంచెవి ఏఎస్సెమ్ ఆఫీస్‌లో ఉంటుంది. పోర్టర్ ఎవర్నయినా పంపించి "కీ" తెప్పించాలని పోర్టర్ కోసం ప్లాట్‌ఫారమంతా కలియచూశాడతను. ఎదురుగ్గా టార్చ్‌లైట్ పట్టుకుని నిలబడ్డ కాకీబట్టల వ్యక్తిని చూడగానే గుర్తు పట్టేశాడు.


అతను టి.యక్స్‌నర్ కళాసీ!

"ఇదిగో! ఇలారా" అతనిని పిలిచాడు రంగనాయకులు.

అతను దగ్గరి కొచ్చాడు.

"ఏఎస్సెమ్ నడిగి నా రూమ్ "కీ" తీసుకురా, త్వరగా!"

అతను అక్కడినుంచి కదల్లేదు.



"త్వరగా వెళ్ళు! అలా చూస్తావేంటి గుడ్లగుబలాగా! వెళ్ళు!" కోపంగా అన్నాడు రంగనాయకులు.

అతను వెళ్ళలేదు సరికదా కోపంగా మొఖం పెట్టి రంగనాయకుల్ని తినేసేట్లు చూశాడు. "నీ రూమ్ "కీ" నేనెందుకు తెచ్చివ్వాలి?"

రంగనాయకులు మండిపడ్డాడు ఒక్క క్లాస్‌ఫోర్ వర్కర్ కూడా ఇంతవరకూ ఎప్పుడూ తసనెదిరించి మాట్లాడలేదు. చెప్పిన పని నిశ్శబ్దంగా చేసేయడమే.

"ముందు వెళ్ళి "కీ" తీసుకురా! లేకపోతే సస్పెండ్ చేస్తాను."

అతను అదిరిపడ్డాడు. "వ్వాట్? సస్పెండ్ చేస్తావా? వాట్ నాన్సెన్స్ యూఆర్ స్పీకింగ్ నేనెవరనుకుంటున్నావ్?"

రంగనాయకులకు అనుమానం వచ్చింది. అతను నిజంగా కళాసే అయినట్లయితే అలా మాట్లాడడు! అదీ ఇంగ్లీష్‌లో! కానీ మరి అతను తనకు బాగా తెలిసిన కళాసీగానే అనిపిస్తున్నాడే!

"నువ్వు 'టీఎక్సార్' కళాసీ కాదూ?"

"పిచ్చి వాగుడు వాగవద్దని సెకండ్ వార్నింగిస్తున్నాను! నేను ఫారెస్ట్ రేంజర్ని! టీయక్సార్-గీయక్సార్ కళాసీని కాదు!"

రంగనాయకులు ఖంగారు పడ్డాడు.

"ఓ! అయామ్ సారీ!" అన్నాడు తడబడుతూ.

"ఐ విల్ మేక్ యూ ఫీల్ సారీ ఫరెవర్! టేక్కేర్?" అనేసి అక్కడినుంచి వెళ్ళిపోయాడతను.

ఈలోగా ఏ ఎసెమ్మే పోర్టర్‌తో 'కీ ఇచ్చి' పంపించాడు.

ఇద్దరూ లోపలికెళ్ళి కూర్చున్నారు. లోపల బాగా వెచ్చగా ఉంది.

"కాఫీ తీసుకుంటారా?" అడిగాడు రంగనాయకులు ఆ వ్యక్తిని.

"ఓ! ఈ వెదర్‌లో వేడికాఫీ సూపర్బ్‌గా ఉంటుంది!" అన్నాడతను. కాఫీ,

స్నాక్స్ పోర్టర్‌ద్వారా ఆర్డర్ చేశాడు రంగనాయకులు. పెద్ద కెరటంలా జోరబడ్డ గాలికి తలుపులు విరిగిపోయేంత శబ్దం చేస్తూ గోడకు కొట్టుకున్నాయ్.

"సైక్లోన్ మూలాన బళ్ళు చాలా లేటవుతాయనుకుంటాను-" అన్నాడా వ్యక్తి.

"అవును! మీరెక్కడికి వెళ్ళాలి?"

"ఢిల్లీ!"

"రిజర్వేషన్ ఉందా?"

"లేదండీ! అదే వర్రీగా ఉంది-"

"డోంట్ వర్రీ! అయ్ విల్ ఎరేంజ్!" అన్నాడు రంగనాయకులు.

"థాంక్యూ!" అంటూ తన జేబులోనుంచి టికెట్ తీసి ఇచ్చాడతను టికెట్ తీసుకుని తనేస్వయంగా హెడ్‌టికెట్ కలెక్టర్ దగ్గరకెళ్ళి, రిజర్వ్ చేయించి తిరిగివచ్చాడు. ఇద్దరూ కాంటీన్ బేరర్ తెచ్చిన స్నాక్స్ తీసుకుని 'టీ' తాగారు.

"ఇంకవస్తాను! చాలా థాంక్స్!" అన్నాడావ్యక్తి.

"దట్సాల్ రైట్! బై దిబై బోర్డ్‌లో మీరెవరి తాలూకా?"

బోర్డ్ మెంబర్లను గానీ, ఇతర ఉన్నతాధికారులనుగానీ ఈ విధంగా ఎప్రోచ్ అయితే తనకు వెంటవెంటనే ప్రమోషన్లు దొరకడం చాలా తేలిక!

"బోరా! బోర్డేమిటి?" అడిగాడావ్యక్తి ఆశ్చర్యంగా.

"మీరు రైల్వేబోర్డ్ మెంబరు తాలూకూ రిలేషన్ కాదూ?"

"తాలూకూ లేదు, డిస్ట్రిక్టూలేదండీ! నాకు వాళ్ళెవ్వరూ తెలీదు!"

"అయితే మీరు రైల్వే ఆఫీసరు గారి బంధువా?"

"నాకెవరూ తెలీదండీ! నేను కొబ్బరిపీచు వ్యాపారం చేస్తూంటాను. మా ఊరు పాలకొల్లు!"

రంగనాయకులు నివ్వెరపోయాడు. మరుక్షణం అతనిమీద కోపం ముంచుకొచ్చింది.

"మరి ఇందాకటినుంచీ ఆ విషయం చెప్పవేం?"

"మీరు అడగలేదుగా?"

"అడిగేదేమిటి? కాఫీలూ గోంగూరా తెప్పించి, నేనే స్వయంగా రిజర్వేషన్ ఏర్పాటు చేస్తూంటే తెలీలేదూ? అడ్డమయిన పీచువ్యాపారం వాళ్ళకూ సత్కారాలు చేయటానికి ఇదేం ధర్మశాల అనుకున్నావా?"

"ధర్మశాలో పర్ణశాలో నాకు తెలీదు! మీ రైల్వేలో సంవత్సరానికోసారి "కర్టెసీ వీక్" చేస్తారు కదా! ఆ వారంరోజులూ ప్రయాణీకులను ఎంతో గౌరవంగా చూస్తారన్న విషయం నాకే అనుభవపూర్వకంగా తెలుసు! ఇలా ప్రయాణీకులకు కాఫీ, భోజనం వగైరాలు ఏర్పాటు చేసి రిజర్వేషన్లు కూడా అడక్కుండానే చేయించడం "కర్టెసీ వీక్" లోని కొత్త కార్యక్రమం అనుకున్నాను-"

"చాల్చాల్లే వెళ్ళు! ప్రతి వాడికి సంపదొస్తే చాలు చంక ఎక్కేయటం అలవాటయిపోయింది!"

"వెళతాంలేవయ్యా! వెళ్ళక ఈ బోడిస్టేషన్లో ఎవడూ తిష్టవేసుక్కూచోడు!" విసురుగా బయటికి వెళ్ళిపోయాడతను.
రంగనాయకులు అతను వెళ్ళిపోగానే కుర్చీలో వెనక్కువాలి కళ్ళు మూసుకుని ఆలోచనలో పడ్డాడు.
అవును! తను ఇంతకూ స్టేషన్ ఎందుకొచ్చినట్లు?

○ ○ ○ ○

హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్ దాని వెనుకే ఢిల్లీ-మద్రాస్ జనతా ప్లాట్‌ఫారాల మీదకు వచ్చి ఆగినయ్.
అప్పటికే టైమ్ పన్నెండవుతోంది.
కాబిన్ 'ఏ ఎస్సెమ్ విశ్వనాథం గడియారం వంక చూస్తూ కూర్చున్నాడు. సరిగ్గా ఒంటిగంటవరకూ రిలీవర్ కోసం ఎదురు చూస్తాడు తను ఇంతగాలీ వానలో రిలీవర్ ఎలా వస్తాడు? రాడని తనకు తెలుసు! అయినా వెయిట్‌చేసి-ఒంటిగంటకు స్టేషన్ సూపరింటెండెంట్‌కి ఫోన్‌చేసి చెప్పేస్తాడు-తనిక డ్యూటీ చేయబోవటంలేదని!
దాంతో తిక్క వదలిపోతుందందరికీ ఎంతసేపూ ఎడ్మినిస్ట్రేషన్‌కి హెల్ప్ చేయాలి అని నీతులు చెప్పేవాళ్ళేగానీ-ఏదయినా కొంపలమీదకువస్తే ఆఫీసర్లెవ్వరూ సహాయం చేయరు.
1966 లో ఏమయింది?
జి.టి ఎక్స్‌ప్రెస్ మరో బండిఉన్న లైన్‌మీదకొచ్చి ఢీకొంది. తన కొలీగ్ సత్య వేదాంతరావ్ డ్యూటీలో ఉన్నాడప్పుడు తను క్వార్టర్స్‌లో రెస్ట్ తీసుకుంటున్నాడు. సత్య వేదాంతరావ్ చాలా వర్రీస్‌లో ఉండటం తనకు తెలుసు. ఆ చిన్న స్టేషన్లో స్కూలు లేదు. హాస్పిటల్ లేదు. మార్కెట్ లేదు. ఏం కావాలన్నా అన్నిటికీ వందకిలోమీటర్ల దూరంలో ఉన్న టౌన్‌నుంచి తెచ్చుకోవలసిందే! అందుకని అతని భార్యా పిల్లలను ఆ టౌన్‌లోనే ఉంచాల్సి వచ్చింది. అంతకుముందు నాలుగురోజుల క్రితం అతనికి కంట్రోల్ ఫోన్‌లో ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. అతని కూతురికి జ్వరంగా ఉందనీ, హాస్పిటల్లో చేర్చారనీనూ! అప్పటినుంచి లీవ్ కోసం ప్రయత్నించసాగాడతను. డి.పి.ఒ. కీ డి.ఒ.ఎస్. కీ మెసేజస్ ఇచ్చాడు లీవ్ కోసం! కానీ ఆ మెసేజ్‌లకు జవాబే లేదు. మూడో ఏఎస్సెమ్ లేకపోవటంవల్ల రోజుకి పన్నెండు గంటల డ్యూటీ చేస్తున్నారు.
ఆ సమయంలో ఘోరం జరిగిపోయింది.
జి.టి. ఎక్స్‌ప్రెస్ పక్క స్టేషన్ వదలగానే సత్యవేదాంతరావ్ లూప్ లైన్ రిలీజ్ ఇచ్చాడు. కానీ సిగ్నల్ పరికరాల లోపంవల్ల కాబిన్‌లో మెయిన్ లైన్ ఇండికేషన్ కనిపించింది కాబిన్‌మన్‌కి. ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ అన్నీ సాధారణంగా మెయిన్ లైన్‌మీద వెళ్తాయి కాబట్టి, అలవాటు చొప్పున మెయిన్ లైన్ సిగ్నల్ ఇచ్చేశాడతను.

మరుక్షణంలో పెద్ద శబ్దం—దాని వెనుకే ఆ చీకట్లో ప్రయాణీకుల కేకలు, ఏడుపులు హాహాకారాలతో స్టేషనంతా మోగిపోయింది.

క్వార్టర్స్‌నుంచి తను పరుగుతో స్టేషన్‌కి చేరుకున్నాడు. సత్యా వేదాంతరావ్ స్టేషన్ బయట ప్లాట్‌ఫారం మీద నిలబడి ఉన్నాడు. ఏమీ మాట్లాడలేకపోతున్నాడు. కొద్ది గంటలపాటు మాట పోయిందతనికి. తనే కంట్రోల్ ఫోన్‌లో యాక్సిడెంట్ గురించి కంట్రోలర్‌కి చెప్పాడు. ఆ తరువాత ఆఫ్ డ్యూటీ పాయింట్స్‌మెన్ సహాయంతో టార్చ్‌లైట్లు తీసుకుని పడిపోయిన కొంచిలదగ్గర కెళ్ళాడు. మూలుగులు కేకలు, ఏడుపులు భీకరంగా వినబడుతున్నాయ్. టార్చ్‌లైటు వెలుగులో శరీరాల మధ్య ఎర్రగా ప్రవహిస్తోన్న రక్తం! తనకు వళ్లు జలదరించింది ఆ దృశ్యం చూస్తోంటే—కొద్ది క్షణాల తర్వాత తేరుకుని దెబ్బలు తగిలినవారిని, చిన్నపిల్లలను మోసుకెళ్ళి ప్లాట్‌ఫారం మీదకు చేర్చటం ప్రారంభించాడు. ఒక ముసలతని చేయి పగిలిన రైలు పెట్టెలో ఇరుక్కుపోయింది అతను బాధతో విలవిల లాడుతూ ఏడుస్తూన్నా, రక్తమంతా స్రవించిపోతున్నా తను నిస్సహాయంగా చూస్తూండడం తప్ప ఏమీ చేయలేక పోయాడు. మరో పాపకు కాలు విరిగిపోయింది. ఒక స్త్రీ మొండెం పడి వుందిగానీ తల లేదు. రెండు గంటల తరువాత బ్రేక్‌డౌన్ స్పెషల్ వచ్చింది. తను ఇంటికెళ్ళి అవతారం చూసుకుంటే తనకే భయం వేసింది. తనే రక్తపు ముద్దలా ఉన్నాడు.

ఎంక్వయిరీ జరిగింది.

సత్యవేదాంతరావ్ చెప్పినదెవ్వరూ నమ్మలేదు. చివరకు అతను డి.యస్.ఓ. (డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్)నీ, సి.ఓ.పి.ఎస్. నీ కాబిన్‌కి తీసుకెళ్ళి కొన్ని అసంభవమైన నిజాల్ని రుజువు చేశాడు.

బాటరీలు వీక్‌గా ఉన్నప్పుడు—స్టేషన్లో స్లాట్ ఇవ్వకుండానే కాబిన్‌లో స్లాట్ ఇండికేషన్ వస్తోంది.

అలాగే స్లాట్ ఇండికేషన్ రాకపోయినా పొరపాటున రెండు వైర్లు కలుస్తే సిగ్నల్ వచ్చేస్తోంది. బాక్స్‌లో బొద్దింక గానీ మరే పురుగు గానీ ఉన్నా కరెంట్ పాస్‌అయి సిగ్నల్ వచ్చేందుకు అవకాశం ఉందని వాదించాడతను.

అయినా అతనికి పనిష్మెంట్ తప్పలేదు.

అతను కోర్టు కెళ్ళాడు. కోర్టులో కాబిన్‌మన్ తప్పువప్పుకోవడంతో అతనిని వదిలి లేశారు.


అప్పట్నుంచీ తనకు ఈ ఉద్యోగం అంటేనే అసహ్యం మొదలయింది.

వైర్‌లెస్‌లో సెంటర్ ఎస్సెమ్ వెంకటేశ్వరావుని పిలిచాడతను.

"యస్!" అన్నాడు వెంకటేశ్వరావ్.

"ఇప్పుడు టైమెంతయిందో తెలుసా?"

"ఏమిటి విశేషం?"



"నా డ్యూటీ పన్నెండింటి వరకే కదా! నేను ఒంటిగంట వరకే పనిచేస్తాను. ఆ తరువాత కూడా రిలీవర్ రాకపోతే నేను డ్యూటీ చేయను. ఇక్కడే పక్కేసుకుని పడుకుంటాను. ఈ విషయం ఎస్సెస్‌కి ఫోన్‌చేసి చెప్పు."
"కాని మరి ఇప్పుడు ఎస్సెస్ మాత్రం రిలీవర్‌ని ఎక్కడి నుంచి తీసుకొస్తాడు."
"దటీజ్ హిజ్ ప్యూనరల్"
వెంకటేశ్వర్రావ్ నవ్వాడు "సరే! ఇప్పుడు పొజిషన్ ఏమిటి? ఇంకేమయినా ట్రైన్స్ వస్తున్నాయా?"
"గోదావరి ఎక్స్‌ప్రెస్‌ని పంపించి ఉంటారని అనుమానం దూరంగా సిగ్నల్ దగ్గర ఏదో లైటు కనబడుతోంది. ఏ ప్లాట్ ఫారం మీదికి తీసుకుందామో చెప్పు! పైలట్ చేయిస్తాను."
వెంకటేశ్వరావు కొద్ది క్షణాలు ఆలోచించి నెంబర్ ఫైవ్, నెంబర్ సిక్స్ ప్లాట్ ఫారాలు ఖాళీగానే ఉన్నాయిగానీ వాటిని ఇరవై రెండు బోగీలు ఉండే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల కోసమని ఖాళీగా ఉంచాల్సి వచ్చింది.
"ఆల్ రైట్ నేను డెప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్‌ని కన్సల్ట్‌చేసి చెప్తాను"
"రిలీవర్ విషయం మర్చిపోకు" అనేసి డిస్కనెక్ట్ చేశాడు విశ్వనాథం.

* * * * *

మహీధర్ మైక్రోవేవ్‌లో జనరల్ మేనేజర్ ఫోన్ నంబరుకోసం ప్రయత్నించసాగాడు.
పావుగంట ప్రయత్నం తరువాత జనరల్ మేనేజర్ ఇంటికి కనెక్షన్ దొరికింది.

"హలో" నిద్రమత్తు వదిలించుకోడానికి ప్రయత్నిస్తూ మాట్లాడాడు జనరల్ మేనేజర్ పాయ్ ఫోన్ వెంటనే డి.ఆర్.ఎమ్. రావ్ కందించాడతను.
"గుడీవినింగు సార్ డి ఆర్.ఎమ్. అఫ్ హియర్?"
"గుడీవినింగు రావ్ ఎనీ ప్రాబ్లమ్?"
"యస్సార్ మా డివిజన్‌లో సైక్లోన్ వెదర్ గురించి మాట్లాడాలని..."
"నేనూ ఆ విషయమే అనుకున్నాను ఇంతకు ముందే- వాటీజ్ ది పొజిషన్ నౌ?"
విజయవాడ-మద్రాస్, విజయవాడ-వాల్తేర్ సెక్షనులో సైక్లోను చాలా సివియర్‌గా ఉందండీ. చాలా చోట్ల ట్రాక్ మీద నీళ్ళు ప్రవహిస్తున్నాయి. కమ్యూనికేషన్సు కంప్లీట్‌గా కట్ అయిపోయినయి. అందుకని ట్రైన్సు అన్నీ ఇక్కడే రెగ్యులేట్ చేయాల్సి వస్తోంది."
జనరల్ మేనేజర్ ఓ క్షణం ఆలోచించాడు.
"అఫ్ కోర్స్ యూ కెనాట్ ఏవైడ్ ఇట్"
"ఇక్కడి నుంచి ఆరిజినేట్ అయే పాసింజర్, ఎక్స్‌ప్రెస్ ట్రైన్సు అన్నీ కాన్సిల్ చేయాలనుకుంటున్నాను సార్"
"ఓ కే"
"ఈ విషయాలే మీకు తెలియజేయాలనీ......"
జనరల్ మేనేజర్ పాయ్ కొద్ది క్షణాలు మౌనంగా ఆలోచించసాగాడు.
తనకి చాలా డైనమిక్ జనరల్ మేనేజర్ అన్న పేరుంది రైల్వేలో
మిగతా జనరల్ మేనేజర్లు చేయలేని పనులు తను చాలా చేయగలిగాడు.
రైల్వేబోర్డులో తన మాటకు తిరుగుండదు. ఏ ప్రపోజల్ పెట్టినా, ఎం కావాలన్నా ప్రశ్నించకుండా శాంక్షన్ చేసేయడం రివాజయిపోయింది. తనే జోన్‌లో పనిచేస్తే ఆ జోన్ సమర్థత నూటికి నూర్లుపాళ్ళకు చేరుకుంటుంది. తనకు 'టైగర్' అన్న పేరు ఊరికే రాలేదు
అందుకే ఎప్పుడూ స్ట్రైయికులూ, ఆందోళనలూ, ధర్నాలతో నానా గొడవగా ఉండే నార్త్ ఫ్రాంటియర్ రైల్వేకి తనను బదిలీచేశారు.
ఆ జోన్‌లో పనిచేసిన ఎంతోమంది జనరల్ మేనేజర్లు ఎన్నో అవస్థలు పడ్డారు. కొంతమందికి చావు తప్పి కన్ను లొట్టపోయినంత పనయింది. ఆ ప్రాంతం ప్రజలూ కార్మికులు కూడా రైల్వే ఎడ్మినిస్ట్రేషన్‌కి ఓ పెద్ద సమస్య! కొంచెం పొరపాటు జరిగినా సరే-అందరూ తిరగబడిపోతారు.
ఈ విషయాలన్నీ తెలిసికూడా తను ఆ జోన్‌కి వెళ్ళాడు.
తాయినయిన రెండోరోజే న్యూ జల్పాయ్‌గురి జంక్షన్‌లో లోకోస్టాఫ్ స్ట్రైయిక్ ప్రారంభమయింది. అకస్మాత్తుగా ప్రారంభమయిన సమ్మె అది! తప్పుచేసిన ఓ డ్రైవర్‌ని సస్పెండ్ చేయటంవల్ల గొడవ మొదలయింది. అదివరలో అయితే

సమ్మె మానిపించేందుకుగాను-ఆ డ్రైవర్‌ని డ్యూటీ మీదకు తీసుకోవడం జరిగేది. తనలా చేయలేదు,

రిటైరయిన డ్రైవర్లు కొంతమందినీ, ఫైర్‌మన్ కొంతమందినీ తీసుకొచ్చి పోలీస్ రక్షణ ఏర్పాటు చేసి రైళ్ళు నడిపించటం ప్రారంభించాడు ఈలోగా రైల్వే టెర్రిటోరియల్ ఆర్మీని పిలిపించడానికి సన్నాహాలు చేశాడు.

దాంతో అంతటా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిపోయింది. తన ఆఫీస్‌ముందు కొన్ని వందల మంది లోకోస్టాఫ్ ధర్నా జరిపారు. కేకలూ, అరుపులతో భీభత్సంగా తయారయిందా ప్రాంతం.

తనకు మెమొరాండం సమర్పించడానికని ఆర్.పి.ఎఫ్. సిబ్బందిని పక్కకు నెట్టి లోపలకు జొరబడ్డారు కార్మికులు.

"ఇంతమంది వస్తే నేను మాట్లాడను! మీ అందరి తరఫునా ఇద్దరే నా గదిలోకి రావాలి! మీరందరూ బయటకు వెంటనే వెళ్ళండి!"

"వెళ్ళం!" అంటూ అరచారు కొంతమంది.

"వెళ్ళకపోతే నేను పోలీస్‌ని పిలిపించాల్సివస్తుంది. తర్వాత మీ ఇష్టం! నాకు

మీరు చేసే పనికంటేకూడా డిసిప్లిన్ ముఖ్యం! మీరేం చేసినా సహిస్తానుగాని డిసిప్లిన్ లేకపోతే మాత్రం నేను సహించను—" కోపంగా అరచాడతడు.

వాళ్ళు బయటికెళ్ళలేదు. తనకు వ్యతిరేకంగా టేబుల్ మీద గుద్దుతూ నినాదాలు ప్రారంభించారు.

మరికాసేపట్లో పోలీసులు రావటం, లాఠీఛార్జి చేయటం, చాలా మందికి దెబ్బలు తగిలి హాస్పిటల్లో చేరటం జరిగింది.

ఆ తరువాత తను చాలా క్రూరంగా ప్రవర్తించాడు. స్ట్రయిక్ చేస్తున్న వాళ్ళ ఇళ్ళమీదకు పోలీసుల్ని పంపి, సామాను బయట గిరాటు వేయించి క్వార్టర్స్ ఖాళీ చేయించాడు. వాళ్ళను అరెస్ట్ చేయించాడు. అంతే! వారంరోజుల్లో పరిస్థితి అదుపులోకొచ్చింది. ఆ రోజునుంచీ అలాంటి సంఘటన ఒక్కటికూడా జరగలేదు. తనా జోన్‌లో ఉన్నంతకాలం ప్రశాంతంగా గడచిపోయింది.

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల వాళ్ళు తన క్రూరత్వం గురించి ప్రశ్నలు వేసి గొడవ చేశారుగానీ-తనను రైల్వేమినిస్టర్ పూర్తిగా సమర్థించాడు.

నిజానికి తనకు కార్మికులంటే చాలా ప్రేమ. రూల్స్ వ్యతిరేకంగా తను వారికి ఎన్నో సహాయాలు చేశాడు. ఎన్నో సౌకర్యాలు కలుగజేశాడు.

కానీ అందుకు ప్రతిఫలంగా తను కోరేది ఒక్కటే!

డిసిప్లిన్! ఆ విషయంలో తను రాక్షసుడు! అంతే!

"మిస్టర్ రావ్" పిలిచాడు పాయ్.

"యస్సార్!"


"షుమారు ఎన్ని ట్రెయిన్స్ *రెగ్యులేట్ చేస్తున్నారు?"

రావ్ గతుక్కుమన్నాడు.

తను ఆ వివరాలేమీ రెడీ చేసుకోలేదు. నిజానికి అలాంటి వివరాలన్నీ సిద్ధంగా ఉంచుకుంటేగానీ జనరల్ మేనేజర్‌తో మాట్లాడడం వాంఛనీయంకాదు. ముఖ్యంగా పాయ్ విషయంలో తను మరింత జాగ్రత్తగా ఉండాలి! అసలే అతనిని 'టైగర్' అని పిలుచుకుంటారందరూ! సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్లు చేయటం— డ్యూటీల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఉద్యోగులను అప్పటికప్పుడు శిక్షించడం ఆయనకు చాలా ఆసక్తి కలిగించేపని! సాధారణంగా జనరల్ మేనేజర్లు ఎవరిగొడవా పట్టించుకోరు. ముఖ్యంగా ఆఫీసర్ల జోలికి అసలేరారు. చాలామంది ఆఫీసర్లనుకూడా రివర్ట్ చేయడం! రికార్డులు పాడు చేయటం. బదిలీలు చేయడం, పాయ్ ఒక్కడే చేయగలిగాడు.

---

* రెగ్యులేట్ చేయటం అంటే కొన్ని కారణాలవల్ల రైళ్ళను తాత్కాలికంగా ఏదో ఒక స్టేషన్లో నిలిపివేయడం.



అందుకే ఆయన ఏ జోన్‌లో ఉంటే-అక్కడ ఉద్యోగులందరికీ టెర్రర్ - ఎఫిషియెన్సీ ఆటోమేటిగ్గా సెంట్ పర్సెంట్‌కు చేరుకుంటుంది.

"రేపు పొద్దున్నకల్లా రెండు సూపర్‌ఫాస్ట్ ట్రైన్సూ, ఎనిమిది ఎక్స్‌ప్రెస్ ట్రైన్సూ రెగ్యులేట్ అవుతాయనుకుంటున్నానండీ!" కమిట్ అవకుండా జాగ్రత్తగా సమాధానం చెప్పాడు రావ్.

"మరి ఇన్ని ఎక్స్‌ప్రెస్‌లు రెగ్యులేట్ చేయడంవల్ల వచ్చే ఇబ్బందులన్నీ ఫేస్ చేయడానికి అన్నీ ప్లాన్ చేసుకున్నారా?"

రావ్ ఉక్కిరి బిక్కిరయ్యాడు.

నిజమే! తను ఆ విషయాలేమీ ఆలోచించలేదు. నిజానికి అది చాలా ముఖ్యమయిన విషయం.

"ఆ...అదే ఆలోచిస్తున్నానుసార్!" అన్నాడు తడబడుతూ. అతని గొంతులోని తడబాటుని జనరల్ మేనేజర్ గుర్తుపట్టేశాడు.


"వ్హాట్? ఇంకా ఆలోచిస్తున్నారా? దేరీజ్ నోసెన్స్ ఇన్ దట్! మీరు మీ ఉద్యోగానికి న్యాయం చేకూరుస్తున్నారని నేననుకోవటంలేదు. ఇలాంటి అజాగ్రత్తవల్లే రైల్వేకి చెడ్డపేరు వస్తోంది. ఓ పక్కన పరిస్థితి ఇంత క్రిటికల్‌గా ఉంటే ఇంకా ఆలోచిస్తున్నారా? నోనో! నాక్కావలసింది ఊరికే ఆలోచించే ఆఫీసర్లుకాదు. క్షణాల్లో ప్లాన్ చేసుకుని నిర్ణయాలు తీసుకునే ఆఫీసర్స్!, ఒకవేళ మీకు అది సాధ్యంకాదు అనుకునేట్లయితే- ప్లీజ్ మేక్ రూమ్ ఫర్ అదర్స్! యూ మై క్లియర్?"

రావ్ ముఖం కందిపోయింది.

"యస్సార్!" అన్నాడు నెమ్మదిగా.
ఇదే మొదటిసారి తను ఓ జనరల్ మేనేజర్‌తో చివాట్లు తినడం. తన నెవ్వరూ తప్పుపట్టలేదింతవరకూ! అసలు తను అందుకు అవకాశంకూడా ఇవ్వలేదు. స్పాట్ డెసిషన్స్ తీసుకోవడంలో తనకు చాలా మంచిపేరుంది. తను తెలుగువాడు కాబట్టి విజయవాడ డివిజన్‌లో వర్క్ చేయాలని ట్రాన్స్‌ఫర్ అడిగి మరీ వచ్చాడిక్కడికి. ఎందుకంటే రైల్వే ఆఫీసర్లలో తెలుగువారి శాతం అతి తక్కువ. ముఖ్యంగా డి. ఆర్. ఎమ్‌లూ, జనరల్ మేనేజర్లూ ఇంచుమించుగా లేనట్లే లెఖ్ఖ! జనరల్ మేనేజర్ తెలుగువాడుండడం తనకెక్కడా కనబడలేదు.
విజయవాడ డివిజన్‌కి ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అందరూ తనని చాలా భయ పెట్టారు. అదీ సైక్లోన్ ప్రోన్ డివిజన్ అనీ, బాటిల్‌నెక్ అనీ, ఎప్పుడూ ఏదో సమస్య ఉంటూనే ఉంటుందనీ, చాల మంది ఆఫీసర్ల కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్స్ పాడయ్యాయనీ-అయినా తను పట్టించుకోలేదు. తన కెపాసిటీమీద తనకు పూర్తి నమ్మకం ఉంది,
పాయ్ మళ్ళీ మాట్లాడాడు.
"ఇలాంటి సైక్లోన్ టైమ్‌లో-మిస్ మానేజ్ చేసినందుకు సౌత్ ఈస్టరన్ రైల్వే డి.ఆర్.ఎమ్ స్వామినాథన్ కెరీర్ ఏమయిందో మీకు గుర్తుందా?"
"యస్సార్!"
"వెల్! అదే ఇక్కడకూడా రిపీట్ అవటం నాకిష్టంలేదు. కానీ మీరు కావాలనుకుంటే మాత్రం నేనేమీ చేయలేను-"
"........................."

(సశేషం)

రైల్వే జంక్షన్ సీరియల్ రచయిత గురించిన ఊహాగానాలు ఉత్తరాల శీర్షికలో ప్రచురించాము. కొంతమంది పాఠకులు ఉత్తరాలతోపాటు ఫొటోలు పంపమనడం భావ్యంకాదని రాశారు. ఫోటోలు పంపాలన్న నిబంధనేమీలేదని గమనించవలసిందిగా కోరుతున్నాము. ఒకవేళ పంపగలిగితే ప్రచురిస్తాము.
చాలామంది పాఠకులు రచయితను కనుక్కొన్న పాఠకులకు పంపబోయే బహుమతి గురించి ఏకగ్రీవమయిన అభిప్రాయం వెలిబుచ్చారు.
అదేమిటంటే సంవత్సరంపాటు జ్యోతి మాస పత్రిక పంపుతే అందులో తమను చేరేవి ఒకటో రెండో కాపీలు, మిగతావన్నీ పోస్టులో మాయమైపోతాయని. మీ అభిప్రాయంతో మేమూ ఏకీభవిస్తున్నాం. దీనికి ప్రత్యామ్నాయంగా రైల్వే జంక్షన్ రచయిత/త్రి వ్రాసిన ఓ పుస్తకాన్ని-అయన/ఆమె ఆటోగ్రాఫ్‌తో పంపాలని నిశ్చయించాము.



క్లినిక్ స్పెషల్ – ఒక స్పెషలిస్ట్ ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండు కోసం.


మీరు ఎదుర్కొంటున్నది తీవ్రమైన చుండు సమస్య కావచ్చు. ఓ పటాన లొంగని తీవ్రమైన చుండు. ఎక్కువగా వుంది, త్వరగా మేలు కాని చుండు.... ఏం వాడినా ఫలితం మాత్రం శూన్యం.

అలాంటప్పుడు ఒక స్పెషలిస్ట్ సహాయం పొందడం మంచిది. క్లినిక్ స్పెషల్—చుండు కోసం ఒక స్పెషలిస్ట్ షాంపూ. ఓ పటాన లొంగని తీవ్రమైన చుండును అరికట్టడానికి ప్రత్యేకంగా రూపొందించబడినది.


క్లినిక్ స్పెషల్, ప్రపంచమంతా అత్యంత గుణకారకమని ఋజువు పర్చబడిన ఒక చుండు-నిరోధక పదార్థంతో శక్తివంతం చేయబడినది. క్లినిక్ స్పెషల్ యొక్క లోతుగా చొచ్చుకొని పోయే ప్రత్యేక చర్య ఈ సమస్యను మూలం నుండి తొలగిస్తుంది.

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

క్లినిక్ స్పెషల్ చర్య



క్లినిక్ స్పెషల్ మాత్రీకరణలో ఋజువు పరచబడిన, అత్యంత గుణకారమైన చుండు– నిరోధక పదార్థం ఉంది.



దీని లోతుగా చొచ్చుకొని పోయే చర్య చుండును నేరుగా తల చర్మంపై నుంచే తొలగిస్తుంది.



మేలైన ఫలితాలకై: ఒకసారి నురుగు వచ్చేలా రాసి కడగండి. రెండోసారి నురుగు వచ్చేలా రాసి ఒక నిముషంపాటు రుద్దండి.



క్లినిక్ స్పెషల్ క్రమం తప్పకుండా వాడండి. ఇది ఓ పటాన లొంగని చుండుని తొలగించడానికి తోడ్పడుతుంది.

HTB-HLL-8367

పుత్రాదిచ్ఛేత్

వాడవల్లి చక్రపాణి



నవల పూర్తిచేసి భోజనానికి లేచాను.

నాకోసం చూసిచూసి సావిత్రి బట్టలకు సబ్బు పెట్టడానికని బాత్రూంలోకి వెళ్ళినట్టుంది, డైనింగ్ టేబిల్ ముందు కూర్చొంటూ కేక పెట్టాను.

"జస్టే మినిట్, ప్లేట్సులోకి సర్దుతూ ఉండండి, వచ్చేస్తున్నా, అయిపో వచ్చింది" అంటూ హుకుం జారిచేసింది.

'భోజనానికి పిలవగా నేరాక పోవడం నాది తప్పేగదా! తప్పేదేముంది!' అనుకొంటూ రెండు ప్లేట్లలోనూ అయిటమ్స్, అన్నం వడ్డించి, గ్లాసులోకి నీళ్ళు ఒంపి, నేతి గిన్నె వెచ్చచేయబోతుండగా వచ్చేసింది సావిత్రి.

"గుడ్‌బాయ్, అదీ అలా ఉండాలి మొగుడంటే" అని ఒక కాంప్లిమెంట్ పారేసింది నేను ఏడ్చిపోకుండా.

ఉపక్రమించాం.

"అవును, ఆదివారం పూటకూడా ఇంట్లో ఉండకుండా రవి ఎక్కడికిపోతున్నట్టు" అప్పుడే గుర్తొచ్చి, తినడం ఆపేసి అడిగాను.

"నేను ప్రశాంతంగా భోంచేయడం మీ కిష్టం లేదా ఏం? ఎందుకిప్పుడు వాడి సంగతి గుర్తు చేస్తారు? మీరన్నా, మీ అబ్బాయన్నా నాకు ఒళ్ళుమంట వాడి పేరెత్తకండి ఈ కాస్సేపూను" అంది చికాగ్గా మొహం పెట్టి

"మొదట్నుంచీ అలవాటే కాబట్టి నేనేంటో మంటని తెలుసనుకో, వెర్రి వెధవ వాడేం చేశాడని, వాడిని కూడా నాతో జత కట్టేశావ్?" అన్నాను జోవియల్‌గా.

సావిత్రి మూడ్ రిలాక్స్ అవటానికి బదులు మరింత డిస్టర్బ్ అయ్యింది.

"రోజూ మొత్తుకుంటున్నా పట్టించుకోని మీకు వాడి గురించి ఇప్పుడు ఎందుకు కావాల్సి వచ్చిందండీ?" అన్నది ఎగ్గదీస్తూ

"అదేమిటోయ్! వాడు మన ఏకైక పుత్రుడు గనుక, మనం వాడి ప్రత్యక్ష దైవాలమైన పేరెంట్సుమి గనుకా" అన్నాను అన్నంలో మరోసారి కర్రీ కలుపుకుంటూ.

"చాల్లెండి, కబుర్లకేం? చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏం ప్రయోజనం ఉండదు. నేను ముందే చెబుతున్నాను. వాడు నాచేయి దాటిపోయాడు -మీరు ఇప్పటికైనా కాస్త కల్పించుకొని, పక్కదార్లు పట్టి పాడైపోకుండా చూడండి." అన్నది సీరియస్‌గా. ఆమె కలుపుకొంటున్న కొత్తావకాయంత ఎర్రగా ఉంది అప్పుడామె ముఖం.

రవిని గురించి చాలా చాలా రిపోర్ట్సు వింటున్నానేను. సావిత్రికి వాడి గురించి తెలిసింది చాలా కొద్ది మాత్రమే - స్నేహితులతో షికార్లకీ, సినిమాలకీ తిరుగుతున్నాడనీను -

ఎదిగిన కొడుకుని స్నేహితునిగా మాత్రమే చూడాలంటారు. నేనుగా కల్పించుకొంటే గుట్టురట్టయి, నన్ను నిర్లక్ష్యంగా తీసి పారేసినా పారేయొచ్చునేమోనన్న భయం వల్ల నేను ఇప్పటి వరకూ రంగంలోకి దిగలేదు. ఇప్పుడిక రంగప్రవేశంచేసి, అట్టోముక్కో తేల్చేయక తప్పేటట్లులేదు

"డోన్ట్ వర్రీ డియర్! వాడిని నేను మందలించి దార్లో పెడతాలే" అన్నాను సావిత్రిని సముదాయిస్తూ.

"ఏమో, ఏం పెడతారో - చెడు స్నేహా

లతో టొ త్తిగా చెడిపోతున్నాడు" అన్నది నిస్పృహగా నిట్టూరుస్తూ.

౦ ౦ ౦

మధ్యాహ్నం మెలకువ వచ్చేసరికి మూడు గంటలయ్యింది. రవి బట్టలేసుకుని బయ ల్దేరబోతున్నాడు ఇప్పుడు వదిలేస్తే మళ్ళీ వాడు నాకు దొరకడు. లైబ్రరీ నుంచి రోజూరాత్రిళ్ళు నేను వచ్చేసరికి వాడు పడుకొని ఉంటాడు. ఉదయం నేను లేచే సరికి వాడు కాలేజీకి వెళ్ళిపోతాడు. సాయంత్రం వాడికి గేమ్స్, నాకు ఈవె నింగ్ వాక్. అయినా ఎన్నాళ్ళని ఉపే క్షించడం?

"రవీ!" అన్నాను.

"గుడాఫ్టర్నూన్ డాడీ! లేచారా? అమ్మను కాఫీ తెమ్మంటను" అన్నాడు నా గది గుమ్మం ముందుకు వచ్చి.

"వద్దులే గానీ, ఓ సిగరెట్ ఉంటే యిలా పడెయ్యి" అన్నాను సీరియస్‌గా వాడి ముఖంలోకిచూస్తూ.

కొద్దిపాటి ఆశ్చర్యంతో నా మొహంలోకి చూశాడు ఒకక్షణం. నెమ్మదిగా వెనక్కి తిరుగుతూ మెల్లిగా అన్నాడు- "సారీ డాడీ! అలవాటులేని పని, వద్దు లెండి మీసాలు కాల్తాయి".

అదిరిపడ్డాను, అనుకోని ఆ సమాధానా నికి-తేరుకోవడానికి రెండు నిముషాలు పట్టింది.

బాత్రూంకిపోయి, మొహం కడుక్కొని వచ్చేసరికి బాట్ చేత్తో పట్టుకొని బయటి గుమ్మంలో నిలబడి ఉన్నాడు రవి.

సావిత్రి కాఫీ పట్టుకు వచ్చింది.


"నువ్వు అవతలే ఉండు. వాణ్ని ఒక్క సారి ఇలా పంపించు" అన్నాను కప్పు అందుకొని డ్రెసింగ్ టేబిల్ ముందు కూర్చుంటూ. రవి వచ్చాడు.

"ఐ వాంటు టెల్‌యూ సంథింగ్. కెన్ యూ స్పేర్‌ని ఎ ఫ్యూ మినిట్స్?" అన్నాను కాఫీ సిప్ చేస్తూ.

ఎదురుగా కుర్చీలో తలవంచుకొని కూర్చున్నాడు.

గబగబా కాఫీ త్రాగేసి కప్పు పక్కన పెట్టాను.

"చూ(డ)రవి! నేను యూనివర్సిటీలో ఎమ్మే పాసయ్యి, రిసెర్చి కూడా చేసి, ఇక్కడ కాలేజీలో లెక్చరరుగా చేరాను. అమ్మ కూడా ఎమ్మే పాసయ్యింది. ఉద్యోగం వద్దంది, పోన్లెమ్మన్నాను. కనుక, మాకు చదువుల గురించి తెలీదని నువ్వు అనుకోడానికి ఆస్కారంలేదు. రిగార్డింగ్ అదర్‌థింగ్స్ - చదువుకొనే రోజుల్లో నేనూ చాలా జాలీగా ఉండే వాణ్ని. అమ్మాయిల్తో సోషల్‌గా ఉండే వాణ్ని. మాస్టర్లకి పేర్లు పెట్టి ఏడిపి స్తూండేవాణ్ని. గేమ్సులోను, స్పోర్ట్సు లోను ఎంతో ఇంటరెస్ట్ ఉండేది. అమ్మ కూడా 'డిటో'యే. బైదిబై నీకు తెలి యని విషయమేం కాదనుకో, మాది లవ్ మారేజీ! మా నాన్నని కాదని ఇంటర్కాస్టయినా అమ్మని నేను పెళ్ళి చేసుకొన్నాను. బట్ విమ్ నెవర్ ఫీల్ సారీ. ప్రతి పనీ చాలా ఆలోచించి చేసే వాళ్ళం. చదువుకొనే రోజుల్లో అల్లరీ చేశాం, సినిమాలు,షికార్లంటూ తిరిగాం, బట్ వియ్‌డిడ్ నెవర్ నెగ్లెక్ట్ అవర్ స్టడీస్-అయామ్‌యే గోల్డు మెడలిస్ట్ ఆఫ్ ది యూనివర్సిటీ ఇన్‌మై బి. ఏ. అండ్ ఎం.ఎ ఆల్సో! అమ్మ....షి వజ



ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్-ఎమ్మేలో యూనివర్సిటీ ఫస్ట్ కొంచెంలో తప్పిపోయింది." రవి అసహనంగా నాకేసి చూసినట్లనిపించింది. ఎందుకు వీడికి క్లాస్! వదిలేద్దామా! అనుకొన్నాను. కానీ చెప్పదలుచుకొన్నది పూర్తిగా చెప్పకుండా ఎలా వదలడం?

"ఏమిటిప్పుడిదంతా అని నీక్కాస్త బోర్‌గానే ఉండొచ్చు. కానీ నేను చెప్పదల్చుకొన్నది కాస్తా చెప్పేయనియ్. నీ ఇష్టం వచ్చినట్లు నువ్వుందువుగాని ఆ తర్వాత. అసలిదంతా ఎందుకు చెబుతున్నానంటే కొత్తగా పెళ్ళయిన కొడుకు ముసలి తల్లిదండ్రుల్ని చూసి, సెక్సంటే వీళ్ళ మోహం వీళ్ళకేం తెల్సు అనుకొంటార్ట. కాని సింపుల్ కామన్‌సెన్స్ పాయింట్, వాడికా క్షణంలో గుర్తుండదంతే. నువ్వు వయస్సులో ఉన్నావ్, చదువుకొంటున్నావ్ - ఖుషీగా, హుషారుగా లైఫ్ ఎంజాయ్ చెయ్యాలని ఉంటుంది. అర్థం చేసుకోగల్నా మాత్రం. కానీ వియ్ షుడ్నాట్ ఎంజాయ్ లైఫ్ ఎటిట్స్ కాస్ట్-భవిష్యత్తును పణంగాపెట్టి జీవితాన్ని అనుభవించాలనుకోకూడదు. నీకు చదువుకోవాలని లేదూ, మానెయ్, మరేం ఫర్వాలేదు చదువుకోపోతే కొంపలంటుకుపోవు. నువ్వు కోరిన అమ్మాయిని తీసుకువచ్చి తక్షణం వివాహం జరిపిస్తా. సిగరెట్స్, వైన్, సినీమాస్-వీటిలో ఆనందం ఉందనుకొంటున్నావా, ఆల్‌రైట్, హేవ్‌దెమ్ ఫ్రీలీ. కానీ ఒక్కటి నిశ్చయంగా చెప్పు-ప్రతిజీవితానికి ఒక గమ్యమంటూ ఉండాలి. నీ జీవితానికి గమ్యం ఏమిటని నువ్వు అనుకొంటున్నావ్?"

ఆపాను. సమాధానంకోసం ఆతృతతో చూడ్డంలో రెండు క్షణాలు బరువుగా దొర్లాయి.

"డాడీ!" అన్నాడు ప్రారంభిస్తున్నట్లు- "నన్నో స్నేహితుడుగా భావించుకో


ని మనసులో ఉన్నది ఉన్నట్లు ఫ్రీగా, ఫ్రాంక్‌గా చెప్పేయ్ నేనేం అనుకోను" అన్నాను ప్రోత్సహిస్తూ.

"ఎప్పుడో అప్పుడు మీరిలా అడుగుతా రనీ, నేను మీకు సమాధానం చెప్పవలసి వస్తుందనీ తెలుసు డాడీ నాకు. అందుకే మీరడిగిందానికి సమాధానం నేను ఆలో చించుకోనక్కర్లేదు. ఇటీస్ ఎవ్రెడీ విత్ మీ. మీకు చదువు గురించి తెలీదని నేను అనుకోడంలేదు. అలాగే జీవితం గురించీ మీకు చక్కని అవగాహన ఉందని నాకు తెలుసు. ఇన్స్ప్యయిటాఫిట్, మీ తరంవేరు, మా తరంవేరు, మీకాలం వేరు, మా కాలం వేరు. చదువులకీ, జీవితాలకీ మీకాలంలోను, మా కాలం లోను ఒక్కటే విధమైన విలువలున్నా యని మీరనుకొంటూంటే, యూ ఆర్ టోటల్లీ రాంగ్ ఫాదర్-పి. హెచ్. డి. కాంగానే మీ కాలేజీవాళ్ళు మిమ్మల్ని పిల్చి మరీ ఉద్యోగం ఇచ్చారు. దేశంలో ఏ ఒక్క చోటనన్నా ఇప్పుడలా ఇస్తు న్నారేమో చూడండి. మీ కాలేజీలోనే మొన్న మొన్న మీ కళ్ళముందు జాయి నయిన వాళ్ళందరూ ఎలా ఉద్యోగాలు సంపాదించుకొన్నారో మీకు తెలీదా డాడీ? కులానికీ, డబ్బుకీ ఉన్న విలువలముందు డిగ్రీలకున్న విలువ ఎంతండీ ఇప్పుడు? నా సంగతి మీకు తెలియదా డాడీ? ఇంటర్మీడియట్ ఎలా చదివాను? ఐ వాంటెడ్ టు బికమె డాక్టర్—బట్, కుడయ్ సక్సీడ్? గతిలేక చివరికి బియ స్సీలో చేరాల్సి వచ్చింది. ఈ బియ స్సీలో యైటికాదు. నైన్టీ పర్సెంట్ తెచ్చుకొంటాను. కెన్యూ ఎస్యూర్ మి ఎ సీట్ ఇన్ ఎమ్మెస్సీ? కాలక్షేపానికి తప్ప ఈ చదువులకిప్పుడున్న విలు

వేమిటి డాడీ?
ఇంక నా హాబిట్స్ సంగతి సిగరెట్‌తో సహా అన్నీ మానేస్తాను. నన్ను ఒక్కడు చేరనివ్వడు-ఆఖరికి ఏ ఆడపిల్లా కనీసం కన్నెత్తయినా నా ముఖం చూడదు. మీ మాటవిని పెళ్ళి గనుక చేసుకొంటే పెళ్ళాంకూడా నన్నో అసమర్థుడి క్రింద జమకడుతుంది.

అమ్మాయిల్తో నా సంబంధం గురించి కూడా మీరు వర్రీ అవుతున్నట్లుంది- ఒక్కమాట-నేను కొందరమ్మాయిల్తో సోషల్‌గా ఉంటున్నాను. కొందర్ని ఏడిపిస్తున్నాను నిజమే—అలా తిరిగే బదులు నచ్చిన ఒకమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవచ్చునుగదాని మీ బాధ. అమ్మా మీరు పాతకాలపు మనుషులు గనుక ప్రేమించుకొన్నారు. బుద్ధిగా పెళ్ళి చేసుకున్నారు. ఇప్పుడసలు ప్రేమంటే అర్థం ఎవరికి తెల్సు డాడీ? ఇప్పుడు ప్రేమ సినీమాల్లోను నవలల్లోను తప్ప లోకంలో ఎక్కడా లేదని బహుశా మీకు తెలిసి ఉండకపోవచ్చు. "లవ్" అనే మాటకి ఇప్పటి అర్థం "లస్ట్" ఓన్లీ!

ఓ సారి పిక్నిక్‌లో శ్యామల అనే నా క్లాస్‌మేట్ ఏమందో తెలుసా డాడీ? నేన్నిన్ను ప్రేమిస్తున్నాను శ్యామలా అన్నానో లేదో ఏడిశావ్‌లే వెర్రి మొహమా, అవసరం గడిచేవరకూ అందరూ అనేమాటే ఇది-దా అలా అవతలకి పోదాం పద"—ట్టన్నయ్యాన్నేను. ఆ తర్వాత, "నీ కిప్పుడేమన్నా అయితేనో...?" అన్నాను అమాయకంగా. ఫక్కున నవ్వి "నాకేం అవ్వదులే నువ్వేం బెంగపెట్టుకోకు" అంది. వాళ్ళ



క్కయ్యే చదువుకొనే రోజుల్లో ఇలా తిరిగే మూడుసార్లు ఎబార్షన్ చేయించుకొని, తర్వాత పెళ్ళి చేసుకొని, మహా పతివ్రతలా సంసారం చేసుకొంటోంది. కనుక డాడీ, ప్రేమ అంటే తెలుగులో ఇప్పటి అర్థం అవసరం గడుపుకోవడం అనే- పెళ్ళనేది ఆడా మగా ఇద్దరూ కలిసి ఉండటానికి చేసుకొనే ఒప్పందం. సంసారం అంటే రాజీపడి ఇద్దరూ కలిసి ఉండటం-దట్సాల్- ఇప్పట్నుంచే అలాంటి రాజీ బ్రతుకు నేను కోరుకోవడం లేదుడాడీ-

ఇంక జీవితానికి నా ధ్యేయమేమిటని గదూ, మీరడిగారు- అయామ్ నౌ ట్వంటీ యియర్స్ ఓల్డ్. ఇంకో అయిదేళ్ళ వరకూ చదువుపేరుతో కులాసాగా ఉండటానికి నాకు సంఘంలో లైసెన్సు ఉన్నట్టే లెక్క. కనుక ఈ అయిదేళ్ళూ లెట్ మి ఎంజాయ్-ఆ తర్వాత ఇలాంటి ఫ్రీ లైఫ్ రమ్మన్నా రాదు గదా! ఇంకపోతే, చదివినా చదవక పోయినా నాకున్న తెలివితేటలతో బియస్సీ పూర్తి చేసుకోగలనన్న ధైర్యం నాకుంది పూర్తి చేసుకొంటాను. ఏతల మాసినవాడన్నా ఎమ్మెస్సీలో సీటిస్తే డా చదువుతాను, లేదా ఎమ్మే గాని, లాగాని చదువుతాను. చదువు పూర్తయ్యేలోగా గాని, పూర్తయి ఏడు బారయ్యేలోగా గాని ఉద్యోగం వస్తుందా వస్తుంది, లేదూ, నోరుంది, తెలివుంది. ట్యుటోరియల్ కాలేజీ పెట్టుకునో, ట్యూషన్సు చెప్పుకునో, లా అయితే న్యాయాన్ని అమ్ముకునో బ్రతకలేకపోను. ఇవ్వేవీ కలిసిరావూ, కాస్తోకూస్తో మీరిస్తారు. ఆ వచ్చే ఆవిడ తెచ్చేదేదో తేకమానదు. ఏ కష్టంలేకుండా ఆ మొత్తాన్ని బ్యాంక్‌లో వేసుకొంటే వచ్చేవడ్డీతో నా బ్రతుకు, దాని బ్రతుకు వెళ్ళిపోతుంది. నా సంగతి నేను చూసుకుంటున్నట్టే, పుడితే, నా పిల్లలు వాళ్ళసంగతి వాళ్ళు చూసుకుంటారు. ఇదీ నా లైఫ్ స్కీమ్. ఇందులో మీరు కరెక్టు చేసేందుకుగాని, ఆల్టర్నేటివ్ సజెస్ట్ చేసేందుకుగాని ఏమీ లేదనే అనుకొంటున్నాను. లోకాన్ని గమనించండి, అమ్మా మీరూ ఆలోచించండి నే చెప్పింది తప్పయితే, బెటర్ ఆల్టర్నే



టిప్ ఉందనిపిస్తే చెప్పండి, నాకు నచ్చితే తప్పకుండా ట్రయ్ చేస్తాను." గుక్క తిప్పుకోకుండా, ఏకబిగిని ముగించాడు రవి.

పాతికేళ్ళుగా లెక్చర్స్ యివ్వడమేగాని, వినడం అలవాటు తప్పిపోయిన నాకు వాడలా ఎదురుక్లాసు పెట్టేసరికి తల తిరిగిపోయింది. తమాయించుకొన్నాను.

"వెల్ మై బోయ్, నువ్వీ కాలపు కుర్రాడివి. నీ పరిస్థితులు, బయటి వాతావరణం నీకు నా కంటె బాగానే తెలుసు. నువ్వు చెప్పిందానిలో తప్పేమీ లేదు— కాని ఒక్క సంగతి, పాతికేళ్ళుగా ఈ ఊళ్ళో ఉంటూ మంచివాడిగా కాస్త పేరు తెచ్చుకున్నాను. ఆదర్శప్రాయంగా ఉండటం, ఉండమని చెప్పడం నా వృత్తి ధర్మం. ఇంట గెలిచి రచ్చ గెల అంటారు. నీదృష్టిలో నువ్వు పాడయిపోతున్నట్లు కాదనుకో, కాని నువ్విలా 'కేర్‌ఫ్రీ'గా తిరిగితే నేను పది మందిలో తలెత్తుకు తిరగడం ఎలా?" గలగలా నవ్వేశాడు రవి.

"హా ఇన్నోసెంట్ యూ ఆర్ మైడాడీ! మీతాతయ్య వాళ్ళ నాన్న నెదిరించి ధర్మ

ఫాం చదువుకొన్నాట్ట. వాళ్ళ నాన్న సంబంధం తీసుకొచ్చి చేసుకోరా అంటే పిల్లని ముందుగా చూస్తేనేగాని చేసుకొనని పట్టుపట్టాట-అప్పుడు వాళ్ళనాన్న తన పరువు, ప్రతిష్టా గంగపాలయినట్టుగొల్లు మన్నాట్ట. మా తాతయ్య బి. ఏ. పాసయి వాళ్ళ నాన్న వద్దంటున్నా వినకుండా ఉద్యోగంలో చేరినప్పుడు వాళ్ళ నాన్న అలాగే పరువూ ప్రతిష్టలంటూ ఘోష పెట్టాటట్ట మీరూ అమ్మా ప్రేమించుకొని సోషల్ మారేజ్ చేసుకొంటూంటే మీనాన్న అలాగే కొంపలంటుకుపోయినట్టుగోలచేశాడని మీరేచెబుతూ ఉంటారు. కాని వాళ్ళ పరువు ప్రతిష్ట లెక్కడికి పోయాయి డాడీ? ఎక్కడికీ పోలేదు. పోనీ పోయాయనుకొందాం, పోతున్నాయని కొడుకులు చేయదల్చుకొన్నది చేయక మానారా? జనరేషన్ టు జనరేషన్ ఈ విధమైన 'గాప్' ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది ఫాదర్, దటీజ్ బట్ నాచురల్. నన్ను మీరు క్షమిస్తే ఒక్క విషయంచెబుతాను మీ ఆదర్శాలు మీకాలంవి, దే ఆర్ నౌ ఔట్డేటెడ్. నేనిప్పుడు చెడిపోతున్నానని ఎవరనుకొంటారు నా ఫ్రెండ్స్‌నిగాని, నాలాంటి కుర్రాళ్ళనిగాని అనమనండి! దె నెవర్ సే సో. వియ్ ఆర్ విత్ ది టైమ్స్. మీలాంటి పాతకాలపు వాళ్ళ దృష్టిలో మాత్రమే మేం పాడయిపోతున్నట్టు లెక్క ఇప్పటి కుర్రాళ్ళకి "బుద్ధిగా చదువుకోవాలి, ఉద్యోగం చేసుకోవాలి, అమ్మాయిల్ని చెల్లెళ్ళుగా చూసుకోవాలి" అని చెబుతానుకోండి, అవన్నీ చాలా మంచి విషయాలే కాని వాటి కిప్పుడు విలువలేదు. కనుక అవన్నీ చెల్లనినాణాల వంటివి.ఆలోచించండి మీకే తెలుస్తుంది"

బోధి వృక్షం క్రింద గౌతముడి అవస్థ వంటి అవస్థనాదప్పుడు. వాడొక కుర్రాడనీ, సాక్షాత్తు నా కొడుకనీ అనిపించనే లేదు నాకా సమయంలో-వో మహానటుడు స్టేజిమీద తన పాత్రని అతి సహజంగా పోషిస్తున్నట్లు అనిపించింది వాణ్ణిచూస్తుంటే. తనెవరో తనకు తెలిసి ఆగడాలుచేసిన చిలిపి కృష్ణుడికీ, పరిస్థితులు అవగాహనతో పడిపోన్నానని తెలిసే, ఇలా ప్రవర్తిస్తున్న ఈ రవికీ ఏమిటి తేడా ? ఏమో, అసలిది తన పతనమనే అనుకోవాలా?

"అన్నీ తెలిసిన వాడివి నీకు నేనేం చెప్పలేను ఎలా నీకు బావుటుందనితోస్తే అలానే చెయ్యి" అన్నాను కుర్చీలోంచి లేవబోతూ.

"నామీద మీకా మాత్రం గౌరవం ఉన్నందుకు చాలా థాంక్స్ డాడీ. నా మాటలు మీకు బాధ కలిగిస్తే, ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి. నాకు టయిమయ్యింది వస్తాను" అంటూ ఎగిరిపోయాడు వీధిలోకి.

కళ్ళు బైర్లు కమ్మినట్లయింది.


అంతా చీకటి - చీకటి-

లేచినిలబడి గోడను తడుముతున్నాను

"ఏమిటి వెతుకుతున్నారు?" సావిత్రి రుద్ధ కంఠం.

"స్విచ్ ఎక్కడాని?"

సమాధానంలేదు.చెయ్యిపట్టుకొనినడిపించుకొంటూ మాత్రం వెళ్ళింది నన్ను. ●



సీరియల్ సీరియల్

దీపశిఖ

దసరా వేడుకలు ముగిసాయి. ఇక మేమక్కడ ఉండేది మూడురోజులు మాత్రమే. ఆ రోజు రాత్రి భోజనానంతరం అనూభా, నేనూ చదరంగం ఆడుతూంటే ముకుల్ బాబు, అతని పినతల్లి వచ్చారు

"రేపు మా పేద ఇంట్లో ఆతిధ్యం స్వీకరించాలని పిలవడానికొచ్చేం" అన్నాడతను.

"నీ పిలుపే ఆలశ్యం. మాషీమా చేతి భోజనానికి నే నెప్పుడూ సిద్ధమే!" అంది అనూభా. అయితే ఒక హఠాత్ సంఘటనతో కేవలం భోజనానికి బదులు నా మకాం అక్కడికే మార్చవలసి వచ్చింది.

మేమలా మాట్లాడుకుంటూ ఉండగానే ఎవరో వచ్చేరు. అనూ మేనమామకు ప్రమాదంగా ఉందని కబురు. అందరూ ప్రయాణమవుతున్నారు—చందన్‌నగర్ ప్రక్కనే ఉన్న పల్లెటూరికి. ముకుల్ బాబు పినతల్లి నన్ను వాళ్ళింటికి వచ్చేయమంటే ఇట్టే ఒప్పేసుకున్నాను చిన్నప్పటినుండీ వంటరితనమంటే భయం నాకు.

నేను ముకుల్ బాబు ఇంటికి అతిధిగా అనుకున్న దంటే ముందుగానే చేరాను. ఇల్లు చిన్నదైనా అతని పినతల్లి అన్నీ నీట్‌గా సర్ది పెట్టింది. హాలు ప్రక్కనో గది ఉంది.

"అదే ముకుల్ గది. అంతకంటే పశువులసాల నయమనుకో. ఆ పుస్తకాలు,

......జరిగిన కథ......

సంగీత పోటీలో గెలిచాడు ముకుల్ దా. స్నేహితురాలి సెండాఫ్ పార్టీలో ముకుల్ దా గానవాహినిలో కొట్టుకు పోయింది దీప. నటి సుర్జోనూ ముకుల్ దా ఆరాధన పసిగట్టింది అనూభా. ఆమెతో దసరాకి చందన్ నగర్ వెళ్ళింది దీప. అక్కడ ముకుల్ దాతో మాషిమా ప్రేమతో దుర్గాదేవి ఉత్సవజన సందోహంలో భూతల శిఖరాగ్రం మీద ముకుల్ దాని చూసింది దీప...

ఇక చదవండి..........

బొమ్మలు, రంగులు, కుంచెలు ఏనాడో తెగిన సితార్ తీగలు, పేకముక్కలు, పిప్పరమెంట్లు ఇదీ వాడి సంసారం. నన్నా గదిలోకి అడుగుపెట్ట నివ్వడు. తను సర్దుకోలేడు. నెత్తికి ముప్పై ఏళ్ళొచ్చినా పెళ్ళి ఊసెత్తడు. మాట్లాడితే చాలు కవిత్వాలు వల్లిస్తాడు." అని మేమో సణుక్కుంటూ వంటింట్లోకి వెళ్ళిందావిడ.

"దీపా! నీకు బెంగాలీ మరీ అంతగా అర్థమవదు కదూ?" అన్నాడు ముకుల్.

"అవును. కాని ఇప్పుడు మాషీమాఁ అన్నంతవరకూ మాత్రం అంతా అర్థమయింది" అన్నాను నవ్వుతూ.

"మాషీమాఁకి నేనంటే పిచ్చి అభిమానమే తప్ప నన్నర్థం చేసుకోదు. అసలు... అసలు ఆ మాటకొస్తే నేనేమిటో నాకే అర్థం కావడం లేదింతవరకూ!'' కొంచెం కలవరపాటుతో అన్నాడు.

"ఆ ప్రయత్నంలో ఎప్పుడైనా నా అవసరం పడితే పిలవండి. తప్పక వస్తాను" అని నేనన్నప్పుడు మాత్రం అతని ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

సాధారణంగా పై చోటుకెళితే నాకు నిద్రరాదు కాని ఆ రాత్రి నే నాదమరచి నిద్రపోయాను. అది పరాయి ఇల్లన్న భావం నాలో ఎంతగా లేకపోయిందంటే మర్నాడు ఉదయం ఎనిమిది గంటలవరకూ నాకు మెలకువ రాలేదు.

నేను లేచి పెరటిలోకి వెళ్ళేసరికి తడికల బాత్‌రూం తయారయి ఉంది.

"చూశావా? ఆడపిల్ల ఇంటిలో ఉన్నదంటే ఎలాంటి వాడికయినా శ్రద్ధ కలుగుతుంది. ఇంటికి కళ వస్తుంది. మా ముకుల్ నా మాట వినడు. నువ్వూ, అనూ కలిసి ఈ దఫా ఎలాగయినా వాడిని పెళ్ళికి ఒప్పించండమ్మా" అంది మాషీమాఁ మెల్లగా నా దగ్గరకు వచ్చి.

"అదేమాత్రపు పని!" చిటికెలో తేల్చి చెప్పేసాను నేను

నేను స్నానాదికాలు ముగించుకు రాబోయేసరికి పెద్ద పూల పొట్లం తెచ్చి ఇచ్చిందావిడ "నీకు పువ్వులంటే చాలా ఇష్టంట కదూ! ముకుల్ ఎవరి చేతో పంపించాడు, ఇంద"

చేమంతులు - సంపెంగలు - గులాబీలు! తనివితీరా తలనిండా తురుముకున్నాను. ముకుల్ ఇంకా ఇంటికి రాలేదు. వంట పని ముగించుకుని, "ముకుల్ గది చూపిస్తాను రా. నేను పశువులసాల అనేదెందుకంటానో అర్థమవుతుంది" అని తోలుకెళ్ళింది మాషీమాఁ. పవిత్రమయిన దేవాలయంలోకి అడుగిడుతున్నట్లే అనిపించింది నాకు. అంతేకాదు అస్తవ్యస్తంగా పడిఉన్న వస్తువులతో నా కళ్ళకదొక మాడర్న్ ఆర్ట్‌లా కూడా కనిపించింది.

ఎ.శ్యామలారాణి

కిటికీలోంచి రివ్వున గాలి వీచింది. నాతలలోని పూల పరిమళాలు నన్నుక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆ గాలి విసురుకి టేబిలు మీదున్న పుస్తకం ఎగిరి కింద పడింది. మాషీమాం వంగితీసి, ఆ పుస్తకం తిరగేసింది, అంతా బెంగాలీలో రాసి ఉంది.

"ఇలా కవిత్వాలు రాస్తూ కూచుంటాను. దాన్లో ఏమి ఆనందముందో నాకయితే అర్థం కాదు" అంది.

"మాషీమాం! ఏమీ అనుకోకపోతే నాకు కాస్త చదివి చెప్పరాదూ!" అంటే నన్ను కూడా వింతగా చూస్తూ కళ్ళద్దాలు సవరించుకుని 'సరే కూచో' ఎందుగాని అందావిడ.

అది కవితా ధార. అంతా అర్థం చేసుకోగల భాషాజ్ఞానం నాకు లేదు కాని భావం మాత్రం బోధపడుతూనే ఉంది.

'నా కళ్ళు ఎంత పుణ్యం చేసుకన్నాయి. ఎంత సౌందర్య రాశిని చూడగలిగాను! ముట్టుకుంటే మాసిపోయే, పట్టుకుంటే కందిపోయే ఆ సౌందర్యానికే పేరు పెట్టినా అందంగానే ఉంటుంది. ఆ సుందర రూపాన్ని నీ చేతులతో చిత్రించగలవా? నువ్వు నిజమైన చిత్రకారుడి వనిపించుకోగలవా? అని నాలోని చిత్రకారుడు నన్ను ఊపి ఊపి ప్రశ్నిస్తున్నాడు. ఆనందం అంచులు దాటితే మూగతనమే ఆవరిస్తుంది కాబోలు.'

మాషీమా చదువుకుపోతుంది ఏదో సోదలా, నా హృదయం నాట్యం చేస్తోందని ఆమెకేం తెలుసు? మరో పేజీలో......


'ఊహుం! నావల్ల అయ్యేపనికాదు ఆ అందం సామాన్యమైనది కాదు. ఏ దివ్య లోకాల్లోనో ఉండవలసిన అపూర్వ సౌందర్యమూర్తి బాట మరచి మాలోకానికొచ్చి నట్లుంది. అరే! ఆదేవి నా పేద గడపలోనే అడుగు పెట్టిందే. ఏమని చెప్పను నా ఆనందం! ఆదేవి నర్పించేందుకేముంది నా దగ్గర? నా గుండెల్లో పొంగి పొరలే ప్రేమామృతం తప్ప. నాకు దేవుడిచ్చిన సంపద అదొక్కటే కదా!'

పరవశంతో నాకళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. నే నెంత అదృష్టవంతురాలిని!

మాషీమాం చదువుకుంటూపోతూనే ఉంది—శ్రోతను అస్సలు పట్టించుకోకుండా. అదీ మంచిదే.

'నా పూజ పూర్తి కాలేదు. అయినా నేనోడిపోలేదు' ఎంత చక్కగా అన్నాడు. రవీంద్రుడు. 'జీవానే జాతో పూజా హోతోన శారా, జానీ, హే జానీ, తావో హోయునీ హారా!' ఆ దివ్య సౌందర్యం నన్ననుగ్రహించింది. ఏ యోగులకో తపస్వాలకో లభించవలసిన ఉన్నత స్థితికి నన్ను తీసుకుపోయిన ఆదేవి సాన్నిధ్యం నాకు జీవిత పర్యంతమూ లభిస్తుందా? నేనంతటి భాగ్యశాలినా?'

అంతులేని నీ ప్రేమకు పాత్రమైన నాజన్మ ధన్యమైపోయింది ముకుల్ బాబూ! ఈ జీవితం నీకోసం కాకపోతే నిరర్థకమే! కళ్ళంట టపమని జారిపడిన ఆనందా



శ్రువుల్ని మాషీమా చూడకుండా తుడుచుకున్నాను.
మరో పేజీ—

"నా యుగయుగాల తపస్సుఫలించి సౌందర్యం సాకారమై వచ్చినట్లుంది. ఇంకొక్క క్షణం కూడా వదులుకోలేను అంటున్నాడు నాలోని పిచ్చివాడు."
"చేతకానివాడా! ఎందుకీ వ్యర్థ వేదన? చేయి తగిలితే ఆ సౌందర్యం కమిలిపోతే అప్పుడు నువ్వు సహించగలవా? జీవించి ఉండగలవా?" అని నన్ను నిగ్గదీసి అడుగుతున్నాడు నాలోని కళాకారుడు.
అవివేకీ! సౌందర్యం ఆత్మానుభూతి. అది ఎప్పుడు నువ్వు సశరీరమని భావింవావో అప్పుడే దానికీ వృద్ధక్షయాలుంటాయి. సంయోగవియోగాలుంటాయి. జరామరణాలు ఉంటాయి. వీటన్నిటిని అధిగమించి ముందుకి పో' అంటున్నాడు నాలోని వేదాంతి.
నేను పిచ్చివాడినా? కళాకారుడినా? వేదాంతినా? నేనెవరు? నేనెవరు?........

... ...

నేనింత ఆరాధనకు తగనేమో ముకుల్‌బాబూ! నేనొక సర్వసామాన్యమైన మనిషిని! నేను లోలోనే ఆక్రోశిస్తున్నాను.
మాషీమా ఉస్సురని నిట్టూరుస్తూ పుస్తకం ప్రక్కన పడేసింది, "ఏమిరాత్రలో! నా కొక్క ముక్క అర్థం కాదు కదా" అంటూ.
ముకుల్‌బాబు వచ్చేడు. మాషీమా భోజనం వడ్డించింది. తింటూ తింటూ మధ్యలో నన్ను పరిశీలనగా చూస్తూనే ఉన్నాడతను-బారెడు జడతో, తలనిండుగా పువ్వులతో వెంకటగిరి జరీ చీరలో ఉట్టిపడుతున్న తెలుగుదనాన్ని గమనిస్తున్నాడనిపించింది.
భోజనాలయ్యేక తీరికగా వసారాలో కూర్చున్నాం.
"ఇంతటి సౌందర్యాన్ని సృష్టించగలిగిన వాడెంత అదృష్టవంతుడో కదా!" అన్నాడు ధ్యానమగ్నుడైనట్లుగా కళ్ళు మూసుకుని.

నాలో చిన్న చిలిపితనం పొందులేసింది.

"ఈ మెచ్చుకోనేది పిచ్చివాడా? కళాకారుడా? వేదాంతా?" అన్నాను. ముకుల్‌బాబు మైకం వదిలినట్లు కళ్ళు విప్పి చూసాడు.

"అంత ఆశ్చర్యపోతారెందుకు? మీరు కవిత్వం రాశారంటే కుతూహలంకొద్దీ మాషీమాం చేత చదివించుకుని విన్నాను"

"నేనెవరో నీకైనా తెలిసిందా దీపా?"—ఎంత అమాయకంగా అన్నాడని ఆ మాట!

"అది తర్వాత చెప్తాను. ముందు నాదో కోరిక తీర్చాలి"

"ఏమిటది?" ప్రాణాలైనా ఇచ్చేస్తానన్నంత స్థిరమైన కంఠం.

"మీ సంగీతం విన్నాను. కవిత్వం చదివించుకున్నాను. చిత్రకారుడిగా చూడాలనుంది. దయచేసి నా బొమ్మ గీయరూ?" అంటున్నాను, మాషీమాం వచ్చింది.

"మాషీమాం దీప తన బొమ్మ గీయమంటోంది" బెంగాలీలో చెప్పేడు ముకుల్‌బాబు.

మషీమాం ఫకాలున నవ్వింది.

"ఇక అయినట్టే. ఇదివరకొకసారి ముకుల్ నా బొమ్మ వెయ్యరా అంటే మాషీమాం నిన్ను చిత్రించాలంటే ముందు అమాయకత్వాన్ని చిత్రించాలి. అప్పుడా బొమ్మ నీదికాదని నువ్వు అసంతృప్తి చెందవచ్చు. వద్దులే అన్నాడు. ఇక నీ బొమ్మ ఎలా వేస్తాడా! వీడేమి చిత్రకారుడమ్మా! వట్టి పిచ్చి సన్యాసి" అంది బోసి నోటితో నవ్వేస్తూ.

"అయితే నా కోరిక తీరదన్నమాట!" నేను నిరాశపడ్డాను. ముకుల్‌బాబులో కలవరం కనిపించింది. "లేదు...లేదు....తప్పక వేస్తాను. అయితే ఎలా వెయ్యగలనన్నది నేనే ప్రస్తుతం తేల్చుకోలేక పోతున్నాను. నాకు కొన్ని గంటల వ్యవధి కావాలి. దయచేసి నాతో వచ్చి నేను చెప్పేవరకు కదలకుండా కూర్చోగలవా?" అన్నాడు.

"నే నిప్పుడే సిద్ధం." ఉన్నపాటున లేచాను నేను.

నేనిలా అనటమే తడవుగా ముకుల్‌బాబు తన గదిలోకి వెళ్ళి చిత్రలేఖనానికి కావలసిన సామాగ్రి అంతా తీసుకుని వచ్చేడు. నన్ను తనతో రమ్మని ముందుకి నడిచాడు. మాషీమాంతో చెప్పి నేనతన్ని అనుసరించాను.

మబ్బుపట్టి వాతావరణం చల్లగా పొడిగా ఉంది. మామిడి తోపు గుండా చకచక సాగిపోతున్నాడు ముకుల్‌బాబు. కృతనిశ్చయుడై తపోవనానికి వెళుతున్నవాడిలా. అలా అతన్ని అనుసరిస్తూ ఎంత దూరమైనా వెళ్ళిపోవాలనే ఉంది నాకు. అన్యజన సంచారంలేని ఆ రమణీయ ప్రకృతిలో కేవలం అతను-నేను! చిత్రమైన అనుభూతి! కలలో తేలిపోతున్నట్లుగా నడచిపోతున్నాను నేను. ఒకచోట ఆగేడతను.

స్టాండువేసి బోర్డుకి పేపర్ బిగించాడు. ప్రక్కగా అందమైన చెరువుంది. ఒడ్డునున్న మామిడిచెట్టు కొమ్మొకటి అంతకన్నా అందంగా నాట్యభంగిమలో నీటిని స్పృశిస్తూ వాలి ఉంది. చెరువులో తామరలు దండిగా ఉన్నాయి. ఒడ్డున పచ్చని గడ్డిపూలు

విరగబూచి తలలూపుతున్నాయి. అక్కడి కోయిలలకు ఈ ఋతువు, ఆ ఋతువు వేళాపాళా అని లేనట్టుంది! అదేపనిగా కూస్తూందో కోయిల. చెరువు పై నుండి వస్తున్న గాలికెరటాలు శరీరానికి చల్లగా మత్తుగా తగుల్తున్నాయి.

ప్రక్కనున్న రాయిమీద కూర్చున్నాను. ముకుల్ బాబు నా ముఖంలోకి తదేకంగా చూస్తూనే ఉన్నాడు. చూస్తూనే ఉన్నాడు.

ఆశ్చర్యం! అతని ముఖ భావాలే మారిపోయాయి. ఎప్పుడూ అమాయకంగా కనిపించే అతనిలో ఇంత గాంభీర్యం ఉందాని విస్తుపోతూ చూస్తున్నాన్నేను.

అతని చేతిలోని కుంచె అందంగా పోస్టర్ కలర్స్ అద్దుకుంటూ ముద్దుముద్దుగా స్కెచ్ మీద ముద్రలు వేస్తూనే ఉంది. అతను తపస్సమాధిలో ఉన్న యోగిలా కనిపిస్తున్నాడు నా కళ్ళకు.

ఎంతటి ప్రేమారాధన! దీనికి నేను తగుదునా? అయాచితంగా లభిస్తున్న ఈవరాన్ని నిలుపుకునే శక్తి, అదృష్టము నాకున్నాయా? నా మనసు రకరకాలుగా తర్కించుకుంటూ రంగుల కలలో విహరిస్తోంది. ఆలోకంలో నన్నడ్డు పెట్టేవారుగాని, నిర్బంధించేవారుగాని లేరు. పురి విప్పిన మయూరిలా నృత్యం చేస్తూంది నా హృదయం.

"దీపా" అన్నాడు ముకుల్ బాబు. పువ్వులు జలజలరాలినట్లు.

నేనీ లోకంలో పడ్డాను.

జ్ఞానోదయమయిన బుద్ధుని ముఖవర్చస్సును నిశ్చలంగా, నిర్మలంగా ఉన్న ముకుల్ బాబులో చూడగలిగాను నేను.

"బొమ్మ పూర్తయింది" అన్నాడు.


అ[త్రంగా లేచిన ఆ లిప్త మా[త్రపు కాలంలో నా మనస్థితి ఏమని వర్ణించను?
"చూడు" అంటూ పక్కకు తొలిగాడతను.
నా కళ్ళ కొక్కసారి మెరుపు కొట్టినట్లయింది.
రంగులు రంగులు రంగులు! కళ్ళు చెదిరిపోయే రంగులు! కుడి ఎడమలుగా ఉన్న రెండు తెల్లని బింబాల వద్ద మొదలైన ఆ రంగుల వెల్లువలు [క్రమ[క్రమంగా విస్తృత మౌతూ ఒకదాని నొకటి ఎంత వేగంగా ఢీ కొందామా అన్నట్లుగా పొంగి పొరలు తున్నాయి. ఆ రెండు [ప్రవాహాల సంగమం బలేగమ్మత్తుగా ఉంది. ఆ వెల్లువలు ఉరుకు, పరుగులతో చేరి ఒకటిగా మారిన చోట ఏమిటది?! కార్తిక పూర్ణిమనాటి చం[ద్రబింబానికి మచ్చ లేకుండా ఉంటే ఎలా ఉంటుందో అలా ఉందొక తేజో బింబం.

అయింది మాషీమాం చెప్పినంతా అయింది. నిజంగా అంతకంటే ఎక్కువే అయింది. నాబొమ్మేదసలు?
"నన్నింతసేపూ కూచో పెట్టి మీరు చేస్తున్నదిదా" అన్నాను.
"నువ్వు లేకపోతే నేని చి[త్రం వెయ్యగలిగేవాడినా." అన్నాడతను.
"ఇదేమిటో, నాకర్థం అయ్యేది మా[త్రం కాదు—ముకుల్ బాబూ నేను ఆర్టిస్టుని కాను" అన్నాను డీలాపడిపోతూ.
"నా కళ్ళతో చూడు దీపా! అంతా అర్థమవుతుంది. నన్నేం చెయ్యమంటావు? ఇలా తప్ప మరొకలా చి[త్రించలేకపోయాను నేను. నిన్ను చి[త్రించాలంటే ముందు [ప్రేమ'ను చి[త్రించాలి. ఆ [ప్రేమకు రూపంలేదు. రూపంలేని [ప్రేమ రూపమున్న సౌందర్యాన్ని ఎలా సృష్టించగలదు? అందుకే ఆ సౌందర్యం కూడా అశరీరమై పోయిందిక్కడ. ఆ కుడి ఎడమలుగా ఉన్న రెండు తెల్లని బింబాలు ఒకటి [ప్రేమ-ఒకటి సౌందర్యం ఆ రెండు రంగుల వెల్లువలుగా మారి, తిరిగి కలిసిన చోట ఆవిర్భవించేది తేజస్సు మా[త్రమే. ఆ కలయిక అపురూపమైనది. వియోగ మెరుగనిది" అన్నాడు.

ఆహా! ఎంత చక్కటి భావన! నా ఒళ్ళు పులకరించిపోయింది. ఒక సుకుమార కవి కుమారుడు ముకుల్ బాబు చి[త్రంలోనుండి తొంగిచూస్తున్నాడు. కృష్ణశాస్త్రిగారిని గుర్తు చేస్కోకుండా ఉండలేకపోయాను.

"[ప్రేయసి సోయగమ్మునకు లేదు శరీరము
లేదు మేను నా తీయని [ప్రేమకేని
కలదే ఎడబాటిక మాకు?"

నా మనసు మెత్తగా తడిసి ముద్దయి అతని పాదాల ముందు మోకరిల్లింది.
అంతలోనే వెన్ను చరిచినట్లయింది. 'వియోగమెరుగనిది' అని ఎందుకన్నాడు ముకుల్ బాబు?
"అశరీర సౌందర్యోపాసనలో కలిగే ఆనంద మేమిటో!" ఆ [ప్రశ్ననే మరొకలా



అడిగాను, వెంటనే వచ్చింది సమాధానం.

"అందరాని జాబిల్లిని, అందాల హరివిల్లుని చూస్తే కలిగే ఆనందమే ఒక ఉత్కృష్ట స్థితిని చేరుకుందికి అవి ఆలంబన. సౌందర్యమూ అంతే. అవి ఎప్పుడూ ఎవ్వరికీ స్వంతం కావు. అవి...అవి..." అంటూ ఆగిపోయాడు.

"నేను అందరాని జాబిల్లిని, హరివిల్లుని కాను. మామూలు మనిషిని" అనాలని పించింది.

పడమటి దిక్కున ఫెళఫెళమంది ఆకాశం. అంతవరకు ఆవరించి ఉన్న మబ్బులలో కాలగమనం తెలియలేదు. కాని ఇంచుమించుగా సాయంకాలం అయిపోయింది పిట్టలు గూళ్ళు చేరుకుంటున్నాయి. హోరున గాలి రేగింది. చెరువులో మామిడి కొమ్మ సయ్యాటలాడుతూంది.

ముకుల్‌బాబు సరంజామా అంతా కట్టేశాడు.

మధ్యాహ్నం నుండి ముసురుకున్న మేఘాలు సన్నగా జల్లు కురియటం ప్రారంభించాయి. మేమిద్దరం చకచకా నడుస్తున్నాము. అనూభా పరుగెత్తుకుంటూ మాకు ఎదురొచ్చింది.

"ఈ బాబూ మొషాయ్ నీ బొమ్మ వేస్తానని తీసుకొచ్చాడట. నేనెన్నాళ్ళుగానో అడిగి ఛస్తున్నా వెయ్యలేదుచూడు" అంది వస్తూనే సాధింపు మొదలెడుతూ. కోపంవస్తే ముకుల్‌దా కాస్తా "బాబూ మొషాయ్" అయిపోతాడు.

"ఏమిటి ప్రయోజనం అనూ? నిన్ను చిత్రించాలంటే ముందు చిలిపిదనాన్ని చిత్రించాలి అప్పుడా బొమ్మ నీదని నువ్వు ఒప్పుకోకపోవచ్చు" అన్నాన్నేను కొంటెగా ముకుల్‌బాబుని చూస్తూ

అదేమీ గమనించనట్లుగా "మీ మావయ్య ఎలా ఉన్నారు?" అనడిగాడు ముకుల్ బాబు,

"గడబిడ చేసాడుగాని బాగానే ఉన్నాడులే. రేపేగా మా ప్రయాణం, అందుకే

వచ్చేసాము, అన్నట్లు నీ ప్రయాణం ఎప్పుడు?" అనడిగింది అనుభా.
"ఏమో! ఈసారి పెళ్ళి చేసుకుంటేనేగాని చందన్‌నగర్ దాటి కాలు బయట పెట్టడానికి వీల్లేదంటూంది మాషీమాం. అంతవరకూ మీరిద్దరూ కూడా వెళ్ళడానికి వీల్లేదు" అన్నాడతను నన్ను చూసి చిన్నగా నవ్వుతూ,
"ఎందుకని?" ఆశ్చర్యపోయింది అనుభా.
"ఎందుకేమిటి? నువ్వూ, అనుభా కలిసి ముకుల్‌ని పెళ్ళికి ఒప్పించాలి అని మాషీమాం అంటే 'అదెంతలో పని!' అంది నీ స్నేహితురాలు. మరి ఆ బాధ్యత మీదేకదా"-నవ్వేడతను.
"నీ ఒప్పుదల సంగతికేంగాని, ఇంతకీ నిన్నేపిల్ల చేసుకుంటుందబ్బా?" వర్షపు నీళ్ళలో కాళ్ళు తపతపలాడిస్తూ కొంటెగా అంది అనుభా.
"ఏమోమరి! ఆ బాధ్యత వహించిన వారికే తెలియాలా సంగతి!" చిలిపిదనంతో ముకుల్ బాబేమీ తీసిపోలేదు-అందుకే....
"ఎవరైనా శరీరంలేని అందాల రాశిని వెతికిపెట్టలేవా అనూ? మీ ముకుల్‌దా కోసం" అనగలిగాను చురుగ్గా.
"ఏమన్నావ్?" అట్టే నిల్చుండిపోయింది అనూభా. "శరీరంలేని అందాల రాశా? అందంలేని శరీరాలు చాలా చూసేను కాని శరీరంలేని సుందరిని నేనెక్కడ చూడలేదే! బాగుంది. చాలా బాగుంది. ఇంతకాలం ముకుల్‌దా ఒక్కడే పిచ్చివాడను కున్నాను. నీకూ పిచ్చెత్తుతూందన్నమాట!" భయంగా చూసింది అనుభా
"పిచ్చి కాదు అనూ? అది కళాదృష్టి! కళాకారులకే ఆ అశరీర సౌందర్యం గోచరమవుతుంది" అన్నాను నవ్వాపుకుంటూ.
"ఓస్నా?" ఏదో అర్థమైనట్లు తల ఆడించింది. "అవును సుమా! అలావింటూన్న కొద్దీ నాకూ కొద్దిగా కళాదృష్టి వస్తున్నట్లే ఉంది. మరేం, ముకుల్‌దా పెళ్ళి కుదిరిందే అనుకో!"
"ఎలా?"
"సింపుల్! వెరీ సింపుల్! ఈ ఊళ్లో రాఖాల్‌బాబు అని ఓ ప్రసిద్ధ భూతవైద్యు డున్నాడులే. అతనితో ఒక్కమారు చెప్తే అలాంటి అశరీర సౌందర్యాల్ని ఒకటి కాదు-ఎన్ని కావాలంటే అన్ని ముకుల్‌దా మీదికి వదలగలడు" అంది.
నాకు పొట్ట చెక్కలయ్యేలా నవ్వొచ్చింది.
ముకుల్‌బాబు అనూ నెత్తిన 'తపీమని' ఒక్కటేశాడు.
"లేకపోతేనట-శరీరం లేని సౌందర్యం కావాలట—ఈ బాబూ మొషాయ్‌కి! మాషీమాంతో చెప్తానుండు! అసలు అందాలు, శరీరాల ప్రసక్తి లేకుండా ఇట్టే కర్రతో పెళ్ళి చేస్తుంది" ముకుల్‌బాబుకి మరి అందకుండా పరుగు తీసింది అనూ.
ఆ రాత్రే మళ్ళీ నా మకాం అనూభా ఇంటికి మారిపోయింది. ఆ ఇంటిని వదిలి వెళ్తూంటే నా ఇంటిని, నా వాళ్ళని వదలి పోతున్నట్లుగా అనిపించింది. (సశేషం)

విరగబూచి తలలూపుతున్నాయి. అక్కడి కోయిలలకు ఈ ఋతువు, ఆ ఋతువు వేళాపాళా అని లేనట్టుంది! అదేపనిగా కూస్తూందో కోయిల. చెరువు పై నుండి వస్తున్న గాలికెరటాలు శరీరానికి చల్లగా మెత్తగా తగుల్తున్నాయి.
ప్రక్కనున్న రాయిమీద కూర్చున్నాను. ముకుల్ బాబు నా ముఖంలోకి తదేకంగా చూస్తూనే ఉన్నాడు. చూస్తూనే ఉన్నాడు.
ఆశ్చర్యం! అతని ముఖ భావాలే మారిపోయాయి. ఎప్పుడూ అమాయకంగా కనిపించే అతనిలో ఇంత గాంభీర్యం ఉందాని విస్తుపోతూ చూస్తున్నాన్నేను.
అతని చేతిలోని కుంచె అందంగా పోస్టర్ కలర్స్ అద్దుకుంటూ ముద్దుముద్దుగా స్కెచ్ మీద ముద్రలు వేస్తూనే ఉంది. అతను తపస్సమాధిలో ఉన్న యోగిలా కనిపిస్తున్నాడు నా కళ్ళకు.
ఎంతటి ప్రేమారాధన! దీనికి నేను తగుదునా? అయాచితంగా లభిస్తున్న ఈవరాన్ని నిలుపుకునే శక్తి, అదృష్టము నాకున్నాయా? నా మనసు రకరకాలుగా తర్కించుకుంటూ రంగుల కలలో విహరిస్తోంది. ఆలోకంలో నన్నడ్డు పెట్టేవారుగాని, నిర్బంధించేవారుగాని లేరు. పురి విప్పిన మయూరిలా నృత్యం చేస్తూంది నా హృదయం.
“దీపా” అన్నాడు ముకుల్ బాబు. పువ్వులు జలజలరాలినట్లు.
నేనీ లోకంలో పడ్డాను.
జ్ఞానోదయమయిన బుద్ధుని ముఖవర్చస్సును నిశ్చలంగా. నిర్మలంగా ఉన్న ముకుల్ బాబులో చూడగలిగాను నేను.
“బొమ్మ పూర్తయింది” అన్నాడు.

అ్రతంగా లేచిన ఆ లిప్త మాత్రపు కాలంలో నా మనస్థితి ఏమని వర్ణించను?
"చూడు" అంటూ పక్కకు తొలిగాడతను.
నా కళ్ళ కొక్కసారి మెరుపు కొట్టినట్లయింది.
రంగులు రంగులు రంగులు! కళ్ళు చెదిరిపోయే రంగులు! కుడి ఎడమలుగా ఉన్న రెండు తెల్లని బింబాల వద్ద మొదలైన ఆ రంగుల వెల్లువలు క్రమక్రమంగా విస్తృత మౌతూ ఒకదాని నొకటి ఎంత వేగంగా ఢీ కొందామా అన్నట్లుగా పొంగి పొరలు తున్నాయి. ఆ రెండు ప్రవాహాల సంగమం బలేగమ్మత్తుగా ఉంది. ఆ వెల్లువలు ఉరుకు, పరుగులతో చేరి ఒకటిగా మారిన చోట ఏమిటది?! కార్తిక పూర్ణిమనాటి చంద్రబింబానికి మచ్చ లేకుండా ఉంటే ఎలా ఉంటుందో అలా ఉందొక తేజో బింబం.
అయింది మాష్టారు చెప్పినంతా అయింది. నిజంగా అంతకంటే ఎక్కువే అయింది. నాబొమ్మేదసలు ?
"నన్నింతసేపూ కూచో పెట్టి మీరు చేస్తున్నదదా" అన్నాను.
"నువ్వు లేకపోతే నేని చిత్రం వెయ్యగలిగేవాడినా." అన్నాడతను.
"ఇదేమిటో, నాకర్థం అయ్యేది మాత్రం కాదు—ముకుల్ బాబూ నేను ఆర్టిస్టుని కాను" అన్నాను డీలాపడిపోతూ.
"నా కళ్ళతో చూడు దీపా! అంతా అర్థమవుతుంది. నన్నేం చెయ్యమంటావు? ఇలా తప్ప మరొకలా చిత్రించలేకపోయాను నేను. నిన్ను చిత్రించాలంటే ముందు ప్రేమ'ను చిత్రించాలి. ఆ ప్రేమకు రూపంలేదు. రూపంలేని ప్రేమ రూపమున్న సౌందర్యాన్ని ఎలా సృష్టించగలదు? అందుకే ఆ సౌందర్యం కూడా అశరీరమై పోయిందిక్కడ. ఆ కుడి ఎడమలుగా ఉన్న రెండు తెల్లని బింబాలు ఒకటి ప్రేమ- ఒకటి సౌందర్యం ఆ రెండు రంగుల వెల్లువలుగా మారి, తిరిగి కలిసిన చోట ఆవిర్భవించేది తేజస్సు మాత్రమే. ఆ కలయిక అపురూపమైనది. వియోగ మెరుగనిది" అన్నాడు.
ఆహా! ఎంత చక్కటి భావన! నా ఒళ్ళు పులకరించిపోయింది. ఒక సుకుమార కవి కుమారుడు ముకుల్‌బాబు చిత్రంలోనుండి తొంగిచూస్తున్నాడు. కృష్ణశాస్త్రిగారిని గుర్తు చేసుకోకుండా ఉండలేకపోయాను.

"ప్రేయసి సోయగమ్మునకు లేదు శరీరము
లేదు మేను నా తీయని ప్రేమకేని
కలదే ఎడబాటిక మాకు?"

నా మనసు మెత్తగా తడిసి ముద్దయి అతని పాదాల ముందు మోకరిల్లింది. అంతలోనే వెన్ను చరిచినట్లయింది. 'వియోగమెరుగనిది' అని ఎందుకన్నాడు ముకుల్‌బాబు?
"అశరీర సౌందర్యోపాసనలో కలిగే ఆనంద మేమిటో!" ఆ ప్రశ్నే మరొకలా



TARA - CBNPW - 1310/83 - TEL



భానుమతి

తను చిన్నప్పటినుండ నాకళ్లె దుటే పెరిగినా ఈ యేడాదిలో

తన శరీరంలోనూ అందంలోనూ మార్పులు కలిగినట్టే తన ఆలోచనా పంధుల్లో కూడా ఎంతో తేడా నాకు స్పష్టంగానే కనిపిస్తున్నది.

భానుమతి మనసు నేను చదవగలను. ఆ విషయం ఆ పిల్లకూ తెలుసు. "మీరు కంత్రీ" అంటుంది.

"నీవు తక్కువ చుప్పనాతీ" అంటూ నవ్వేసేవాన్ని. 'హు' అని కనుల చివర్ల నుండి చూసి మూతి విరిచేది.

నా దగ్గర తనకి ఎంతో చనువు, స్వతంత్రం ఉంధి. అందుకే ధైర్యంగా తన మనసులోని మాటలు అనేయగలదు.

అక్కయ్య కూతురు రోహిణి, భానుమతి ఇద్దరూ స్నేహితులు—వీళ్ళకు మరో స్నేహితురాలు సరస్వతి. ముగ్గురూ

నేను

రెంటాల హనుమత్ప్రసాద్

ఇంటర్ చదువుతున్నారు. రోజూ సాయంత్రం కాలేజీ వదిలేక చదువు వంకతో ముగ్గురూ డాబామీద చేరేవారు. భానుమతి అన్న నాస్నేహితుడే. చిన్నప్పటి నుండీ వాళ్ళింట్లోనే ఎక్కువ సమయం గడిపేవాడిని. అందుకే భానుమతికి అంత చనువు నా దగ్గర.

ఆఫీసు నుండి రాగానే బట్టలు మార్చుకు వచ్చి కుర్చీలో చేరగిలబడి ఆకాశంకేసి చూస్తుంటే భానుమతి ఎగరొప్పుతూ పైకి వచ్చేసింది.

మీరున్నారా' ఆమాటలో ఏదో అర్థం.

'మరెవరనుకుంటున్నావు?" పై నుండి ఎగాదిగా చిలిపిగా చూసేశాను. అలా చూస్తే తనకి సిగ్గని నాకు తెలుసు. కావాలనే అలాచూస్తాను. కొద్దిక్షణాలు సిగ్గుతో కనులు దించుకుంది.

తనూ అలానేచూస్తూ "రోహిణి వుందనుకున్నాను"-నవ్వేసింది.

"క్రింద స్నానంచేస్తున్నది దాకూర్చో" అన్నాను.

"వద్దులే నే వెళ్తా"

"ఏం నీ స్నేహితురాలు లేకుంటేకూర్చో కూడదా?"

"ఎందుకు కూర్చోవడం." కనుబొమ్మలు ముడివేసి మూతి తిప్పేసింది.

"వెధవ ప్రశ్న"

"నే వెళ్తా"

"అబ్బ కూర్చోమంటుంటే"

"చంపుతున్నారు బాబూ చెప్పండి" అంటూ చటుక్కున పక్కనే వున్న చాప మీద కూలబడింది.

"నీకు పొగరెక్కింది" పళ్ళు బిగించి ఓసారి ఎగాదిగా చూసేను బలవంతాన కోపం అభినయిస్తూ.

"ఎవరు చెప్పేరు" కళ్లు చిట్లించిచూస్తూ తను కొద్దిగా కోపం తెచ్చుకోవడానికి ప్రయత్నించబోయి చేతనవకనవ్వేసింది.

"ఒకరు చెప్పేదేంటి. నాకు తెలియదనుకున్నావా"

"అది మీ భ్రమ" ఓక్షణంపాటు కను రెప్పలు మూసేసి నమ్మకంగా అనేసింది "భ్రమ ఏమిటి నీ బొంద" నవ్వుతూ అన్నాను.

"ఊ" అనేసింది అదోలాచూస్తూ.

అలా తను చూస్తే నాకిష్టం. ఆచూపుల్లో ఓ విధమైన నిర్లక్ష్యం, అహంకారం, పొగరుమోత్తనం, అందం, చిలిపితనం అన్నీ కొట్టొచ్చినట్టు స్పష్టమవుతాయి.

"అవునూ. ఏమిటీమధ్య మా స్నేహితురాలు సరస్వతితో నవ్వుతూ మాట్లాడేస్తున్నారు" చిరుకోపంగాచూస్తూ ఏదో అనుమానంగా అడిగేసింది.

"అసూయగాఉందా"నవ్వుతూ అన్నాను.

"నాకేందుకు ఎవరెట్లాపోతే. ఐనా మీ బుద్ధి నాకు తెలియందైతేకదా" కచ్చగా చూస్తూ పిడికిలి బిగించి కళ్లు కోపంగా పెట్టేసింది.

"అలా చాప మీద నీవు మూతి ముడుచుకు కూర్చుంటే ఎంత ముచ్చటగా వున్నావో తెలుసా" కాస్త ముందుకు వంగి అన్నాను

"నాబొంద ముచ్చట" అని నుదురు కొట్టుకుంది ఓసారి పెద్ద ఆరిందాలా.

"నిజం నీకు తెలియదు"


"ఇలామాట్లాడొద్దనిఎన్నిసార్లుచెప్పాను"

"మరెలా మాటాడమంటావు"

"అబ్బ ఊరికే విసిగించకండి. నే వెళ్ళిపోతా" కోపంగా అంది.

"నా బంగారానివి కదూ కూర్చో. నీవు పోతే నాకు బోర్ కొట్టేస్తుంది. నీ వెప్పుడొస్తావా అని నే ఎదురు చూస్తుంటే నీవలా వెళ్ళిపోతానంటావేం"

"ఊ—మీతో కూర్చుని కబుర్లాడదామని వచ్చాననుకున్నారా- ఆశ పాపం" కోపాన్ని మర్చిపోయి నవ్వేసింది.



"ఆలా నవ్వక"

"మరెలా నవ్వాలి"

"నువ్వలా నవ్వుతుంటే ఆరెండు బుగ్గలు పిండేయ బుద్ధవుతుంది."

"ఆ... ఆ... అవుతుంది, నేనేం ఊరుకోను."

"ఏం చేస్తావేం" అంటూ లేవబోయాను.

"మీరు లేచారంటే నే ఊరుకోను!"

"పరుగెడతావా"

"నన్నందుకోలేరు."

"అర్ధకాళ్ళేసుకుని నీవెం పరిగెడతావు" ఉడికించబోయాను.

"రన్నింగ్‌లో ఫస్ట్ వచ్చేను తెలుసా."

"కుక్క 'భౌ' అన్నప్పుడా?"

"నాకేం భయం లేదు" మూతి కోపంగా పెట్టేసి చూసింది.

"సర్లేగాని ఇందాక అన్నావు, నా స్నేహితురాలు సరస్వతితో ఈ మధ్య నవ్వుతూ మాట్లాదేస్తున్నారేమిటి అని. నే మాట్లాడితే నీకేం, ఆ అమ్మాయి నీలా చప్పనాతి కాదు. బుద్ధిమంతురాలు. చక్కగా చదువుకుంటుంది. అలాంటి వాళ్ళని చూస్తుంటే ఎవరికైనా చక్కగా మాట్లాడబుద్ధేస్తుంది."

"ఆ...ఆ...ఆవిడగారి మంచితనం ఎవరికి తెలీదు..." మూతి విరుచుకుంటూ చేతులు తిప్పేసింది.

"అలా అంటావేం. ఆ అమ్మాయి మంచితనానికి ఏమయ్యింది ఇప్పుడు."

"మీకు తెలియదు లెండి."

"చెప్పరాదూ."

"చెప్పకూడదు"

"ఏం చెబితే."

"అబ్బబ్బ...అన్నీ మీకే కావాలా. మా ఆడవాళ్ళ మధ్య ఎన్నో ఉంటాయి. అవి అన్నీ చెప్పకూడదు" కోపంగా చూస్తూ అనేసింది.

నాకు నవ్వొచ్చింది భానుమతి మాటలకు. తన వయసు పదహారుకు మించవు. తన తల్లో ఎన్ని ఆలోచనలో-ఈ యేడాది


నుండి తను చాలా నేర్చేసుకుంది, చిలిపితనం ఎక్కువయ్యింది భవిష్యత్ మీద ఈ వయసు ఆడపిల్లల్లో ఎన్ని ఆలోచనలుటాయో, అవి ఏరకంగా ఉంటాయో, వారే విధంగా ఆలోచిస్తారో నేను బాగా ఊహించగలను. నాకు ఆడపిల్లలతో ఎక్కువపాటి పరిచయం వుండటమే దానికి కారణం. వాళ్ళ మాటలు, వాళ్ళ చేష్టలను బట్టి వాళ్ళ ఆలోచనలను సరిగానే ఊహించగలను. ఇదిగో ఆకోవకు చెందినదే భానుమతి.

వయసు పదహారులో పడుతుంటె ఒంపు సొంపులు ఆమె ఒంట్లో ఎక్కువగా కనబడున్నాయ్. రంగు చామనచాయ. ఐనప్పటికి గొప్ప వర్చస్సువుంది ఆమె ముఖంలో. అంత కళ వుండబట్టే కాబోలు భానుమతి నా కళ్ళను ఆకర్షిస్తున్నది. చక్కటి ముక్కుతో పెద్ద కళ్ళతో నవ్వితే అందమైన పలువరసతో ముచ్చటైన మూర్తితో నా ప్రాణం తీస్తున్నది ఈ మధ్య. రోహిణీ తనూ నా దగ్గర సాయంకాలాలు లెక్కలుచెప్పించుకునేవారు.

నా దగ్గరున్న చనువుతో నన్ను రెచ్చగొడుతున్నది మాటలతోటి, చిలిపితనంతోటి. అదీ ఈ మధ్య కాలంనుంచే. అంతకు మునుపు తనలో ఉత్త అమాయకత్వమే కనబడేది నాకు. వయసు ఆమెలో చిలిపితనాన్ని రేపుతున్నది అని నాకు తెలియంది కాదు.

"నీవు ఫలానా యాక్టరస్‌లా అందంగా వుంటావు" అనేవాడిని.

"ఛీ, నేనేం అలా వుండను. నాదీ ఒక అందమేనా. అదెంత బాగుంటుందో."



అబ్బ నే చెప్పలేను. ఎంత చక్కగా ఉంటుందో. దానికి ఫలానా ఫలానా శారీలు ఒప్పుతాయి." అంటూ ఏమేమో చెప్పేసి ఆఖరికి నిజంగానేనలా ఉంటానా అని చిలిపిగా చూసేది.

"నిజం చెబితే నమ్మిచావవు. నాకక్కడే కోపం వస్తుంది. నిన్ను పొగడాల్సిన అవసరం నాకేంటి. అలా వుంటావు కాబట్టి చెప్పేను" అని కోపంగా అనే వాడిని. పొగడ్తల్లో ఇదో రకంకదూ. ఐతే నిజమేనన్నమాట. నన్ను చక్కగా గుర్తించేరు సుమా అన్నట్లు ఓ సారి ఇష్టాపూర్వకంగాచూసేసి "మా ఫ్రెండ్స్ కూడా నువ్వు ఫలానాలా వుంటావబ్బా, అనేవారు. ఏమో అనుకున్నాను... హు..."అని మళ్ళీ ఓసారి చిరుకోపంగా చూసేది.

"ఏమిటి మీరు ... ఇందాకట్నుంచీ చూస్తున్నా. నా ముఖంవంక అలా చూస్తారేంటి...నా ముఖాన ఏమీ కోతులాడటంలా..." అనేసి రెండు అర చేతులు ఓ సారి నా కళ్ళముందుంచి వెంటనే వెనక్కి తీసుకుని కళ్ళు మూసి ఓసారి కదిలి మరీ చెప్పు చిరుకోపంగా చూడసాగింది.

నవ్వాను తన మాటలకు.

కోపంగా వెట్టేసి బుంగమూతి పెట్టేస్తుంది. నామీద కోపంతో మెటికలు విరుచుకుంటూ ఉంటుంది. రోహిణిని, సరస్వతినీ ఇద్దర్నీ ఆడిపోసుకుంటుంది. దేశంలో మొగాళ్ళని దుమ్మెత్తిపోస్తుంది. అప్పటికీ నేను లొంగకుంటే కళ్ళవెంట నీళ్ళు పెట్టుకుంటూ కూర్చుంటుంది.

ఇదో-అప్పుడన్నమాట నాలో చలనం కలిగేది. తను కళ్ళ వెంట నీళ్ళు పెట్టుకుంటే నేను చూడలేను. "ఏయ్ ఊరుకో" అంటాను.

అబ్బే ఊరుకుంటుందా. ఊహు. విసురుగా తల తిప్పేసుకుంటుంది.


ఇది గమనించి సరస్వతి రోహిణి "ఇప్పుడే వచ్చేస్తాం" అని క్రిందకు వెళ్ళిపోతారు.

మా ఇద్దరి వ్యవహారం వాళ్ళిద్దరికీ

తెలుసు. ఇలా మేము గొడవ పడటం, ఆ తరువాత తను ఏడ్చెయ్యడం, నేను బతిమలాడటం, ఆఖరికి మా ఇద్దరం ఒక జట్టుగా తయారయ్యి రోహిణిని, సరస్వతిని ఏదో విషయం మీద ఆట పట్టియ్యడం, వాళ్ళు కోపంతో ముఖాలు పెట్టేసుకుని 'హు ఎంతైనా భానును అంటేనే మీకిష్టం. మేమంటే మీకెందుకు పడుతుంది.' అంటూ చటుక్కున కిందకుదిగిపోయేవారు.

అప్పుడు వాళ్ళ మాటల్లోని అర్థం తెలిసి కంగారు పడిపోతుంది భానుమతి. "మిమ్మల్నీ...అస్సలూ..." కచ్చగా పళ్ళు నూరేసి మీద మీదకు వచ్చేస్తూ "చూడండి వాళ్ళేమనుకుంటున్నారో. నేనంటే మీ కిష్టంట. వీళ్ళ బొంద. వీళ్ళ కేం తెలుసు...ఇదంతా నటననీ..." అని ఓ క్షణం ఆగి "మీ బుద్ధి ఎవరికి తెలియదూ. నిన్ననే చూడలేదను కున్నారుకదూ... ఎదురింటి వసంత వంక మీరు చూడటం, తను నవ్వుతూ చూడటం...హు" అని ఓసారి కోపంగా చూసేసి "ఎవరిదగ్గర మాటలు వాళ్ళ దగ్గర. ఛీ..." విసురుగా నా ముఖం మీద జడపడేటట్లు విసిరి రుసరుస లాడుతూ దిగిపోతుంది భానుమతి.

నేను కోలుకుని తల దిమ్ము వదిలించు కుంటున్న సమయంలో తిరిగి నవ్వు కుంటూ ముగ్గురూ పైకి వచ్చేవారు. భానుమతి ఎలా వుడికించేవాడినంటే తను రాగానే సీరియస్‌గా వుండేవాడిని. రోహిణితోటి, సరస్వతితోటి నవ్వుతూ గబగబా మాట్లాడేవాడిని. భానుమతి వంక అస్సలు చూడను. తను మాటలు



కలిపి పలకరించబోతే విననట్లు వాళ్ళద్దరితో హడావుడిగా మాట్లాడుతూ ఉండిపోయేవాడిని.

ఇక అప్పుడు చూడాలి భానుమతి ఉడుకుమోత్తనం, నామీద తనకి కలిగే కోపం. అసలైన భానుమతి అందం అప్పుడే కనబడేది -అప్పుడు మాత్రం దగ్గరగా తీసుకుని కోపంతో చూసే ఆ కళ్ళను, అదిరే పెదిమలనూ, కోపంతో ఎర్రబడ్డ బుగ్గలనూ ముద్దాడాలనిపిస్తుంది.

అమ్మో అంత ధైర్యమే! నాకు లేదు. కానీ కనుల చివర్లనుండి తృప్తిగా చూస్తూ వుండేవాడిని. ఉడుకుమోత్తనంవల్ల బయటపడ్డ అందాన్ని

నేను ప్రేమగా తన తల నిమురుతూ "పిచ్చిదానా! ఎందుకు కోపం. నేనేమన్నాను."

"ఉండండి" అంటూ నా చెయ్యి విసురుగా విదిలించేది.

"మరి నేనెందుకు ఇందాక నీతో సరిగా మాట్లాడలేదో అడగవేం..."

"ఊఁ.... చెప్పండి. ఒకథ" కోపంగా చూసేది.

"కథకాదు. వున్నదే. సాయంకాలం నేను ఆఫీసునుండీ వస్తుంటే నన్నుచూసి కూడా చూడనట్లు వుండిపోయావేం. కాస్త ముఖంలో చిర్నవ్వు తెచ్చుకోవచ్చు పలకరింపుగా- అంత కానివాడికిమల్లే చూడకుంటే నన్ను" కోపంగా అరిచినట్లుగా అడిగేవాడిని.

"ఎందుకంత గొంతు చించుకుంటారు. మెల్లగా చెప్పొచ్చుగా" కోపంగాఅనేది.

"సరే చెప్పు" అంటూ కోపాన్ని అదుపులో పెట్టుకుంటూ సిగరెట్ వెలిగించేవాడిని.

"నా పక్కనే, మా నాన్న ఉండటం చూశారుగదా"

భానుమతి ఏం చెప్పబోతున్నదో నాకు తెలుసు.

"ఎందుకు నేను నవ్వలేదో ఆ మాత్రం తెలుసుకోలేరూ...నేనూ మీవంక చూం నవ్వితేఏమనుకుంటాడు మా నాన్న" కోపం అనేది.

"ఏమనుకుంటాడు"

"అబ్బబ్బ...చంపుతున్నారు కదా నన్ను

'అసలు మీతో మాట్లాడటం నాదే బుద్ధి తక్కువ. అసలు మీరు కిందకు దిగి పోండి. ఎందుకు మీరు ఇక్కడ?" కోపంగా అనేది.
"సరే, ఐతే నేను ఉండటం నీ కిష్టం కాదన్నమాట." తల ఆడిస్తూ నా కేదో అర్థమయిందిలే అన్నట్లు చూసేవాడిని.
"అబ్బ సర్లే ఉండండి"అంటూ తల పట్టుకునేది. అంతా కావాలనే ఇది. కాకుంటే నేను కోపంగా క్రిందికి దిగి పోయాననుకోండివెంటనే గొంతు పట్టు కున్నంత పని చేస్తుంది.
"అంటే, నేను వెళ్ళిపొమ్మంటే వెళ్ళి పోవడమే ఎప్పుడు నా ముఖం చూడ కుండావెళ్ళిపోదామా అని చూస్తుంటా రాయె. ఎదురింటి వసంతో లేక మీఅక్క కూతురు రోహిణో, సరస్వతో ఐతే పూసుకు పూసుకు కబుర్లాడతారు"అనేసి పళ్ళుకొరుకుతూ ఎటోచూస్తూ ఉండి పోయేది
అప్పుడు చూడండి నా పరిస్థితి...ఏడ వాలో, నవ్వాలో అర్థంకాదు.
"అదికాదుభానూ, నీ కెందుకంత కోపం? నేనేమన్నానని? నీకేమో అంతా అను మానం..."
"బుద్ధొచ్చింది ఈసారి చచ్చినా సర స్వతితో మాట్లాడను. ఎదురింటి అమ్మాయి వంక చూడను. రోహిణితో కూడా మాట్లాడను. నీ ఒక్కదానితోనే మాట్లాడతాను. నీవెట్లా చెబితే అట్లా వింటాను. సరేనా. ఆకోపాన్ని ఆపేసి ఓ సారి నవ్వు. లేకుంటే ఇక నీతో చచ్చినా మాట్లాడను. తెలిసిందా" చిరు కోపంగా అనేవాడిని.
"ఊం అంతా బడాయి. నిజంగా నా మాటలన్నీ వినేవారే" అంటూ గోముగా చూసి మెల్లగా నవ్వేది.
ఎవ్వరూలేకుంటే బుగ్గలు పట్టుకునేవాడిని.
"ఇదో. అదే వద్దనేది" నవ్వుతూ కోపాన్ని అభినయించేది.
"ఫో. దొంగ మొహమా." అంటూ పుస్తకంలో తల దూర్చేవాడిని.
"ఏమిటి ఆ ఆలోచన. ఇందాకట్నుండీ చూస్తున్నా. చంపుతున్నారు నన్ను. ఐతే నే కిందకు దిగి వెళ్ళిపోతున్నాను." అంటూ ఏసురుగా లేచి గబగబా వెళ్ళి పోయింది భానుమతి. నే నీ లోకంలోకి వచ్చేసి
"ఏయ్...నిన్నే..."అనిపిలుస్తుండేసరికే వెళ్ళిపోయింది.
మళ్ళీ ఇంతలోనే ముగ్గురూ బిలబిల మంటూ పైకొచ్చేశారు.
హొగరుగా నవ్వుతూ వాళ్ళిద్దరివంకాచూసి "రండే అలావెళ్ళి కూర్చుందాం"అంటూ నాకు దూరంగా వాళ్ళిద్దర్ని తీసుకువెళ్ళి వాళ్ళతో కూర్చుని గాలికి ఎగురుతున్న ముంగురులను సర్దుకుంటూ హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చినదానిలా చెప్పి నా వంకచూస్తూ నవ్వింది. వాళ్ళిద్దరూ నా వంకే చూసి నవ్వుతుండటంతో నాకు తెలిసిపోయింది. అంటే నామీదే ఏదో చెబుతూన్నదన్నమాట. నాలో నేను కోపంగా ఉండిపోయేను.
ఆ తరువాత వాళ్ళు ముగ్గురూ ఎక్కువ సేపు చదువుకోవడంలో మునిగిపోయేరు మధ్యమధ్య భానుమతి చూపులూ నా చూపులూ కలుసుకుంటూనే ఉన్నాయి. ఒలిపిగా తను నవ్వుతూనే ఉంది. మా

ఇద్దర్ని మధ్యమధ్య వాళ్ళిద్దరు గమనిస్తున్నారని కూడా నాకు తెలుసు.

చీకటి పడుతూండటం నలుగురమూ లేచాము.

* * *

దాదాపు నెలరోజుల తరువాత భానుమతి మళ్ళీ మేడమీదకు వచ్చింది. ఇన్నాళ్ళు తను కనబడకపోవడంతో, నేనుపడ్డబాధ, కోపం, నన్ను కలవలేదేమా అన్నఆరాటం అన్నీ ఒక్కసారిగా కలిసి కళ్ళతో పళ్ళు నూరుతూ "హు సిగ్గులేదూ, ఇన్నాళ్ళకా కనబడేది. సిగ్గులేనిదానా. ఇప్పుడు మాత్రం ఎందుకొచ్చావ్...." కోపంగా అడిగాను.

"మీకోసం రాలేదు" హర్ట్ అయ్యేను భానుమతి మాటలకు

నా కోసం... నాతో మాట్లాడటం కోసం వచ్చిందనుకున్న భానుమతి నుండి అంత నిర్లిప్తంగా ఏమీ పట్టనట్లు సమాధానం వచ్చేసరికి కోపంతో ఊగిపోయాను.

"మరి ఎవరి కోసం వచ్చేవ్"

"రోహిణి కోసం"

"కిందనే ఏడ్చిందిగా" కోపంగాఅన్నాను

"పైకి పద వస్తున్నాను అన్నది. అందుకని వచ్చేను" కనుల చివర్ల నుండిచూస్తూ అంది.

"నువు మారిపోయావు" కోపంగా అరిచాను.

అదోలాచూస్తూ "ఎప్పుడూ ఒకేలా వుండము కదా" అనేసింది.

"నీకేం పోయేకాలం పుట్టింది?! అలా మాట్లాడుతున్నావ్. చెప్పు. నేనేమన్నాను. ఎందుకు రావడంలేదు? రోహిణిని కూడా అడిగాను. కారణం చెప్పకుండా దాచేసింది. అంతకుమునుపు భానుమతివికావు నీవు. నీకేదో దయ్యం పట్టింది. చెప్పు ఎందుకలా మారేవు..." కోపంగా అడిగాను కనుల చివర్ల నుండి నిరసనగా

చూసి ఊరుకుంది.

'హు' ఓసారి విరక్తిగా నవ్వేసి, నావంక ఓసారి ఏ భావమూ వ్యక్తంకాని చూపు సారించి మెదలకుండా వుండిపోయింది.

"చెప్పవు కదూ...నేనేమన్నాను? ఎంత ఆప్యాయంగా చూసేను. ఇది న్యాయంగా ఉందా నీకు. నీవు నన్ను చూడకుండా ఉండగలవేమోకాని నేను మాత్రం నిన్ను వదిలి ఉండలేకపోతున్నాను. పిచ్చెక్కేట్లు ఉంది. పోనీ నన్ను ఎవరేమైనా అన్నారా."

"మీకు చెప్పినా అర్థంకాదు..." చటుక్కున అనేసింది.

"అర్థం చేసుకోగలను ఏమైందో చెప్పు" అసహనంగా చోటు చేసుకో సాగింది నాలో.

ఒక్క క్షణం ఆగి "మీగురించి, నా గురించి నలుగురూ ఏమనుకుంటున్నారో తెలుసా..."

"ఎవరా నలుగురు..." ఆశ్చర్యంగా అడిగాను

"వెధవ జోకులు ఆపండి. చుట్టుపక్కల వాళ్ళు, రోహిణీ, సరస్వతిల దగ్గరనుండి ...ఇంట్లోనూ, కాలేజీలో కూడా..." కోపంగా అంది.

"ఏమనుకుంటున్నారోచెప్పమంటుంటే"

"ఇంకా అర్థం కాలేదా. వేషాలేయకండి. నాకు అసహ్యంగా ఉంది. అలా నలుగురూ మనగురించి అనుకుంటుంటే..."

"ఓహో, ఐతే నలుగురి కోసం నన్ను వదులుకుంటావన్నమాట. ఇంత కాలం నుంచీ చూపించిన అభిమానం, ప్రేమా ఏమయినాయి. ఎవరో ఏదో అనుకుంటున్నారని నాకు దూరంగా ఉండాలా. అంత భయం కలిగిన దానివి నాతో ఎందుకు అలా ప్రవర్తించడం. నన్నిలా ఈనాడు ఎందుకు బాధించడం?..." కోపంగా అడిగాను.

భానూ. నిన్ను నేను ప్రేమిస్తున్నాను అని చెప్పడానికి నాలో పిరికితనం. ఆ ముక్క చెప్పడానికి నా గొంతులో ఏదో అడ్డుకుంటున్నది. తను కూడా ఇంత వరకు బయటపడలేదు. తను తీసుకున్న చనువును, చిలిపి మాటలు, ఆ చూపులను బట్టి నేను సరిగానే అర్థంచేసుకున్నాను భానుమతిని. నేనంటే ఇష్టం. కానీ తనకే ధైర్యం లేదు. ఆ విషయం తెలుస్తునే ఉంది.

"భానుమతీ" రోహిణి పిలిచింది క్రింది నుండి.

"నే వెళ్తున్నా"

"మళ్ళీ ఎప్పుడు కనబడతావ్"

"చెప్పలేను"


"ఎంత పొగరు" కోపంగా అరిచాను. నవ్వింది కనుల చివర్ల నుండి చూస్తూ.

"వస్తాలెండి. వీలున్నప్పుడు"

"రోజూ రావలసిందే" అంటూ బుగ్గలు అందుకోబోయేను.

"ఆశ. రమ్మంటున్నారు! తిమ్మన్న బంతికి" వెక్కిరించి క్రిందకు పరుగెత్తింది. తృప్తిగా వెనక్కివాలి సిగరెట్ వెలిగించాను.

ప్రేమలో పడని వాడు ఈ ప్రపంచంలో ఒక్కడూ ఉండడేమో, "నేనుగలనూ" అని ఎవరైనా అంటే మాత్రం నేనూరుకోను. ఎందుకంటే జీవితంలో ప్రతివాడూ ఏదో సమయంలో ప్రేమకు గురయి తీరతాడు. ఇందులో లేశమైనా అబద్ధం వుండదు. అదీ నా నమ్మకం. భానుమతితోటి నా పరిచయం ఆఖరికి ఈ రూపం దాల్చింది. దీని ముగింపు ఏమవుతుందో నాకు తెలియదు. మరోసారి భానుమతి గురించి చెబుతాను.


1983 వ సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వంచే
అవార్డు అందుకున్న ఉత్తమ చిత్రం!
బి.ఎ.వి. శాండిల్య నిర్వహణలో శ్రీమతి సీతాపద్మరాజు సమర్పించు
కళ్యాణి ఆర్ట్ ఫిలింస్
జంధ్యాల
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
ఆనందభైరవి
నిర్మాత: వి.భూపాల్ రెడ్డి
ఎస్.గోపాలరెడ్డి — రమేష్ నాయుడు — వేటూరి
లక్ష్మీ ఫిలింస్

ప్రణయ వీచికలు

మూలం: బార్బరా కార్ట్‌లాండ్.
స్వేచ్ఛానువాదం: వాసిరెడ్డి సీతాదేవి.

ఆ కాయితాన్ని నిర్లక్ష్యంగా విప్పింది. వెంటనే...
ఆమె మనసంతా మల్లెల గుబాళింపుతో నిండిపోయినట్లుగా అయింది.
"నన్ను నమ్ము... నేను నిన్ను ప్రేమిస్తున్నాను."
ఆ మాటల్ని మనసులోనే మననం చేసుకొంటూ నిద్రలోకి జారిపోయింది సీత.

10

మూడు రోజులు సీత విల్‌ఫ్రెడ్ బ్లన్ట్‌ను తప్పించుకొని తిరిగింది. ఈ రోజు అనుకోకుండా లంచ్ టేబిల్ ముందు అతను ఆమె ప్రక్కన కూర్చున్నాడు. ఒక రాజకీయనాయకుడు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా లంచ్ ఏర్పాటుచేశారు. అనుకోకుండా విల్‌ఫ్రెడ్ ఆమె ప్రక్క కుర్చీలో కూర్చున్నాడు.
"ఈ మధ్యాహ్నం ఏం చెయ్యాలను కొంటున్నావ్!" ఆమె చెవిలో గుసగుసలాడినట్లుగా వంగి అడిగాడు బ్లన్ట్.
"రెస్ట్ తీసుకొంటాను".
అతని పెదవుల మీద చిరుదరహాసం మెదిలింది. ఆమెకు అది నచ్చలేదు. అతను మధ్యాహ్నం తన గదికి వచ్చే ప్రయత్నంలో ఉన్నాడేమోననే అనుమానం కలిగింది.
మిస్టర్ హార్వే రెసిడెన్సీలో లేడు.
నిజాం కోటలో ఉన్నాడు. ఏవో చర్చలు జరుగుతున్నాయని ఆమెకు చెప్పారు.
ఆమెకు భయం వేసింది.


జరిగిన కథ

నిజాంను హత్యచేయడానికి ప్రయత్నించిన మనిషి గురించి బన్నెస్ ద్వారా తెలుసుకోవాలనుకుంది సీత — అదొక రహస్య విషయంగా పరిణమించింది. టూంబ్స్‌లో ప్రేతాత్మలు తిరుగుతుంటాయనీ, తన మిత్రుడు వాటిలో ఒకడని భ్రమించింది సీత - ఒకరత్నాలహారం నిజాంనుంచీ బహుమతిగా వచ్చింది సీతకి. పార్టీలో బ్లన్ట్ తీసుకున్న చొరవ భయాన్ని, అసహ్యాన్ని కలిగించాయి సీతకి- ఈలో ఓ చీటి తనకి చేరింది.

ఆమె భావాన్ని చదివినట్లుగా "నువ్వు భయపడనక్కరలేదు. నేను నీతో మాట్లాడాలి. అంతే!" అన్నాడు చిరునవ్వుతో బ్లంట్.
"నా కెందుకు భయం? నిన్ను చూస్తే నాకు చిరాకు వేస్తున్నది, కోపంవస్తున్నది. నువ్వు నాగదిలోకి వచ్చి అల్లరి పెడ్తే అరుస్తాను, గోలచేస్తాను, ఆ తర్వాత మరి నీ యిష్టం!"
అతను మళ్ళీ నవ్వాడు. అదే చిరునవ్వు. సీతకు చిరాకు కలిగించే నవ్వు. కోపం తెప్పించే నవ్వు...లంచ్ అయిపోయింది.
సీత తన గది తలుపు తెరిచింది. ఆమె గదికీ, హార్వే గదికీ మధ్యలో డ్రాయింగ్ రూం ఉన్నది.
ఆమెకు ఒక ఆలోచన వచ్చింది. పుస్తకం తీసుకొని తన బాబాయి గదిలోకి వెళ్ళింది - తలుపులు వేసుకొన్నది, విల్‌ఫ్రెడ్ బ్లంట్‌ను మరోసారి తప్పించుకోగలిగి నందుకు సంతోషంగా ఉంది. అతను తనను కలుసుకోలేక ఎంత నిరాశ చెందు తాడో ఊహించుకొని తనలో తనే నవ్వుకొన్నది.
తన మిత్రుడ్ని గురించిన ఆలోచనలు ఆమెను వదలడం లేదు.
నోటు పంపించాక మళ్ళీ అతని జాడ లేదు. అతను రహస్యంగా చెయ్యాలనుకున్న కార్యం పూర్తి అయిందని ఆమె నమ్మకం.
మరి ఇంకా ఎందుకు అతను అజ్ఞాతంగానే ఉండిపోయాడు?
తనను కలుసుకోవడానికి ఎందుకు ప్రయత్నించడం లేదు.
కిందటిరోజు బర్నెన్‌ను తను అడిగిన ప్రశ్నలూ-అతని సమాధానాలూ గుర్తుచేసుకో సాగింది.
"ఆ రష్యన్ ఖైదీ ఏమయ్యాడు?"
బర్నెన్ సీత ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు.
"క్షమించండి! కేవలం తెలుసుకోవాలనే కుతూహలంతో అడుగుతున్నాను. చెప్ప కూడని రహస్యం అయితే అడగను."
ఓ క్షణం బర్నెన్ మౌనంగా ఉండిపోయాడు.
సీత అతని ముఖంలోకి కుతూహలంతో చూడ సాగింది.
"అతను చచ్చిపోయాడు." బర్నెస్ చిన్నగా గంభీరంగా అన్నాడు.
"చచ్చిపోయాడా?" ఆశ్చర్యంగా అడిగింది సీత.
"కాదు చంపబడ్డాడు"
సీత తృళ్ళిపడింది.
"ఖైదునుంచి తప్పించుకొని పారిపోతుంటే వెనకనుంచి కాల్చేశారు" అన్నాడు బర్నెస్. ఆమె ఆలోచనలో పడింది. బర్నెస్ వెళ్ళిపోయాడు అదే నయమేమో? లేకపోతే అతన్ని రహస్యాలు లాగడానికి చిత్రహింసలకు గురిచేసి ఉండేవాళ్ళు. ఆ విషయంలో నిజాం ప్రభుత్వంకంటే ఇంగ్లీషువాళ్ళే మెరుగని తను విన్నది.


వాళ్ళు ఇలాంటి విషయాల్లో చాలా క్రూరంగా ప్రవర్తిస్తారని తను ఇక్కడకు వచ్చాకే విన్నది. ఆలోచిస్తూ సీత మిస్టర్ హార్వే దగ్గరకు వెళ్ళింది.
అతను ఆమె ముఖంలోకి "ఏమిటి?" అన్నట్టుగా చూశాడు.
"నిజాంను చంప ప్రయత్నించిన అతను చనిపోయాడటగా?"
"ఆ సంగతి నీకెవరు చెప్పారు?" మిస్టర్ హార్వే తీవ్రంగా అడిగాడు
"ఎవరో అనుకొంటుంటేను......" నసిగింది సీత.
"ఈ విషయాలన్నీ నీకెందుకు? అనవసరమైన విషయాల జోలికి వెళ్ళకు." కోపంగా అన్నాడు హార్వే.
"అందుకు కాదు...అతనికి న్యాయసమ్మతమైన అవకాశం కలిగించారా అని..."
మిస్టర్ హార్వే సీత ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు ఓ క్షణం.
"నువ్వు అనుకోకుండా అరిచావు నిజాం ప్రాణాన్ని కాపాడిన ఘనత నీకు దక్కింది. దానికి తగ్గట్టు—కాదు ఎక్కువగానే ప్రతిఫలాన్ని పొందావు. ఇక ఆ విషయాలు మర్చిపో! ఇవన్నీ ఎవరిదగ్గరా మాట్లాడకు." మందలిస్తున్నట్టుగా అన్నాడు హార్వే.
సీత చేతిలో పుస్తకం జారిపోయింది. ఆమె ఆలోచనలు కూడా తెగిపోయాయి. పడక దిగింది.కిటికీ దగ్గరకు వెళ్ళి తలుపులు తెరిచింది.
"నేస్తం! ఎప్పుడు వస్తావ్? నీ కోసం నిముషమొక యుగంగా ఎదురుచూస్తున్నాను. త్వరగా వస్తావుగదూ?" పైకే అనేసింది సీత.
తను అతని మెసేజ్ అందుతుందని ఆశపడింది. కళ్ళుమూసుకుని ఏకాగ్రతతో అతని మెసేజ్‌ని అందుకోవడానికి ప్రయత్నించింది. కాని ఆమెకు అతని మెసేజ్ అందలేదు. నిరాశగా వెనక్కు వచ్చి మంచం మీద కూర్చుంది.
పక్క డ్రాయింగ్ రూంలో ఎవరివో అడుగుల చప్పుడు విన్పించింది.
ఆమె నిటారుగా కూర్చుంది ఊపిరి బిగబట్టి కూర్చుంది.
ఎవరో తలుపు తెరవడానికి ప్రయత్నిస్తున్నారు.
తలుపులోపల నుంచి గడియ పెట్టి ఉండటంవల్ల అతని ప్రయత్నం ఫలించలేదు.
తలుపు అవతల ఉన్నది ఎవరో సీత ఊహించింది
క్రమంగా అడుగుల చప్పుడు దూరం అవుతున్నాయి,
అతని ప్రయత్నం మరోసారి విఫలం అయినందుకు సీతకు సంతోషం కలిగింది. సీత నిశ్చింతగా కళ్ళుమూసుకొని పడకమీద వాలిపోయింది తన ప్రియుణ్ని తల్చుకొంటూ పడుకొన్నది.

ఆ సంఘటన జరిగి వారంరోజులైంది. ఆ తర్వాత సీత ఎంత ప్రయత్నించినా రాత్రింబవళ్లు అతన్ని గురించి ఆలోచించినా అతని జాడ తెలియలేదు.
తనను మర్చిపోయాడా? తన మెసేజ్‌ను అందుకునే ప్రయత్నం మానేశాడా? సీత మనసు చేదుచేదుగా ఉంది.



జగపతి ఆర్ట్ పిక్చర్స్
ఎస్.పి.
భయంకర్
నిర్మాత - దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్
మాటలు - పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: నవకాంత్

"నన్ను నమ్ము!" ఆమెకు అతని కంఠం విన్న అనుభూతి కలిగింది. అతను ఉన్నాడు. అతను తనకు సందేశం పంపించేడు. సీత సంతోషం పట్టలేక చప్పట్లు కొట్టింది. అంతలోకే చుట్టూ చూసింది - దరిదాపుల్లో ఎవరూలేరు.
అంతలో మిస్టర్ హార్వే రీడింగ్ రూంలోకి వచ్చాడు.
"సీతా! నేను వచ్చిన పని అయిపోయింది. రెండు రోజుల్లో మనం ప్రయాణం కావచ్చు." సీత బాబాయి ముఖంలోకి అయోమయంగా చూసింది.
"ఏమిటలా చూస్తావ్"
"రెండు రోజుల్లో వెళుతున్నామా? ఎక్కడికి?"
ఈ సారి మిస్టర్ హార్వే సీత ముఖంలోకి పిచ్చిదాన్నిచూసినట్టు చూశాడు.
"ఎక్కడికేమిటి? ఇంగ్లాండు!"
"రెండు రోజుల్లోనా?"
"అవును! లార్డ్ రిప్పన్ ఇల్‌బర్ట్‌బిల్‌ను పూర్తిగా సపోర్టు చేస్తున్నాడు. నేను ఇక్కడ ఉండడం అనవసరంగా భావిస్తున్నాను. నా సలహాను లక్ష్యపెట్టనివారి కోసం నా టైం వేస్టు ఎందుకు చేసుకోవాలి?"
"అదికాదు బాబాయ్-మీరు వైస్‌రాయ్ వచ్చేంతవరకూ ఉండొచ్చుగా. కొంచెం ఓపిక పడ్తే..." అంటూ సీత ఆగిపోయింది.
"అతను నా సలహాను లక్ష్యపెట్టనప్పుడు అతను వచ్చేంత వరకూ నేనెందు కుండాలి?"
"వైస్‌రాయ్ కలకత్తాలో మిమ్మల్ని ఎంతో గౌరవించాడు. మరో ప్రయత్నం చెయ్యండి" అన్నది సీత. తను ఏంచేస్తున్నది? తన బాబాయికి సలహాలు ఇస్తున్నది. సీతకు తన ధైర్యంమీద తనకే ఆశ్చర్యం కలిగింది. ఆ ధైర్యం తనకు ఎలా వచ్చింది? అతన్ని చూడకుండా వెళ్ళకూడదనే కోరికవల్లనే తను అంత ధైర్యంగా మాట్లాడగలిగింది. బిల్లు! బిల్లు! బిల్లు పాసైతే తనకేం? కాకపోతే తనకేం?
"ఇవ్వాళ రెసిడెంటుతో మాట్లాడతాను." హార్వే మాటలకు సీత ఆలోచనలనుంచి బయటపడింది.
"రెండు రోజుల్లో వెళ్ళిపోతానని చెప్పేస్తాను." మళ్ళీ అతనే అన్నాడు.
మిస్టర్ హార్వే తన గదిలోకి వెళ్ళిపోయాడు.
సీత కుర్చీలో నీరసంగా వెనక్కు వాలి కళ్ళు మూసుకొన్నది. ఒక్కసారి ఇండియా వదిలేశాక మళ్ళీ జన్మలో తను తన ప్రియుడ్ని చూడలేదు. కలుసుకోలేదు. శాశ్వతంగా అతనికి దూరం అయిపోవాల్సిందే. ఆమె కళ్ళనుంచి నీరు కారి చెంపల్ని తడుపుతూ గుండెలమీద ఉన్న గౌనును తడుపుతున్నది.
లెఫ్టినెంట్ రావడాన్నికూడా ఆమె గమనించే స్థితిలో లేదు.
సీత తృళ్ళిపడింది. "ఆరోగ్యం బాగాలేదా మిస్ ఆరాన్?"
గబగబా అరచేతులతో కళ్ళూ, చెక్కిళ్ళూ తుడుచుకోసాగింది.



దర్శకత్వం: ఎ.కోదండరామిరెడ్డి నిర్మాత: వి.కనకరాజు లక్ష్మీ ఫిలింస్

"ఏమైంది?"
"ఏమీకాలేదు. చాలా తలనొప్పిగా ఉంది" లేచి నిల్చుని సమాధానం ఇచ్చింది.
"మీ బాబాయికి ఇవ్వాల్టి ప్రోగ్రాం తెచ్చాను. ఆ కాపీ ఒకటి నీకోసం తెచ్చాను."
"అద్భుతం ఏమీ జరగబోవటం లేదుగా. రాత్రికి డిన్నర్‌పార్టీ ఉంది. అంతేనా?" అన్నది సీత నిర్లిప్తంగా.
ఆమె మెల్లగా లేచి అడుగులో అడుగు వేసుకుంటూ కిటికీ దగ్గిరకెళ్ళి నిలబడింది. మూసీ రివర్ కన్పిస్తున్నది. తను అందుతో పడిపోతే?
అతను సముద్రంలో పడకుండా రక్షించాడు. మళ్ళీ అలాంటి పని చెయ్యనని మాట తీసుకొన్నాడు.
"నేను మాత్రం నీకిచ్చిన మాటమీద నిలబడాలా? మరినువ్వు? నువ్వు నన్ను మర్చిపోయావుగదూ? నన్ను ప్రేమిస్తున్నానన్నావ్! నిజమే అయితే ఎందుకు కన్పించవ్? రెండు రోజుల్లో వెళ్ళిపోతున్నాను." ఎదురుగా మనిషి నిల్చున్నట్టే మాట్లాడుతోంది.
"నేను వెళ్ళిపోతున్నాను. ఇక మనం కలవడం జరగదు. ఈ జన్మకు ఇంతే! వచ్చే జన్మలోనయినా కలుద్దాం!" అనుకుంటూ వెనక్కు వచ్చి కుర్చీలో కూర్చుంది.
"నన్ను నువ్వు అర్థం చేసుకోలేదనుకుంటాను. నువ్వు బీదవాడివై ఉండొచ్చును. మన రంగు ఒకటి కాదు. జాతి ఒకటి కాదు. మతం ఒకటి కాదు. అయినా మనసు ఒకటే. ప్రేమ ఒకటే! రా! ప్రియా! రావూ?" కొంచెం ఆగింది. కళ్లు తుడుచుకొన్నది.

11

ఆ రోజు సూర్యుడు తాబేలు నడక నడుస్తున్నట్టుగా అన్పించింది సీతకు.
రాత్రికి డిన్నర్ ఉన్నట్టు గుర్తొచ్చి చివ్వున లేచింది. స్నానం చేసింది. కొంత సేద తీరినట్టుగా అన్పించింది. ఇదే తను పాల్గొనబోయే ఆఖరు డిన్నర్ కావచ్చును. సీత అలంకరించుకొని హాల్లోకి వచ్చింది. తలెత్తుకొని గర్వంగా నడుస్తూ హాల్లో ప్రవేశించింది.
ఒక్కొక్కరే డిన్నర్‌కు వస్తున్నారు. ఆడ, మగ కంఠాలు విన్పిస్తున్నాయి. కళ్ళు పెద్దవి చేసుకొని పరిసరాలనూ, వ్యక్తులనూ, వారి హావభావాలనూ గమనిస్తూ నిటారుగా కూర్చుని ఉన్నది సీత. అకస్మాత్తుగా కలకలం ఆగిపోయింది. జోరున కురుస్తున్న వర్షం ఒక్కసారిగా నిలిచిపోయినట్టుగా అన్పించింది -హాలులో ప్రవేశించే ముఖద్వారపు తలుపు తెరుచుకొన్నది.
రెసిడెంట్ లోపలకు వచ్చాడు. అతని పక్కనే మరో వ్యక్తి లోపలకు వచ్చాడు. అతను షార్ట్‌రెడ్ జాకెట్ ధరించాడు. బ్లూవేస్ట్ కోట్ మొదలైన రాయల్ డ్రెస్‌లో ఉన్నాడు. అతని ఎర్రటి జాకెట్ మీద మెడల్సు మిల మిల లాడిపోతున్నాయి. భుజాల మీద కూడా ఏవేవో నక్షత్రాల్లా జిగ జిగ మెరుస్తూ, చూపరుల కళ్ళు జిగేల్‌మనిపిస్తున్నాయి.

అతను సన్నగా, పొడవుగా నాజూగ్గా ఉన్నాడు పొట్టిగా, లావుగా ఉండే రెసిడెంట్ కార్డరీ అతని పక్కన తీసికట్టుగా కన్పిస్తున్నాడు.

అతనికేసి యాదాలాపంగా చూసిన సీత ఊపిరి పీల్చుకోవడం మర్చిపోయింది కొన్ని క్షణాలకాలం. బుర్రమీద ఎవరో సుత్తితో కొట్టినట్టు దిమ్మెరపోయింది. ఆలోచించడంలేదు. శరీరం అంతా బిగిసిపోయినట్టుగా అయింది.

రెసిడెంట్ అతన్ని ఒక్కొక్కరికే పరిచయం చేస్తున్నాడు. ప్రతివాళ్ళు అతి వినయంగా కరచాలనం చేస్తున్నారు.

సీత అతన్ని చూసింది. కళ్లు ఆర్పకుండా చూసింది. తను చూస్తున్నది నిజమా? కల కాదా?

ఆమె గుండెల మీద కొద్దిరోజులుగా మోస్తున్న ఒక పెద్ద బండను, ఎవరో ఇట్టే తొలగించినట్టుగా అన్పించింది.

గాయపడిన మనసును అకస్మాత్తుగా ఓ మంత్రగాడు క్షణంలో మాన్పినట్టుగా అన్పించింది.

సీత మనసుకు రెక్కలు వచ్చినట్టుగా ఉంది. తేలిగ్గా ఆకాశంలో ఎగురుతున్నట్టుగా అన్పిస్తున్నది.

అంతలోనే ఆమె మనసులో సందేహం తల ఎత్తింది. ఆమె తల ఎత్తింది.

ఒక్కొక్కర్నే కలుసుకొంటూ తన దగ్గరగా వస్తున్న వ్యక్తిని చూసింది.
సీత గుండె గుడి గంటలా మ్రోగసాగింది. అతను దగ్గరగా వస్తున్నాడు.
ఒక్కొక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తున్నాడు.దగ్గరగా వస్తున్న అతను అతనిలాగ కన్పించలేదు సీతకు. ఇతను అతను కాదు.
తను పొరపాటు పడింది.
అతని దుస్తుల్లో మార్పు మాత్రమే కాదు అతని జుట్టు రంగు కూడా వేరుగా ఉన్నది. శరీరపు రంగు కూడా మారింది. అతను ఇండియన్ - మరి ఇతను? ఇతను ఇంగ్లీషువాడు. మనిషిని పోలిన మనిషి!
సీతకు రెసిడెంట్ కంఠం వినిపిస్తున్నది.
కలలో విన్పిస్తున్నట్టుగా ఉన్నది.
"మిలార్డ్! ఇతను సర్ హార్వే ఆరాన్! రిటైర్డ్ జడ్జి. వీరు ఇండియాలో చాలాకాలం క్రితం పని చేశారు. నిజాంకు కొన్ని విషయాల్లో-అంటే ఈ ప్రావిన్స్‌కు సంబంధించిన న్యాయసూత్రాలను రూపొందించడంలో సహాయం చెయ్యడానికి ఇంగ్లాండు నుంచి వీరిని పంపించటం జరిగింది.''
"మిమ్మల్ని కలుసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది."
ఆఁ? అదే! ఆ కంఠమే! సందేహం లేదు. అదే కంఠం!
సీత ఊపిరి బిగబట్టి అతనికేసి చూసింది. రెసిడెంట్ ముందుకు కదిలాడు.
"మిలార్డ్! ఇప్పుడు మీరు ఒక హీరోయిన్‌ను చూడబోతున్నారు. ఈమె పేరు మిస్ ఆరాన్! నిజాంను రక్షించింది ఈమే. ప్రస్తుతం ఈ రెసిడెన్సీలో అతి ప్రాముఖ్యత గల అతిథి ఈమె గారే!"
అతను చెయ్యి ముందుకు చాచాడు.
సీతకు చెయ్యి చాచాలన్న ఆలోచన కూడా రాలేదు. బిగిసిపోయి కూర్చుంది. అతని కళ్ళలోకి చూడాలన్నా భయంగానే ఉంది.
అయినా మరుక్షణంలో తన చెయ్యి అతని చేతిలో ఉన్నట్టుగా తెలుసుకొన్నది సీత. అతను ఆమె చేతిని గట్టిగా నొక్కి వదిలాడు. అతని స్పర్శ ఆమెతో "నిన్ను నేను ప్రేమిస్తున్నాను" అని చెప్పినట్టుగా అన్పించింది.
"నువ్వు నిజాంను కాదు నన్ను రక్షించావు నేను నీ వాడిని" అని కూడా అతని చేతి స్పర్శ స్పష్టంగా చెప్పినట్టుగా అన్పించ సాగింది.
అతను ముందుకు కదిలి వెళ్ళిపోయాడు. సీత ఈ లోకంలో లేదు.
అతనికేసి చూడాలని లేదు. ఇది నిజం కాకపోవచ్చు. భ్రమే కావచ్చు.
కాని ఇది నిజమనే భ్రమ నుంచి బయటపడాలని కూడా ఆమెకు లేదు.

12

సీత డిన్నర్ టేబిల్ ముందు కూర్చున్నది.
ఆమె ఇరు పక్కల ఉన్నవాళ్లు జోక్స్ కట్ చేస్తున్నారు. ఆమె అందాన్ని పొగుడు

తున్నారు. ఆమె సాహసాన్ని పొగుడుతున్నారు. ఆమెకు వాళ్ళుమాట్లాడే మాటలు వినిపిస్తున్నాయి. కాని వాటి అర్థం బోధపడడంలేదు.

రెసిడెంట్ పక్కన కూర్చుని ఉన్న బొంబాయి గవర్నర్ లార్డ్ గెలె కేసి చూసింది. అతను కూడా సీతనే చూస్తున్నాడు.

ఇద్దరి చూపులూ కలుసుకొన్నాయి. ఆమె గుండె దడదడలాడింది.

అతనే ఇతను ఎలా అవుతాడు? తాను భ్రమ పడుతోంది. అతని కోసం ఎదురుచూసి చూసి అలసిపోయిన తన కళ్లే తనను మోసం చేస్తున్నాయి.

తన చెవులే తనను భ్రమలోకి తోస్తున్నాయి.

లార్డ్ గెలె రెసిడెంట్‌తో చిన్నగా అన్నాడు ''నేను మిస్ ఆరాన్‌తో వంటరిగా మాట్లాడాలి. వైస్రాయ్ ఆమెకు నా ద్వారా అభినందనలు పంపించారు. ఇంత మందిలో నాతో మాట్లాడటానికి ఆమెకు జంకుగా అనిపించవచ్చు. అందుకే...''

రెసిడెంట్ ఓ క్షణం లార్డ్ గెలె ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు.

"దానికేముంది మిలార్డ్! నా సిటింగ్ రూంలో ఆమెను కలుసుకొన్ని] మాట్లాడ వచ్చును" అన్నాడు రెసిడెంట్.
లార్డ్ గెలె సీత దగ్గరకు వచ్చి చెయ్యిచాపాడు.
క్షణంలో సగంసేపు ఆమెకు గుండె ఆగినట్టుగా అయింది. ఆమె చేతిని తనే అందు కొన్నాడు. ముందుకు నడిచాడు. ఆమె అతని వెనకే నడిచింది కలలో నడుస్తు న్నట్లుగా.
హాల్లో ఉన్న వాళ్ళంతా ఆశ్చర్యంగా ఒకరి ముఖాల్లోకి ఒకరు చూసుకున్నారు.
ఎ.డి.సి. దారి చూపుతూ ముందు నడిచాడు. అతని వెనకే గెలె సీత చెయ్యి పట్టుకొని నడుస్తున్నాడు. రెసిడెంట్ ప్రైవేట్ రూంతలుపు తెరిచాడు ఎ.డి.సి.
"లార్డ్ డ్రింక్ తీసుకొంటారా?" అతను గెలెను ఉద్దేశించి అడిగాడు.
"థ్యాంక్యూ!" అన్నాడు గెలె. తలుపు మూసుకొన్నది.
లార్డ్ గెలె సీత ముఖంలోకి చూస్తున్నాడు. ఆమె రూపాన్ని అతని కళ్ళు ఫొటో తీస్తున్నాయా అన్నట్టు చూస్తున్నాడు.
సీత పెదవులు మూత పడలేదు. ఆశ్చర్యం పెదవుల్లో, ఆనందపు వెల్లువ కళ్ళలో పొంగి పొర్లాయి. ఆమె మనసులోని వెలుగు ఆమె ముఖంలో ప్రతిఫలిస్తున్నది. సమస్త సృష్టి ఆగిపోయినట్టుగా ఉంది. ఆమెకు తనకు వచ్చిన భాష మర్చిపోయి నట్టుగా ఉంది. ఒక్క వాక్యం కూడా స్ఫురించడంలేదు.
కొన్ని భావాలు మౌనంగా ప్రకటించినప్పుడే బాగా అర్థం అవుతాయి. భాషలో వ్యక్తం చేసినప్పుడు పేలవంగా ఉంటాయి.
"మీరు...మీరు...."
అతను నవ్వుతూ "అవును" అన్నట్టు తల ఊపాడు.
"మరి...నాకు...ఎందుకు చెప్పలేదు" ఆమె కంఠం గరగర లాడింది. ఆమెకు ఏడుపు వస్తున్నట్టుగా ఉన్నది. మనసు ఆనందాన్నిగానీ, దుఃఖాన్నిగానీ ఒక హద్దు వరకే రిసీవ్ చేసుకోగలదు.
అతను ఆమెను రెండు చేతులతో దగ్గరకు లాక్కొన్ని గుండెలకు హత్తుకొన్నాడు. ఆమె అతని గుండెలకు అతుక్కుపోయింది.
"నా ప్రియమైన సిండరిల్లా! నన్ను ఇంకా ప్రేమిస్తూ ఉన్నావా?" అన్నాడు.
"నేను...నిన్ను...ఇక...చూడలేననుకొన్నాను!" ఆగి ఆగి అన్నది సీత.
"మై డార్లింగ్! నిన్ను నేను ఎంతగా ప్రేమిస్తున్నానో నువ్వూహించలేవు. ఇంత కాలం నా గురించి చెప్పకుండా నిన్ను బాధ పెట్టాను. టెన్షన్‌లో పెట్టాను. దానికి ప్రాయశ్చిత్తం చేసుకొంటాను." అంటూ మరీ గట్టిగా ఆమెను గుండెలకు హత్తు కొన్నాడు.

"నువ్వు గ్రేట్ గేమ్‌కు సంబంధించిన వాడివనీ అందుకే నువ్వు మారువేషంలో ఉన్నావనీ అర్థం చేసుకొన్నాను."
"అంతేనా?"
"నువ్వు ఇండియన్‌వనీ, చాలా బీదవాడివనీ అనుకొన్నాను. అందుకే నిజాంను రక్షించాక ఇన్నిరోజులు నువ్వు కన్పించలేదనుకొన్నాను. మరో రెండు రోజులు కన్పించక పోతే..." ఆమె కంఠం గరగర లాడింది. కళ్ళు చెమ్మగిల్లాయి.
"ఊఁ! కన్పించక పోతే?"
"మా బాబాయి నన్ను మళ్ళీ ఆ నరకంలోకి తీసుకెళ్ళి పోయేవాడు. మళ్ళీ నువ్వు కన్పిస్తావనే నమ్మకం నాకు కలగలేదు."
"నిజాంను నేను కాదు మనం రక్షించాం! నేను ఎవర్నో తెలియకుండా నన్ను పెళ్ళి చేసుకోవడానికి అంగీకరించావు. అందువల్ల నాకెంత ఆనందం కలిగిందో నీకు తెలియదు."
"నువ్వు నువ్వుగానే నాకు కావాలి. నీ హోదా కాదు. అసలు నువ్వు ఈ హోదాలో కాక మామూలు వ్యక్తిగా పరిచయం అయితే బహుశా ఇంతకంటే ఎక్కువ ఆనందం కలిగేది నాకు."
"అలా అన్పిస్తోందా! అయితే చెప్పు! ఇప్పుడే నీ కోసం ఈ పదవి వదిలేస్తాను,"
"అదికాదు...నీకు నేను తగనని...." నసిగింది సీత.
"మన పెళ్ళిగురించి ఆలోచిస్తున్నాను. అది ఎంత త్వరగా జరిగితే అంతమంచిది,"
సీత తలెత్తింది. "మా బాబాయి వైస్‌రాయ్ మీద కోపంగా ఉన్నాడు. ఎల్లుండే ప్రయాణం అంటున్నాడు" అతని ముఖంలోకి బేలగా చూస్తూ అన్నది,
అతను పిచ్చి పిల్లను చూసినట్టు చూస్తూ జాలిగా నవ్వాడు.
"ఇంకా నీకు మీ బాబాయి అంటే భయం పోలేదా? నేను మీ బాబాయికి నచ్చ చెబుతాను. అయినా నువ్వు మీ బాబాయితో ఉండిపోవడం లేదు. నాతో వచ్చేస్తావు" అన్నాడు. సీత కళ్ళల్లో ఆనందం ఆశ్చర్యం పెనవేసుకొన్నాయి.
"ఇది ఎలా సంభవం? బాబాయి...." సీత కంఠంలో ఆనందం భయం మిళిత మైనాయి.

"నిజంగా నీ అందం నన్ను పిచ్చివాడిని చేసేసింది. ఎక్కడున్నా ఎంత పనిలో ఉన్నా నిన్ను మాత్రం తల్చుకుంటూనే గడిపాను."
"నేను ఎన్నిసార్లు పిల్చాను-నా పిలుపు నీకు అందుతుందని చెప్పావు. కాని నువ్వు రాలేదు. నా పిలుపు అందలేదా? నీలో ఆ శక్తి ఉన్నదన్నావుగా?"
"విన్నాను. నీ ఆలోచనల మెసేజ్ నా బ్రెయిన్ రిసీవ్ చేసుకొంటూనే ఉన్నది. నాకు సమయం లేక రాలేక పోయాను."
"కనీసం మెసేజ్ పంపించ వచ్చుగా?"
"నీకు నేను పంపే మెసేజ్‌ను రిసీవ్ చేసుకొనే శక్తి లేదు. నేను బాగా కాంసన్‌ట్రే

షన్‌తో మెసేజ్ పంపిస్తే లీలగానైనా నీ బుర్రలోకి ప్రవేశించగలను. కాని నాకు అంత సమయం లేకపోయింది."
"నాకూ అలాంటి ట్రైనింగ్ ఇస్తారా?"
"ఎందుకూ?"
"మీకు..."
"మెసేజ్ పంపడానికా? ఇక అవసరం ఉండదులే! ఇకనుంచి నువ్వు నాతోనే ఉంటావు." అంటూ సీత కళ్ళల్లోకి ఆదోలా చూశాడు. సీత సిగ్గుతో గులాబి మొగ్గలా అయింది.
"మీరు మారువేషంలో ఎందుకున్నారు?" తల ఎత్తకుండా చిన్నగా అడిగింది.
"అదో పెద్దకథ. అదంతా వినిపించాలంటే చాలా సేపు పడుతుంది. మరోసారి చెబుతాను."
"నాకు ఇప్పుడే వినాలని వుంది."
"టూకీగా చెబుతాను. నేను ఇండియాలోనే పెరిగాను. మా నాన్న చనిపోయారు. ఇండియానుంచి వెళ్ళిపోయాను. బ్రిటిష్ రాణీగారు నన్ను మళ్ళీ వెనక్కి పంపించారు. బొంబాయికి గవర్నర్‌గా పంపించారు."
"గవర్నరు పదవికి అంగీకరించాను. ఇండియాలో మా నాన్నకు సంబంధించిన కొన్ని వ్యవహారాలు పూర్తి చెయ్యాల్సి ఉంది."
"అందుకు మారువేషంతో ఎందుకుండాలి?"
"అందుకుకాదు. నన్ను నేను గవర్నరుగా ప్రకటించుకొనే ముందు ఒక మహత్తరమైన కార్య సాధనను నాకు అప్పగించారు."
"ఏమిటి?"
"ఇండియాలో-ఇండియన్స్‌కూ, మనవాళ్ళకూ మధ్య విబేధాల్ని సృష్టించి కల్లోలం సృష్టించాలని ఒక గ్రూపు ప్రయత్నిస్తున్నది. ఆ గ్రూపుకు చెందిన నాయకుడ్ని పసిగట్టి పట్టుకోవాలి అతను మనం ప్రయాణించిన షిప్‌లో వస్తున్నాడని తెలిసింది."
"ఓ అదా సంగతి? మరి అతను చిక్కాడా."
"చిక్కాడు. నా ఒక్కడి ప్రయత్నంలో కాదు."
"మరి?"
"మనిద్దరి ప్రయత్నంతో."
సీత ఆశ్చర్యంగా చూసింది. తల అడ్డంగా తిప్పింది.
"నిన్నొను చంప ప్రయత్నించిన వ్యక్తే."
"అవునా? అతను రష్యనా?"
"సగం రష్యన్!"
"అంటే?"
"తండ్రి మాత్రమే రష్యన్! ఆ కారణంగానే నిన్ను చూడటం జరిగింది."

ఆమె పెదవుల్ని మృదువుగా చుంబించాడు.ఆమె అతని బాహుబంధంనుంచి దూరంగా జరిగింది.

"ఓ డియర్! మనం వెళదాం! ఇంకెక్కువసేపు ఇక్కడే ఉంటే వాళ్ళంతా ఏమైనా అనుకుంటారు పద."

"మనం వెంటనే పెళ్ళి చేసుకొనే అవకాశం ఉందా?" సీత నేలచూపులు చూస్తూ అడిగింది.

"ఎందుకు లేదూ? ఇప్పుడే రెసిడెంట్‌కు చెప్పి పెళ్ళికి కావాల్సిన అరేంజ్‌మెంటు చెయ్యమంటాను!"

"మరి బాబాయిని......"

"ఆయనతోకూడా మాట్లాడతాను."

"నేనూ అదే అంటున్నాను. పద పోదాం హోటల్లోకి" అని ముందుకు నడిచాడుగెలె. అతని వెనకే నడుస్తున్న సీత ముఖం వెలిగిపోతున్నది. అప్పటికే దాదాపు బయటనుంచి వచ్చిన అతిథులందరూ వెళ్ళిపోయారు. సీతకు మిస్టర్‌హార్వే కేసి చూడాలంటే బెంకుగా ఉన్నది. అయినా అతను తనను కొరకొర చూస్తున్నట్టుగా అనిపిస్తున్నది. లార్డ్ గెలె కార్డెరీదగ్గిరకు వెళ్ళాడు.

"సర్! మీకు ఒక విషయం అందరికంటె ముందుగా చెప్పాలనుకుంటున్నాను." రెసిడెంట్ అతని ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు.

"నేనూ మిస్ ఆరాన్ పెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాం. వెంటనే జరగాలి. హైదరాబాద్‌లోనే జరగాలి. అవసరమైన సన్నాహాలు చెయ్యండి. నాతోపాటు ఆమెనుకూడా బొంబాయి తీసుకెళ్ళాలి. అందుకే ఈ తొందర."

రెసిరెంట్‌తోపాటు అక్కడ ఉన్నవాళ్ళందరూ ఆశ్చర్యంగా ఇద్దర్నీ మార్చి మార్చి చూశారు.

"కంగ్రాచ్యులేషన్స్ మిలార్డ్! మీరు అకస్మాత్తుగా మమ్మల్ని ఆశ్చర్యాంబుధిలో ముంచేశారు. ఈ వార్త నిజంగా నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. మీ వివాహం రెసిడెన్సీలో జరగడం మాకు గర్వకారణంగా మిగులుతుంది." అన్నాడు రెసిడెంట్.

"థాంక్యూ!" లార్డు గెలె కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు.

మిస్టర్ హార్వే ముందు ఆశ్చర్యంలో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఆ తర్వాత కోపంతో మండిపోసాగాడు.

"ఈ వివాహానికి నా అనుమతి అవసరం లేదనుకున్నారా?" చాలా తీవ్రంగా అడిగాడు హార్వే, సీత భయపడ్తూ హార్వేని చూసింది.
"ఇప్పుడు చెయ్యబోయేది అదే. మీకు ఎలాంటి అభ్యంతరం ఉండదని నాకు తెలుసు అంతేకాదు మిమ్మల్ని మరో విషయంలో కూడ సంప్రదించాలనుకుంటున్నాను. బొంబాయి స్టేట్‌లో అనేక సమస్యలున్నాయి. వాటి విషయంలో మీనంటి మేధావుల సలహాలు నాకు కావాలి. అందుకే ఇప్పుడిప్పుడే మీరు ఇంగ్లాండు వెళ్లరు. సరేనా?" నవ్వుతూ అన్నాడు గెలె.
తనకు అంత ప్రాముఖ్యతను ఇవ్వడంతో అతని కోపం అంతా నీరు కారిపోయింది. అంతేకాదు ముఖం తమాషాగా పెట్టాడు. ఆ ముఖంలో గర్వం కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నది. అతని ముఖం చూస్తుంటే సీతకు నవ్వు వచ్చింది. కాని నవ్వలేదు.
మిస్టర్ హార్వే లేచివచ్చి సీత తలనిమురుతూ "మా అమ్మాయి అదృష్టవంతురాలు!" అన్నాడు.


13

వివాహం తంతు పూర్తి అయింది.
ఇద్దరూ ఏనుగు మీద ఎక్కి రెసిడెన్సీకి వస్తున్నారు. దారిపొడవునా ఇంగ్లీషువారూ, ఇండియన్సూ, ఆంగ్లో ఇండియన్సూ నిలబడి ఉన్నారు. పూలు విసురుతున్నారు.
"నిజాంను రక్షించింది నువ్వేనని నాకు చెప్పాలని ఉంది. నన్ను రక్షించింది కూడా నువ్వేననీ, ఇంకా ఎన్నో సాహసకార్యాలు చేశావనీ వీళ్ళందరికీ తెలుస్తే బాగుంటుంది కదూ?" జనం పల్చగా ఉన్న రోడ్డు మీద పోతున్నప్పుడు సీత చిన్నగా, భర్తకు మాత్రమే విన్పించేలా అన్నది.
అతను భార్య ముఖంలోకి భావరహితంగా చూశాడు.


....

రైలు వేగంగా పోతున్నది.
సీతకు తాను చీకటి నుండి వెలుగులోకి పయనిస్తున్నట్టుగా అన్పిస్తున్నది.
అవును! ప్రేమ జీవితం! ప్రేమ వెలుగు!
ఆమె మనసులో ప్రణయ వీచికలు ఉవ్వెత్తున లేచాయి.
అతను ఆమెను తన బిగి కౌగిలిలో బంధించాడు.
ప్రకృతి పురుషుడి కౌగిలిలో కరిగిపోయింది.

* సమాప్తం *



ఆంధ్ర గళ్లనుడికట్టు



అడ్డం **2** ఆధారాలు

1. ఇంగ్లీషులో సొమ్మూ సొగసుకత్తె కలిస్తే మేధావి. 2. ఇబ్బంది, వార ఫలంలో కొంత తిరబడి కనబడుతుంది. 6. మోసేవాడికే తెలుస్తుంది. 8. **పట్టుక** వ్యతిరేకం ఆటతో కలిస్తే సెలవు. 10. మజా గుర్తింపులో జాప్యం. 11. ఈలత తిరోగమించిన విధమా? 13. పన్నుగానీ సమ్మెగానీ, ఇల్లుగానీ నిర్మించు

14. ఖనిజాలు ప్రారంభంలో వుండే చోటు. 15. పడవా? మదీయములా? 17. పెనం మీద అట్టు అంతా జాగ్రత్తతో వేడిచూడు. 18. శూన్యం చివర శూన్యం 19. అరసంలోనైనా విరసంలోనైనా చివరకు మిగిలేది. 21. నాయొక్క నా తాలూకు రకరకాలు. 23. సంపాదకుని ధిక్కారములో 14 నిలువు వుంది. 25. సంతతి మొదట చెప్పుకొనే వేదపాఠం. 27. పగవారి పులుపెక్కడం గర్భ శత్రువులు. 29. ఇది లావైతే పీక సన్నమా. 30. వాదును ముదరనివ్వకు. మధ్యలోచంపు! 32. వింత పటము. 33. అవుర ఫుల్లాంబుజేక్షణ మధ్యలో మారుపేరు గుర్తు. 34. విత్తనము మధ్యన పోతే ధనము.

నిలువు

1. సలసలకాగు చాటు చోటు. 2. పోసి వున్నంతలోనే కనబడతావు. 3. అరనిరి మొగ్గలో ఆదిత్యుడు దాక్కున్నాడు. 5. వాడు మొదటున్నవ్యవహారం. 6. విపణివీధి (చివర ఉడాయించు!) 7. మధురాధరంలో దాచేస్తే కృష్ణుడు పేరు కనుక్కోలేడా. 9. ఆడ-, మగ-, ఏ జీవానికైనా జన్మ. 11 తలలేని యజమాని 12. అవినాభావంతో అభావంవల్ల మినహా 14. తురుష్కధనాగారం. 16. వరేవా రధికా మధ్యలో వంతెన కట్టు. 18. పూజ్యం. 20. గడప సందులో చూస్తే అందం బాగా కనబడుతుంది. 22. వింటితాడు! ఇంటితోడు? 23. ఇదేమిటా అని లుకలుక లాడకు మధ్యలో ఆగు? 24. ఇది 14 నిలువే తురుష్కంకాదు సంస్కృతం. 26. అతను పురిటితలో దేహం మధ్య వేళ్ళాడుతూంది. 28. సంపుటములలో పేటీ. 29. అదుర్దా. 31. మౌర్యవంశపు మూలపుటమ్మ. 32. ఇంతే సంగతులు తరువాత మొదలయ్యే విధేయతతో నక్షత్రం.

గత సంచిక సొల్యూషన్


1 ఆ	మ	2 ని			3 సం	భా	వ	4 న
గ		5 వా	ట	ము	గ			ష్ట
డు		ర			6 ర	చ	7 న	ము
8 ప	9 ట్ట	ణ	ము		ము		ర	
	క			10 శ్రీ			బ	
	డు		11 అ		12 ప్ర	13 మా	ల	14 క
15 ఘం	ట	కు	ర			గో		ల
శ్రీ			16 చే	దు	మా	త్ర		శా
17 క	ను	వో	యి			18 మే	ధు	రు

గళ్ళ నుడికట్టు విజేతలు

శ్రీయుతులు వై. వి. రమణారెడ్డి-అనంతపూర్, కె. జె. ఎమ్. కృష్ణారావు-ఏలూరు మాదేటి కృష్ణమోహనరావు-తుని, భట్టారం ఉదయిని-కాపలి, డి. ఎ. రాజు-హైదరాబాద్, కె. జి. జయరామరెడ్డి-కర్నూలు, ఎ. సుజాత-గుంటూరు, పంతుల లక్ష్మీదేవి-హైదరాబాద్-28, అంగర వెంకట సుబ్రమణ్యం-హైదరాబాద్-1, ఎమ్. ప్రకాశరావు-విజయవాడ-12, వి. విజయభాస్కరరెడ్డి-నంద్యాల, కె. ఎస్. ఆర్. శర్మ-విజయవాడ-12, టి. ఉమాదేవి-హైదరాబాద్-20, బి. ఉమాసోమేశ్వరశర్మ-హైదరాబాద్-44, జె. ఎస్. నారాయణరావు-హోస్పేట్, ఎమ్. భాస్కరరావు-హైదరాబాద్, సి. ఎస్. విశ్వనాథం - న్యూ బాంబే, సి. సీతారామయ్య-తిరుపతి, ఎ. నరసింహారావు-హైదరాబాదు-48, డా॥ చిల్లర ప్రభాకరరాయశర్మ - హైదరాబాద్-44. కె. ఎస్. రామారావు-విజయవాడ-12, వరదా కామేశ్వరరావు-తుని, కుమారి ఎస్. రేవతి - హైదరాబాద్-29, బి. బి. ఆర్. కృష్ణమూర్తి-శ్రీకాకుళం, టి. భాస్కరరావు-తిరుపతి, పులవర్తి సత్యనారాయణమూర్తి-మాడుగుల, ఎ. శ్యామలాదేవి-శ్రీకాకుళం, జి. పుల్లప్ప-కానాల(నంద్యాల), కె. అచ్చమాంబ-విశాఖపట్టణం, బి, ప్రకాశరావు-మర్కాల్ (నాగర కర్నూలు), శ్రీమతి కె. ముత్యాలు-ఏలూరు, వి, వి. పార్వతీశం-వరంగల్, ఎ. వి. వి. సత్యకృపానందరావ్-హైదరాబాదు-44 కె. ప్రసూన-వరంగల్.

విజేతలకి 'సాలభంజిక' (ఆరుద్ర నాటికల సంపుటి-ఆయన ఆటోగ్రాఫ్‌తో సహా) పంపబడతాయి.

తెలుగు సంస్కృతికి వెలుగు తోరణం



తరతరాల తెలుగుజాతి సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించి, సాంస్కృతిక ఔన్నత్య సాధనకు దృఢమైన దీక్షతో శ్రీ ఎన్. టి. రామారావుగారి నాయకత్వాన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుజాతి ప్రాభవశ్రీలు నలుదిక్కులకు విస్తరించే నూతన పథకాలతో పలు కార్యక్రమాలను ప్రారంభించింది.

* తెలుగు సాంస్కృతిక వైభవానికి దోహదం చేసే తెలుగు విశ్వవిద్యాలయం స్థాపన.
* ప్రత్యేక కళా రూపాలను ప్రోత్సహించడానికి ఆధునిక ఆడిటోరియంతో కూడిన జిల్లా సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు.
* జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నృత్య, నాటక, సంగీత పోటీల నిర్వహణ.
* వివిధ సాంస్కృతిక రంగాలలో యువ కళాకారులకు ఆర్థిక సహాయం.
* ఉపకార వేతనాల ద్వారా యువ కళాకారులకు నిష్ణాతులైన గురువులవద్ద శిక్షణ.

* రాష్ట్రస్థాయి గేయ, నాటక విభాగం ఏర్పాటుకు కార్యక్రమాలు.

* ప్రాచీన అముద్రిత గ్రంథాలను గుర్తించి ప్రచురించడం.

* 1975 లో ప్రారంభించిన తరతరాల తెలుగుజాతి సంగ్రహాలయాన్ని సత్వరం పూర్తి చేయడానికి ఏర్పాట్లు.

* మంగళవాయిద్యమైన నాదస్వర వాయిద్యం అభివృద్ధికి సంగీత కళాశాలల్లో ప్రత్యేక విభాగాల ఏర్పాటు.

* ప్రయివేటు సంగీత కళాశాలలకు గుర్తింపు ఆర్థిక సహాయం.

* పేద, వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయం.

* వివిధ అకాడమీల కార్యక్రమాల క్రమబద్ధీకరణ.

* స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలకు ఆర్థిక సహాయం.

* ప్రముఖ సంస్కృతీ మూర్తుల పేర ఉత్సవాల నిర్వహణ.

* వివిధ రాష్ట్రాలమధ్య సాంస్కృతిక అవగాహన, సత్సంబంధాల పెంపుదలకు సాంస్కృతిక బృందాల పర్యటన నిర్వహణ.

* హైదరాబాదులో బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు వద్ద సిద్ధార్థుని, ఇరవైఅయిదు ఇతర మహానుభావుల విగ్రహాల ప్రతిష్ఠాపన.

గతమెంతో ఘనకీర్తికల తెలుగుజాతి సాంస్కృతిక వైభవ పునరుద్ధరణకు అంకితమైంది - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు. ఎక్.టి.నెం. 03934/ఎడిపిటి 11/సి4/84
తేది : 29-3-84.

ఉత్తరాల్లో కథలు

పెమ్మరాజు సంధ్యారాణి

రాజ్యలక్ష్మిగారికి— 6-1-79

మీతో ఈ విషయాన్ని ముఖతాచెప్పలేక ఇలా ఉత్తరం ద్వారా రాస్తున్నాను. అపార్థం చేసుకోకుండా ఆసాంతం చదివి, ఆలోచించి ఒక నిర్ణయానికి రండి. మీ నిర్ణయానికి నేను బద్ధుడను.

నాకు ఉద్యోగం వచ్చి సంవత్సరం దాటిపోవడంతో మా వాళ్ళు పెళ్ళిచేసుకొమ్మని గొడవచేస్తున్నారు. మీరంటే మొదటినుంచీ నాకో ప్రత్యేకమైన అభిప్రాయం. మీరూ ఇష్టపడితే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలని కోరిక. దయచేసి మీ అభిప్రాయాన్ని వెంటనే తెలియచెయ్యండి........ శేఖర్

డియర్ రాజూ— 7-7-79

ఎన్నాళ్ళు నువ్వు పుట్టింట్లో ఉంటావు? నువ్వు లేకుండా నాకు అన్నం సయించడంలేదు. నిద్రపట్టడంలేదు. తొందరగా వచ్చెయ్,

ఈ ఉత్తరం రేపు నీకు అందుతుంది. రేపటినుంచీ మీవూరువేపునుంచి వచ్చే ప్రతీ ట్రయిన్ దగ్గరకి వస్తాను. వెంటనే బయల్దేరు....అర్జంట్... నీ-శేఖర్

రాజ్యం— 2-3-80

ఇలా ప్రతీ చిన్న విషయానికి అలిగి మాట్లాడకుండా కూర్చుంటే ఎలా? నేనేమన్నానని! నీ మౌనాన్ని నేను భరించలేను. నీతో ఈ విషయాలన్నీ చెప్పాలని నిన్నటినుంచి నేను ప్రయత్నిస్తున్నాను. కానీ నువ్వు తప్పించుకు తిరుగుతుండడంతో తప్పక ఇలా రాస్తున్నాను. సాయంత్రం నేను ఆఫీసునుంచి వచ్చేటప్పటికి నువ్వు నవ్వుతూ ఎదురొచ్చి పలకరించాలి. సరేనా....? నీ భర్త

రాజ్యలక్ష్మి— 5-6-81

ఇలా నువ్వు చీటికి మాటికి మాట్లాడడం మానేసి చిన్నపిల్లలా ప్రవర్తించడం నాకేమీ నచ్చలేదు. ఇన్నాళ్ళూ అంటే నాతో మాటాడకపోయినా ఇంట్లోనే వుండేదానివి కాబట్టి నేనంత సీరియస్‌గా తీసుకోలేదు.

కానీ ఇప్పుడు నువ్వు మరో మెట్టు దిగజారి కోపంతో పుట్టింటికి వెళ్ళావు. నిన్ను రమ్మని పిలవడానికి నేను ఈ ఉత్తరం రాయడంలేదు. మళ్ళీ ఎప్పుడూ ఇలా ప్రవర్తించను అని క్షమాపణలు చెప్పుకుంటేనే రా... శేఖర్


పూర్ణోదయా మూవీ క్రియేషన్స్
సితార
ఏడిద నాగేశ్వరరావు వంశీ
ఇళయరాజా ఎమ్.వి.రఘు
లక్ష్మీ ఫిలింస్

మీరేమంటారు?

మాలతీ చందూర్

ఈసంచికతో చలంగారి 'మైదానం గుగిసిచి వివిధఅభిప్రాయాల ప్రచురణ ంతోరింగాల్ల. ఈశీర్షికలో పాఠకులు ఉత్సాహము విచక్షణా దృష్టితో పాల్గొన్నారు కొంద,కరు సమర్థించారు. మరి కొందరు విమర్శించారు.

"నవల" అన్న దానిలో రచయిత ఊహాజనిత సన్నివేశాలు తాంభై పాళ్ళు—వాస్తవికత పది పాళ్ళు ఉంటూ ఉంటుంది సహజంగా. చలంగారి ఊహాజనిత సృజన-పాఠకులలో యీనాటికీ యింత ఉత్తేజాన్ని కల్గిస్తున్నదీ అంటే ఆ రచనలోని తీవ్రతని చెప్పకనే చెపుతున్నది. ఎక్కువ సంఖ్యలో యీ శీర్షికలో పాల్గొన్న పాఠకులకి మా కృతజ్ఞతలు. చాలా వుత్తరాలు వచ్చాయి. కాని అన్నీ ప్రచురణ యోగ్యంగా లేవు. అందుకే కొన్నిమటుకే అచ్చువేశాము. శ్రీ విశ్వనాధవారి "వేయి పడగలు" పట్ల కూడా పాఠకులు యింతఉత్సాహాన్ని, ఆదరాన్ని చూపిస్తారని ఆశిస్తున్నాము.

అవసరం తీరాలి... నవల ప్రారంభంలోని రాజేశ్వరి మాటలు కేవలం తనకు కావలసిన ఆ అనుభవంలోని ఆనందం అందిన తరువాత, ప్రేలుతున్నటువంటి మాటలు-అమీరు, మీరాలలాగా ఆ అనుభవాన్ని ఇవ్వగలిగిరు మరొకడిని కూడా చేర్చి ఎదుటివాళ్ళదురదృష్టానికి చింతించేదేమో. తాను కావాలి అనుకుంటో ఎదుటివాతే చెపేవన్నీ సుకృతాలే అన్నదానికి బం మైన ఉదాహరణ రాజేశ్వరి పాత్ర పలికే పలుకులు-"అమీర్ కనపడకపోతే యీనాటికీ ఇంకా నా పెనిమిటితో కాపురం మత్తుగా సుఖంగా చేస్తూ పడివుండేదాన్ని" అన్నది,

అమీరెవరినో కోరుకుంటే తాను త్యాగకాంక్షతోనేమో బ్రతిమాలాడి వప్పిస్తుంది ఆతరువాత ఆశించిన కృతజ్ఞతలు లభించనందున బాధపడుతుంది, మెచ్చుకున్న మీరాని ఓ పదడుగుల పైకెత్తుతుంది. మరి కావాలని చేసిందో, ఉన్మాదంతో చేసిందో ఊహకందని విషయం. ఆ తరువాత మగజాతినంతా పిల్లల్ని చేసి పారేసిందనుకోండి—మహాతల్లి.

ఇహ ఈ పొట్ట వ్యవహారం. ఆ అనువానికి-దాన్ని అందించే శరీరానికి మనసా వాచా ప్రేమించే మగాడు అమీర్, ప్రేమ దేనిపైననో, మధ్యలో వచ్చిన ఈ పొట్ట ఉబ్బెత్తుగా చూపిస్తోంది.

మహా ప్రేమికుడు గొప్ప రసికుడు తన దాన్ని మీరా అనుభవించడంచూసి, తన పురాణాన్ని మరిచి, అతగాడిని హత్య

చేయబోయి, రాజేశ్వరి అడ్డుపడితే గొప్ప త్యాగశీలబుద్ధితో, బహుశా పిచ్చి అయి ఉండవచ్చు - ప్రాణాలు తీసుకొంటాడు మీరావదిలి! ఇహనేమీ భయంలేదుగదా నువ్వుండేనే నాకిష్టం ఎందుకు పోయావూ అనిరోదిస్తుంది రాజేశ్వరి. కథ, పోలీసుల సమక్షంలో కూడా మీరా రాజేశ్వరుల త్యాగాలతో ముగుస్తుంది. అవసరాలు తీరాలి-అలాగని విచ్చల విడి తనం వ్యవహారసీయంతాదని ప్రబోధించే ఉత్తమమైన కానుక.

యమ్. రవిచంద్ర, దావణగెరె-4
కర్నాటక.

ప్రశ్న లేదు. పూర్వం వచ్చిన నవలలన్నీ ఆనాటి సమాజానికి అద్దం పట్టినవే. సమాజ స్వరూపాన్నిబట్టే పాత్రల ఆలోచనలు వుంటాయి కదా! రాజేశ్వరి యాభై ఏళ్ళనాటి సమాజంలో ఆసాంప్రదాయాల్లో, ఇరుకు జీవితంలో, వీటన్నిటికి మధ్య తీరని కోరికలతో నలిగిపోయిన-ఆడపడుచు తనకెంతమాత్రమూ తృప్తి నీయని జీవితంతో విసిగిపోయి నియమాలు, కట్టుబాట్లు దాటి ఎప్పుడయితే ముందుకు అడుగువేసిందో, ఆ తరువాత జరిగిన విషయం, సహజమూ సంభవమా అన్న ప్రశ్నేలేదు.

"ఏ త్యాగంవల్ల నౌతుందీ? నాప్రాణాన్ని దేహాన్ని దేన్ని అర్పించను..." రాజేశ్వరేకాదు. ఏ స్త్రీ కూడా తనని తాను పోగొట్టుకుంటూ కూడా ఏమీ పొందలేనిది స్త్రీ హృదయంలో సహజంగా వుండే ప్రేమ, దయ, సానుభూతి, బలహీనతల క్రిందే పరిగణించబడ్డాయి. కానీ, అవి పొందగలిగేపాటి ఔన్నత్యం కూడా లేని మగవాడు నిజంగా దౌర్భాగ్యుడు. ప్రేమ రాహిత్యంలో వుండి రాజేశ్వరి త్యాగాని కయినా సిద్ధపడింది. ఆత్యాగం విలువ తెలుసుకోగలిగే శక్తి మగవాడి కుంటే ఇన్ని బలవన్మరణాలు సజీవదహనాల వుండేవి కాదేమో.

తనను ప్రేమించే స్త్రీ మనసా, వాచా కర్మణా తనకేఉండాలని కోరుకోవటంలో తప్పు లేదుకానీ, ఆ స్త్రీపట్ల తన బాధ్యతల మాటే మరిచిపోతాడు ప్రతి పురుషుడు-చివరికి అమీర్‌తోసహా అతని ఆత్మహత్యలో కూడా నాకు స్వార్థమే కనబడింది.

రాజేశ్వరి ఒక ఆవేశం, ఒక ఆక్రోశం. ఎన్నోవేల, లక్షల గొంతులతో గుండెలలో ఆగిపోయిన తొలి పొలికేక! "ఆ మధ్యాహ్నపు సోమరి గాలి తాకితే" చలంగారి ఊహల్లో వున్న స్వేచ్ఛాయుత స్త్రీ మూర్తి రాజేశ్వరి.

-సి. హెచ్. సుజాత. జగ్గాపురం
గుంటూరుజిల్లా.

సర్వార్పణమస్తు! ప్రేమలో యోచనలు లేవు. జీవితం ఏమైపోనీ నష్టాలేరానీ, సమస్తమూ కూలిపోనీ ప్రేమే జీవితం! విధివలె కాల ప్రవాహం కన్నా బలంగా తీసుకుపోతుంది తన ఆరాధ్యుల్ని. తాళికి మెడ కోసి జీవితాన్ని అర్పించే వారివలె, అట్లా సర్వార్పణమస్తు అయిపోవాలి-అన్నీ తృణాల వలె భస్మమైపోవాలి. శరీరానికి వచ్చే సరాల రవమూ కాదు, మనసుకు వచ్చే స్నేహభావమూ కాదు. వీటిని ఆలింగన

పత్రికల వెలలు ఏటేటా ఎందుకు పెరుగుతున్నాయో?

పత్రికల మెడకు 'ఉరితాడు'

పత్రికల జీవనాధారాన్ని నిలువునా కోసేసే పన్నులు, సుంకాల పదునుకత్తులకేసి గుచ్చి చూడండి.

15 శాతం కస్టమ్స్ సుంకం-అంటే న్యూస్‌ప్రింటుమీద ఇప్పుడది టన్నుకి రు. 825/- పత్రిక ఖరీదులో సగం న్యూస్‌ప్రింటే మింగేస్తుంది.

ఇక, ముద్రణా పరికరాలమీద, ముద్రణలో వినియోగపడే వస్తువులమీద దిగుమతి సుంకం నూటికి నలభై నుంచి నూట యాభై దాకా దూసుకుపోయింది.

పీటికితోడు 1988 వార్షికబడ్జెట్‌లో ప్రకటన వ్యయం మీద విధించిన 20 శాతం కోత ఫలితంగా పత్రికలలో ప్రకటనల సుద్దేశించిన చోటు కుదించుకుపోయింది. ప్రభుత్వ దృష్టిలో వ్యాపార ప్రకటనలు 'దండగమారివి' 'మానుకోదగ్గవి' ఇవన్నీ కలిసి ఎటు దారితీస్తున్నాయో ఇట్టే బోధపడుతుంది.


పత్రిక వెల పెంచక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా పత్రికల ప్రచారస్థాయి పడిపోతుంది. ప్రతుల సంఖ్య తగ్గడంతో ప్రకటనలద్వారా వచ్చే ఆదాయం తరిగిపోతుంది. అప్పుడు లోటు పూడ్చుకోవడానికి రేటు పెంచవలసి వస్తుంది. వీటన్నిటిఫలితంగా పత్రిక సైతం విలాసవస్తువుగా పరిణమిస్తుంది. పాఠకులకు అందుబాటు కాకుండా పోతుంది.

స్వల్పమైన ఆదాయంకోసం ప్రభుత్వం కక్కుర్తిపడ్డ ఈ చర్యలవల్ల ఇంత సంక్షోభం ఉత్పన్నమైంది.

సమాచార స్వేచ్ఛా ప్రసార పథంలో అడ్డంకులు

కాబట్టి, 1980 మొదలు పత్రికల ప్రతుల సంఖ్య క్రమేణా ఖచ్చితంగా పడిపోవడం చూస్తే ఆశ్చర్యం కలగదు. పత్రికల అమ్మకాలు

(వేల సంఖ్యలో)



ఆధారం : ఆఫీస్ ఆఫ్ ది రిజిష్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా న్యూ ఢిల్లీ

వర్థమానదేశాలలో పాఠకుల పత్రిక నిష్పత్తి 1000:100 ఉండాలని ఆశిస్తున్నారు అంటే ప్రతి వెయ్యిమందికి వంద ప్రతులు అందుబాటుకావాలి. కాని మన దేశంలో ప్రతి వెయ్యిమందిలో పదముగ్గురు మాత్రమే పత్రికలు కొనగలుగుతున్నారు.

వయోజన విద్యావ్యాప్తికి, సమాచార స్వేచ్ఛాప్రసారానికి నిబద్ధమైన ఒక ప్రభుత్వం ఈ చర్యలకి పాల్పడ్డమే విచిత్రం.

మీరే ఆలోచించండి...

ఒక పత్రిక నిలబడి మనుగడ సాగించాలంటే ఎన్ని విడతలు వెల పెంచ వలసి వుంటుందో, పెంచితే అది ఇప్పుడు చేరినంతమందిపాఠకులకు చేరుతుందా

వ్యాపార ప్రకటనలు 'దండగమారివా'? 'మానుకోదగ్గవా'?

ప్రజలు కొనగలిగిన వెలకు పత్రికలను అందించడం అసాధ్యపరిచే ఈ చర్యలకు ఇటువంటినిర్వచనాలు వర్తిస్తాయా?

ఈ ప్రశ్నలు గురించి మీరే ఆలోచించండి ఇందులో ఇమిడివున్న సమస్యలు అత్యంత ముఖ్యమయినవి.

తెలుసుకోవడం మీ హక్కు తెలియజేయడం మా హక్కు

ప్రాముఖ్యం వహించాలి ప్రజాభిప్రాయం


అవసరంలో ఆదుకునే ఆప్తమిత్రుడని అనుకోవాలి పత్రికని

చేసుకొని అతిక్రమించే అలాంటి ప్రేమను, ఆకర్షణను, త్యాగాన్ని అమీర్‌లో చూస్తుంది. కనుకనే సుఖంగా సంసారం చేస్తూ కూడా రాజేశ్వరి అమీర్ వెంట వచ్చేస్తుంది.

రాజేశ్వరి తన జీవితంలో ఇద్దరు పురుషులను సమాన స్థాయిలో పంచుకోవాలనుకోవటం సాధ్యం కాకపోవచ్చు-సమాజం ఒప్పుకోకపోవచ్చు కాని సమంజసమే. తనకోసం తీవ్ర త్యాగం చేసిన మీరా ప్రేమ ఆమె మీద ప్రవహించడంవల్ల, మీరా ప్రేమని అనుభవించాలనిపిస్తుంది. ప్రేమ మారడమూ, ఒకేసారి ఇద్దరిమీద ప్రేమ కల్గి వుండడము ఆ ప్రేమే చెరొకరిమీద, చెరొక విధంగా వేరు కారణాలవల్ల మనుషుల్లో కలగడం సహజం.

స్వభావ సిద్ధంగా ఒక పురుషుడు గాని స్త్రీగాని ఒక స్త్రీతో, ఒక పురుషుడితోను లైంగిక పరంగా సంతుష్టి పొందలేరు. జీవితం మనల్ని విషయంలో మార్పు కోరుతుంది. ఎంత ప్రేమవున్నా శృంగారం లేని లోటును తీర్చలేదు. శృంగారం నూతనత్వాన్ని కోరుతూనే ఉంటుంది. అందువల్లనే కొంతమంది భార్యాభర్తలు ఎంతో ప్రేమిస్తూ కూడా శృంగారానుభవం కోసం ఇతర సంబంధాల్ని వాంఛిస్తారు. సమాజ వ్యవస్థ దెబ్బ తింటుందని కట్టుబాట్లు, చట్టాలు ఏర్పరచుకొన్నామేగాని, వాటిని అతిక్రమించలేక, వదిలించుకోలేక తంటాలు పడుతూనే వున్నాము. ఈ కొత్త శృంగారానుభవంకోసం పరాయి స్త్రీ దగ్గరకు అమీర్ వెళ్ళాలనడము ఆమోదయోగ్యం కాకపోయినా మనిషికి సహజమే.

రాజేశ్వరి ముందే పరాయి స్త్రీని అనుభవించిన అమీర్, రాజేశ్వరిదగ్గర మీరాను


ఆనం గోపాలకృష్ణారెడ్డి సమర్పించు
శ్రీ విజయసారథి ఆర్ట్ పిక్చర్స్
రోజులు మారాయి
LAKSHMI PUBS.
దర్శకత్వం:
వేజెళ్ళ సత్యనారాయణ
నిర్మాత: వై. కేశవరెడ్డి
లక్ష్మీ ఫిలింస్

చూసి 'జెలసీగా' ఫీల్ కావడంలో పురుషుడి స్వార్థం మనకు కన్పడుతుంది. ఎంత గొప్పగా ఆరాధించినా, ప్రేమించినా స్త్రీని ఇంకొకరి మోహాధీనంలో చూడగానే పురుషుడికి "జెలసీ" తల ఎత్తక మానదు. స్త్రీ తన ప్రేమను సమానంగా త్యాగం చెయ్యగలదు. పురుషుడు విషయంలో సంకుచిత మనస్తత్వంతోనే ఆలోచిస్తున్నాడు.

"ఆ కడుపును వదిలించుకో, అని రాజేశ్వరిని అడగడం అమీర్ స్వార్థమేమోననిపిస్తుంది. అటాంటి త్యాగం అడిగేటువంటి సమర్థులు కారు ఈ చచ్చు మొగవాళ్ళు అని రాజేశ్వరితో అన్పించడం చలంగారు పొరబాటు చేశాడేమోననిపిస్తోంది. అది త్యాగం ఎలా అవుతుందో అర్థం కావడంలేదు. అతనికోసం అతని ఆనందంకోసం తన జీవిత సమస్యను ఐక్యం చేసి పరాయి స్త్రీ దగ్గరకు తీసుకెళ్ళిన రాజేశ్వరి కడుపును ఒదిలించుకునేందుకు ఇష్టపడక- "నీ బిడ్డ అమీర్ అని చెప్పినా బిడ్డ ఒద్దు, ఒదిలించుకో" అనడం అమీర్ స్వార్థంకాక త్యాగమెలా అవుతుంది? అటాంటప్పుడు అమీర్ యొక్క స్వార్థపూరితమైన కోరికను రాజేశ్వరి తిరస్కరించిఉంటే బావుండేది.

-డి. భాస్కర్, రామచంద్రానగర్,
అనంతపురం.

మినీ కథ

ప్రేరణ

ఎమ్. పార్థసారథి

పాతికేళ్ళొచ్చాయి. భార్యాపిల్లలూ వచ్చారు కాని ఇంకా వుద్యోగమేరాలేదు. చెప్పు లరిగేటట్టుగా తిరగటం తనపని. ఉదయం లేచి, క్రితంరోజు అప్పుతెచ్చిన మదుపు తెచ్చిపెట్టిన డబ్బుకేమైనా వుంటే వాటితో యింట్లోకి బియ్యమో, గోధుమ పిండో తెచ్చి పడేసి వూరిమీదపడతాడు. ఎండెక్కుతుంది, కోపం పెరుగుతుంది.

నిరుద్యోగ సమస్య వెయ్యి తలల శేషువు లాగా ఈనాటి యువతను కాటేస్తున్నది. ఇలా ఎన్నిలక్షల కోట్లమంది యువకులు రోడ్లమీద తిరుగుతున్నారు? ఏమిటీ వ్యవస్థ? ఎవ్వరిదీ తప్పు? ఇంతన్యాయం అక్రమం, దౌర్జన్యం, దోపిడీ ఎన్నాళ్ళు కొనసాగుతుంది! మిట్ట మధ్యాన్నపు ఎండకు తల తిరుగుతుంది, ఆలోచనలు

వేడెక్కుతాయి. భగభగ మంటాయి. పార్కులో కూర్చుని రచనలు చేస్తాడు. చెప్పులు కుట్టేవాళ్ళు, రాళ్లెత్తేవాళ్ళు, ఏడంతస్తుల భవనాలపై నిలబడి మరో అంతస్తు కడుతున్న కూలీలు ఈ అర్ధాకలి బ్రతుకులకు ఎప్పుడు విముక్తి? ఇన్ని కోట్ల పీడితులు .... తాడితులు నడవట మయినా సరిగ్గారాని పసికూనలు ఆడుకుంటున్నారు. స్కూళ్ళకు వెళ్ళవలసిన పిల్లలు కూలీ చేస్తున్నారు. నెలలు నిండినవాళ్ళు, బాలింతరాళ్ళు ఎర్రటి ఎండలో క్షణం తీరికలేక రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. ఈ సమాజంలో ఎక్కడ చూసినా దీనుల ఆక్రందనలు, శ్రామికుల ఎముకలు నమిలివేసే బ్రహ్మరాక్షసి యంత్రాలు. ఒళ్ళమ్ముకునే స్త్రీలు.... వికలాంగులు, వాతావరణం, గాలి, నీరు... ఎక్కడ చూసినా కల్మషం. ఈ సమాజం స్వచ్ఛంగా, కొత్త జీవితాన్ని చేర్చి ఎప్పుడు మారుతుంది? అతని రచనలు కొలిమిలో కాల్చిన శలాకలైనాయి.

మాటలు ఈటెలైనాయి. అందులో దీనుల ఆర్తనాదాలు నెత్తుటి కన్నీళ్ళు, అనాధల ట్టూర్పులు అన్ని వున్నాయి. లోకం ంద అసహ్యం, ద్వేషం, జుగుప్స. ఇంత వైభవం, ఇన్ని విలాసాలు ఎవరికోసం ఎవరి కడుపులుమాడ్చి ఎందరి కొంపలు కూల్చి వీళ్ళు సుఖపడు తున్నారు? ఈ ధనికుల వైభోగాలనే పథ్యంలో ఎవరి హాహాకారాలు, ఎందరి ఆర్తనాదాలు.... జిగేల్మనే ఈవింత కాంతుల వెనక ఎవరి చితిమంటలు!...

రచయిత వ్యక్తిత్వానికి ప్రతిబింబమే అతని రచన. అతని వుద్రేకమే అతని శైలి, లౌకిక దృష్టే యితివృత్తం. అతని రచనల్లో ఒక ఆకర్షణ ఒక వుద్రేకం బాధల్ని ఆక్రందనల్ని ప పదజాలం... కొత్త గొంతు మో పాఠకుల్ని ఆకట్టుకుంది. సాహితీలోకంలో నూతనతార అవతరించింది.

పత్రికలు అతని రచనలు ధారావాహికంగా ప్రచురించాయి. రేడియోలో అతని పాటలు మారుమ్రోగాయి. సినిమావాళ్ళు అతడిచేత మాటలు పాటలు రాయించుకున్నారు. ఆకాడమీలు అతడి పుస్తకాలకి బహుమతులిచ్చాయి.

సమాజం మారలేదు, పేదల ఆకలి తీరలేదు. అన్యాయాలు అసమానతలు అంతరించలేదు. లోకంలో దుఃఖం ఎప్పటిలాగేవుంది. కానీ యిప్పుడు అతనికి ప్రేరణ- కీర్తి, డబ్బూ. *

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkadapalli, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.



లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

రోజంతా పని చేసిచేసి అలసిపోయినప్పుడు, బాగా ఆటలాడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసట పోగొట్టి మీకు మళ్లీ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్న అనుభూతినిస్తుంది లైఫ్‌బాయ్.





లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS L 88 1810 TL

JUNE '84 Regd No: H/S 73

